(b) Yes, Sir. 48 persons were given compensation.

(c) No, Sir.

(d) No, Sir.

(e) Yes, Sir.

శ్రీ పి. సత్యనారాయణ : సిలికానిస్‌కి గురి అయినవారు 1959 సంవత్సరంలో దరఖాస్తులు పెట్టుకుంటే యింతవరకు పరిష్కారం కాకుండా ఉన్న కేసులున్నాయి. కొంతమంది శాంక్షెన్ షన్ ముట్టకముందే చనిపోయారు. 1961 లో డిక్లేర్ యిచ్చిన పది కేసులలో యింతవరకు శాంక్షెన్ షన్ చెల్లించ బడలేదు. చట్ట రీత్యా చెల్లించ వలసిన నష్టపరిహారం చెల్లించని యజమానుల పైన ప్రభుత్వం గట్టిగా చర్యతీసుకుంటుందా?

శ్రీ వి. వి. గురుమూర్తి : యజమానులు కంపెన్సేట్ చేయనిచోట పేమెంటు సులువుగా జరుగుతుంది. హైకోర్టుకువెళ్ళి కంపెన్సేట్ చేస్తే హైకోర్టువారి తీర్పు పైన ఆధారపడి ఉంటుంది. అడ్మినిస్ట్రేటివు ఇన్‌స్ట్రక్షన్సుపైన, డైరెక్టివ్సుపైన ఆధారపడదు.

శ్రీ ఎన్. వేమయ్య : సిలికానిస్ జబ్బుకు గురిఅయినవారికి శాంక్షెన్ షన్ యివ్వడంలో జరిగే abnormal delays గురించి శాసనసభ వారి దృష్టికి తీసుకువచ్చాము. ఒక పై ము లిమిటుపెట్టి యింతకాలం లోపల పరిష్కారం చేయాలని instructions పంపించగలరా?

శ్రీ వి. వి. గురుమూర్తి : ప్రభుత్వం దగ్గరఉన్న ఖోగట్టానుబట్టి పనిచారలు పెట్టిన అన్ని క్లెయములు పెటిలు అయినట్లుగానే ఉన్నాయి. హైకోర్టువారి తీర్పు రావడంలో జాప్యం జరిగి ఉండవచ్చుగాని గవర్నమెంటు లెవెలులో అలస్యం జరగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ : మైకామైన్సులో సిలికానిస్ సహజంగా వచ్చేచ్యాధి. చాల సంవత్సరాలనుంచి చేలకోలది గురిఅవుతున్నారు. వారికి వైద్యం చేయించడానికి నెల్లూరు ఆసుపత్రిలో ఒక నిపుణ వైద్యునిపెట్టి చికిత్సయిచ్చే ఏర్పాటు చేయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వి. వి. గురుమూర్తి : ఆధ్యక్షా, Workmen's Compensation పథకం అనలు occupational disease వచ్చిన తరువాతకదా చావు అయినతరువాత అమలులోకి వచ్చేటట్లు మొదట ఉండేది. ఇప్పుడు మాత్రం కారక ప్రభుత్వం వారు నిబంధనలు తయారు చేశారు. రాష్ట్రప్రభుత్వంకూడా model rules ఒప్పుకున్నారు. Occupational diseasesకి సంబంధించిన వీయినా మొదటనే check up చేయడానికి ఒప్పుకొన్నారు. అది తొందరగా అమలులోకి రావడానికి వీలుంది. Preventive measures యిప్పుడు సవ్యంగా తీసుకొన్నట్లు భావించబడుతోంది.

డా. టి. వి. యన్. చలపతిరావు : సిలికాసిస్ వ్యాధి diagnose చేయడానికి frequent mass x-ray investigation అవసరం. అలాంటి facilities ఏర్పాటు చేశారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి : మెడికల్ బోర్డు దగ్గరకి వెళ్ళిన తరువాతనే diagnose అవుతుంది. అక్కడలో కొంతవరకు defects ఉంటే రూలు మార్చుచేసి యిస్ మీదట preventive checking చేయడానికి కొన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. mass x-ray as a preventive measure చేసినట్లు నా దగ్గరకు ఖోగట్టా రాలేదు.

TAKING OVER OF DUGGI VILLAGE IN PALAKONDA TALUK.

1677—

*2274 Q.—*Sri B. Hariyappadu Reddy* (*Sher Muhammedpuram*) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) when the Duggi village in Palakonda taluk, Srikakulam district has been taken over by the Government under the Estates Abolition Act;

(b) the amount of compensation fixed for the same;

(c) whether the Government are aware of the fact that the ryots are not paying the rent to the land lords since six years; and

(d) if so, whether the Government propose to pay any compensation to the landlords?

Sri N. Ramachandra Reddy :—

(a) The village was taken over under the provisions of Andhra Pradesh (Andhra Area) Estates Abolition Act, 1948 on 25-2-59.

(b) An amount of Rs. 10,582/- was deposited in respect of this estate towards Advance compensation in 1959 and an amount of Rs. 1,764/- was deposited for fasli 1368 to 1371 towards interim payments.

(c) Yes, Sir. This is because for faslis 1357 to fasli 1360 the landholder collected excess rents and these excess rents are being adjusted towards rent payable by the ryots in subsequent faslis.

(d) No, Sir.

SALE OF THE BANJAR LANDS UNDER THE KRISHNA BARRAGE.

1678—

* 3573 Q.—*Sri M. Pitchayya* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to complete sale of the banjar lands under the Krishna Barrage to the cultivators, at the market price by the end of 1963; and

(b) if so, when?

Sri N. Ramachandra Reddy :—

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఎం. పిచ్చయ్య : అధ్యక్ష మహోశయా, గత సమావేశంలో ఆర్థిక మంత్రి గారు యీ భూములను బి-ఫారంలో ఉన్న సాగుదారులకి నామినలు మార్కెట్టు రేటుకి యిస్తామని ప్రకటించి ఉన్నారు. అది అమ్మేటట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. జాప్యం ఎందుకు జరుగుతోంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇదివరకు జరిగింది. ఇకముందు జరుగదు. ఈమధ్య ఉత్తరువులు యివ్వబడ్డాయి. ఎవరయితే శివాయి జమాదార్లు ఉన్నారో వారికి మార్కెట్టు వేల్యూ కలెక్టుచేసి అనైను చేయవలసినదిగా ఈమధ్యనే ఉత్తరువులు యివ్వబడినవి.

శ్రీ ఎం. పిచ్చయ్య : 1963 సంవత్సరంలో పని ప్రారంభించడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులు ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఏమీ ఇబ్బందిలేదు. ప్రారంభం అరుగు తూనే ఉంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: శిథాయి సమాధానము పట్టాలు యిచ్చాలని ఉత్తరవులు పంపించినందుకు సంతోషం. అనాక్రమంగా ఉన్న భూములను వేలం వెట్టకుండా వాటిని ఉంచుతారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: వేలం వెట్టడంలేదు. They have been reserved for demobilized soldiers.

JEEP CARS IN THE PANCHAYAT SAMITHIES.

1679—

* 1462 Q.—*Sri M. V. Raghavarao (Prathipadu)* :—Will the hon. Minister for Planning be pleased to state :

(a) the number of jeep cars in the Panchayat Samithis in Andhra Pradesh;

(b) the amount of average expenditure per month being incurred towards petrol per jeep; and

(c) whether any proposal is under consideration of the Government to provide one jeep for a group of four Panchayat Samithis and keep the jeep cars in the district under the control of the District Collector in order to curtail the unnecessary expenditure ?

Dr. M. Chenna Reddy :—

(a) and (b) Statement is placed on the Table of the House.

(c) No, Sir.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

A district-wise statement showing the total number of jeeps and UNICEF Vehicles etc., available with Panchayat Samithis in 14 districts in the State and the average monthly expenditure incurred towards petrol per Vehicle by each Panchayat Samithi. Information in respect of the Panchayat Samithis in the remaining 6 Zilla Parishads i.e.,

East Godavari, Nellore, Anantapur, Hyderabad, Medak and Karimnagar is awaited.

Sl. No.	Name of the District.	No. of Blocks in the District.	Number of jeep cars available for Block work.	UNICEF vehicles	Package Programme Jeeps	Total	Monthly expenditure per vehicle shown in Colmn. towards petrol.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
							Rs. nP.
1.	Srikakulam	27	24	–	–	24	210-00
2.	Visakha-patnam	25	27	4	–	31	204-07
3.	West Godavari	20	20	–	18	38	170-06
4.	Krishna	20	20	–	–	20	229-00
5.	Kurnool	22	22	8	–	30	225-00
6.	Cuddapah	17	17	–	–	17	238-46
7.	Guntur	30	30	–	–	30	229-71
8.	Nizamabad	11	11	–	–	11	218-31
9.	Adilabad	14	14	2	–	16	181-61
10.	Khammam	10	10	–	–	10	238-67
11.	Warangal	15	17	–	–	17	253-02
12.	Nalgonda	16	16	–	–	16	214-16
13.	Mahaboob-nagar	18	19	–	–	19	239-34
14.	Chittoor	21	21	–	–	21	250-00

శ్రీ తెన్నేటి విశ్వనాధం : సమితులకు చాలా జీపులు యిచ్చారు. ఇంగాజే ఉంది. జిల్లా పరిషత్తు అసిస్టెంటు ఇంజనీరు చాలా తిరగవలసి ఉంది. వర్కుకి శాంక్షను ఇవ్వడం, కంప్లీషన్ సర్టిఫికేటు యివ్వడం అతడు చేయాలి. బిల్సు పేమెంటు జరగడంలేదు. ఇది వేస్టు అనుకోక జిల్లా పరిషత్తు అసిస్టెంటు ఇంజనీరుకి జీపు యిస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : విశ్వనాధంగారు ఈవిధముగా చెప్పడం మాకు బలం కలుగజేస్తున్నది. Executive Engineer కి ఇవ్వడానికి కొంతకాలం పట్టింది. Assistant Engineer కి జీపు యివ్వడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ ఎస్. వేమయ్య : Monthly expenditure ఎక్కువగా ఉన్నట్లుంది. దానిని తగ్గించడానికి ఆలోచన ఉందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : కొన్ని జిల్లాలలో స్థానిక హెడ్ క్వార్టర్సుకి ఒక ఊరికి 120 మైళ్ళ దూరముంది. అందుచేత ఆ యా పరిస్థితులనుబట్టి పంచాయతీ సమితి నిర్ణయం చేసుకొంటారు. Finance Committee, Standing Committee No. 5 కి monthly expenditure నిర్ణయం చేయడానికి అధికారం యివ్వబడినది. వారు చూసుకొంటూ ఉంటారు.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) : అధ్యక్షా, ఒక్కొక్క కాలూకాలో 2 సమితులుండే సమితులకు జీపులు ఇస్తున్నారు. తహశీలుదారు కాలూకాలోని రెవెన్యూ వసూలు చేయవలసి వుంటుంది కాబట్టి తహశీలుదారుకు కూడ జీపు ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ యమ్. చెన్నారెడ్డి : జీపులు తగ్గించాలని చెపుతారని భయపడ్డాము. ఎక్కువ చేయాలని అంటున్నారు. సంతోషముగా వుంది అని మనవిచేస్తున్నాను.

RURAL ELECTRIFICATION TO NARSINGABILLI VILLAGE.

1680—

* 3162 Q.—*Sri B. Sriramamurthy (Vizianagaram)* :—
Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether it is a fact that the Government propose to extend the facility of rural electrification to Narsingabilli village of Anakapalle taluk in Visakhapatnam district ; and

(b) if so, when the scheme will be taken up ?

Sri A. Balarami Reddy :—

(a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. It is reported that the scheme for extension of supply to Narsingabilli and two other villages has been sanctioned.

(b) The scheme will be executed when additional funds for rural electrification become available.

శ్రీ వి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ఎంతకాలములోపల అమలు చేయబడుతుందో చెప్పడం కష్టమా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: Additional funds వచ్చినపుడు తీసుకొంటాము అని answer లో స్పష్టముగా చెప్పబడినది.

శ్రీ వి. శ్రీరామమూర్తి: ఈ స్కీము చాల అవసరమని గుర్తించబడి చాల సంవత్సరాలయినది. Estimates పూర్తిఅయి, sanction అయి చాల సంవత్సరాలయినది. ఇరిగే అవస్యమంతా అమలు చేయడములోనే. ఈ విషయములో శ్రద్ధ తీసుకోడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: గౌరవసభ్యులు చెప్పినదంతా వాస్తవమే. చాల రోజులయింది. డబ్బు లేదనే కారణమువల్ల తీసుకోలేదు. Rural electrification కొరకు డబ్బు దొరికినపుడు తీసుకొంటాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: అధ్యక్షా, డబ్బు ఎప్పుడు దొరుకుతుందని అనుకొంటున్నారు ?

Mr. Speaker: That is becoming a common question asking when the work will be taken up and the common reply is whenever the funds are available. Such questions may be avoided.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: Whenever funds are available is the common answer. Additional funds available అయినపుడు తీసుకొంటాము అని అన్నారు. ఎప్పుడు available అవుతుందనే మా ప్రశ్న. Rural electrification జరగడములేదనే అందోళన వుంది ఎప్పుడు దొరుకుతుందో తెలియకపోతే సమాధానము పూర్తికాదని నా ఉద్దేశము.

SUGAR CANE ADVISORY COMMITTEE.

1684—

* 3282 *Q.—Sri V. Visweswararao* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government have appointed a Sugarcane Advisory Committee for the State ;

(b) if so, the members on the Committee;

(c) whether any representation was given to the sugarcane Growers Association on the said committee ; and

(d) if not, the reasons therefor ?

Sri A. Balarami Reddy :—

(a) The answer is in the affirmative.

(b) The members of the Committee are :

1. The Minister-in-charge of Agriculture.
2. The Minister-in-charge of Industries.
3. The Minister-in-charge of Co-operation.
4. The Director of Agriculture, Andhra Pradesh Hyderabad and Ex-Officio Cane Commissioner.
5. The Director of Industries and Commerec, Andhra Pradesh.
6. The Registrar of Cooperative Societies, Andhra Pradesh.

Representatives of Factories.

7. Sri R. V. G. K. Ranga Rao, M. P., Bobbili.
8. Sri C. Sudarsana Raju of Messrs. Etikippaka Cooperative Agricultural and Industrial Society Limited, Visakhapatnam.
9. Sri S. B. P. B. K. Satyanarayana Rao of Sri Sarvaraya Suga rLimited, Chelluru.

10. Sri M. Harishchandra Prasad of Messrs. The Andhra Sugars Limited, Tanuku.
11. Sri M. Seetharama Rao of Messrs. The K. C. P. Ltd., Vuyyuru.
12. Sri K.Raghunatha Reddy of Messrs. Chittoor Co-operative Sugars Mills Limited. Chittoor.
12. Sri D. V. G. Krishna Murthy Messrs. The Nizam Sugar Factory Limited, Shakkarnagar.

Representatives of Cane Growers.

14. Sri R. L. N. Dora, Advocate, Srikakulam.
15. Sri Bangara Raju of Visakhapatnam.
16. Sri V. Mutyala Rao, M. L. A., of Narendrapuram, Rajahmundry Taluk, East Godavari District.
17. Sri Kakani Venkataratnam, M. L. A., of Akunur Post, Krishna District.
18. Sri Yarlagadda Ankineeduprasad of Challapalli, Krishna District.
19. Sri V. Raja Reddy of Vallivedu, Chittoor District.
20. Sri Laxmi Chand of Deccan Plantations Limited, Anandanagar, Bodhan.

(c) and (d) There are several sugarcane growers Associations in the State and it is not clear as to which Sugarcane Growers Association, the Honourable Member is referring to. Some such Assocations are duly represented on the State Sugarcane Advisory Committee. It is not possible to represent all cane Growers' Associations in the State as only 7 members on the Committee according to the provisions of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act, 1961.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, Sugarcane Growers Associations వున్నవి. వాటికి representation ఇవ్వలేదా అని అడిగాను. 7 గురికి యిచ్చారని చెబుతున్నారు. Registered Associations కి ఏమైనా ఇచ్చారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : Registered Associations చాల వున్నవి. వేటికి ఇవ్వాలో, వేటికి ఇవ్వకూడదో అర్థము కావడములేదు. రెండింటికి provide చేశాము. 1. లక్ష్మీజన్, వి. యస్. సి., కాటసి, దక్కన్ ప్లాంటేషన్స్ లిమిటెడ్ బోధన్. ఈయన Indian Central Sugarcane Committee లో మెంబరు. 2. Treasurer Sugarcane Growers' Association, Bodhan. 3. కాకాని వెంకటరత్నముగారు. వారుకూడ ఆంధ్రప్రదేశ్ షుగర్‌కేన్ గ్రోయర్స్ అసోసియేషన్‌కి సెక్రటరీ. కాబట్టి ఇద్దరికి ఇచ్చాము. వీడుగురికి association లో వున్న వారికి ఇవ్వాలని ఎక్కడా లేదు. Growers కి కూడ ఇవ్వడము జరిగింది.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, Several representatives of Growers' Association, and several representatives of companies అన్నారు. ఉప ప్రశ్నకు సమాధానము చెబుతూ 3 పేర్లు చెప్పారు. ఇవేకాక ఇంకా అదనముగా వుంటే చదివి వినిపిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : పేర్లన్నీ చదివి వినిపించేదానికి నాకేమీ అభ్యంతరములేదు. Associations తరపున ఇచ్చినవారి పేర్లు మాత్రమే చెప్పాను మొత్తము పేర్లు కావాలంటే.

Mr. Speaker :—Please supply the information as to whether any representation was given to the Sugarcane Growers' Association on the said committee?

Sri V. Visweswara Rao :—If so the members of the Committee.

శ్రీ కొన్నేటి విశ్వనాథం : Common గా ప్రశ్నలు వేస్తున్నారు. అలస్యము అయిపోతోందని అంటున్నారు. మంత్రిగారు జవాబు చెప్పడములోనే వరిగా జవాబు చెపితే ఏ ప్రశ్న arise కాదు. Several presentatives అనేదానికన్న అవి చదివి వినిపించడమో లేక ఒక స్టేటుమెంటు ఇక్కడ పెడితే అర్థము అవుతుంది. Table పెద్దదిగా వుంటే supply చేయిస్తే బాగుంటుంది. Representation ఒక wing లో నుంచి వస్తున్నదా ? రెండు wings లో నుంచి వస్తున్నదా అని మా ప్రశ్న.

Mr. Speaker :—I will look into the matter.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : If so the members of the Committee అవి (b) లో వుంది. ఆంధ్రప్రదేశ్ షుగర్‌కేన్ అసోసియేషన్‌కి చాల సంవత్సరాలనుంచి

representation యివ్వడం జరుగుతోంది. దానికి ఈ సంవత్సరం ఎందుకు ఇవ్వ లేదో తెలియచేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : 7, 8 associations వున్నవి. Development Council లో ఒకదానికి ప్రాతినిధ్యము ఇచ్చాము. అన్ని అసోసియేషన్లను సర్దాలి కాబట్టి Advisory Committee లో తీసుకోవడానికి వీలులేకపోయినది.

BEE KEEPING RESEARCH CENTRES.

1685—

*3522 Q.—*Sri V. Satyanarayana* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of bee-keeping research centres in the State;

(b) whether it is a fast that Government propose to remove the research centre at Tanuku; and

(c) if so, the reasons therefor?

Sri A. Balarami Reddy :—

(a) There has been only one bee-keeping Research Centre at Tanuku in the State.

(b) The Government have closed down the Centre with effect from 28-2-1963.

(c) Consequent on the National emergency prevailing in the country, a cut had to be imposed to effect some savings by dispensing with some schemes including the scheme relating to Bee-Keeping Research Centre at Tanuku.

శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, మొత్తము రాష్ట్రములో తణుకులో ఒకే ఒక స్కీమను వుందని అన్నారు. Emergency మూలముగా ఎత్తివేశాము అని అంటున్నారు. సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతోంది? ఆ మాత్రం provide చేయ లేని పరిస్థితులలో వున్నామా?

శ్రీ ఎ. ఇంరాంరెడ్డి : సంవత్సరానికి రు. 18,000/– ఖర్చు అవుతోంది అని అంచనా వేశారు. కాని ఇప్పుడు Blocksలో కొంత కార్యక్రమము జరుగుతోంది. కాబట్టి ప్రస్తుతము అవసరములేదని దీనిని ఆపి వేయడము జరిగింది.

R. T. C. BUSES FROM PARKAL TO MAHADEVAPUR VILLAGE

1686—

* 1295 (2561) Q.–*Sri R. Narsimharamayya (Parkal)*: Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to ply R. T. C. buses on the road from Parkal of Parkal taluk, Warangal district to Mahadevapur village in Manthani taluk of Karimnagar district; and

(b) if so, when ?

Sri B. V. Gurumurthy :—

(a) and (b) No, Sir. The question of running R.T.C. buses on the route Hanumakonda to Ghanpur *via* Parkal is under consideration of the Corporation in consultation with the State Transport Authority to whom the Corporation applied on 11-1-1963 for the grant of temporary permits on the above route. The Corporation propose to start services on the route as soon as permits are granted. As regards exteneion of services from Ghanpur X roads to Mahadavpur village in Manthani Taluk of Karimnagar District, it is stated that portions of the road on the route are in need of immediate repairs, and that the authorities concerned are being addressed for necessary action by the Corporation.

DEVATULA TANK AT KANDUKUR VILLAGE.

1512—

* 521 (2228)Q.—*Sri P. Parvata Reddy (Peddavoora)*:– Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) the reason why the work of the expansion of the embankment of the Devatula tank at Kandukuru village (Devarakonda taluk, Nalgonda district) has not been taken up so far, though the survey has been conducted during 1959-60; and

(b) whether the said work will be taken up atleast this year ?

A—

(a) Sanction to the estimate could not be given as some field information was to be collected.

(b) The work was let out to a Contractor in October, 1962 and it is expected to be completed by the end of May, 1963.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re: Allegations against Divisional Engineer, Highways, Krishna.

Mr. Speaker :—There is one matter under rule 74 in which Messrs B. Dharmabhiksham, P. O. Satyanarayana and A. Sarveswararao have given notice.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, కృష్ణాజిల్లాలో హైవేస్ డిపార్టుమెంటులో పనిచేసే యు. రాజ బాబూరావు అనేమే స్త్రీ ఐందరుమండి 6 మైళ్ళదూరం రోడ్డు వర్షాలవల్ల చెడిపోయినందువల్ల ప్రక్క గ్రామాలనుండి అవసరంగా కూలీలను తెచ్చి పనిచేయిస్తున్నాడు. దీపావళి పండగవస్తే ఆ కూలీలు యేదో ఒకరోజు ముందుచెప్పాలి అని అంటే పండక్కి ముందుగా వారిని పంపించాడు. పండగ వేతనాన్ని ముందుగా bill చేసి ఇచ్చాడని అసిస్టెంట్ ఇంజనీరును పనిమండి తొలగించడం జరిగింది. అసిస్టెంట్ ఇంజనీరును పనిమండి తొలగించడం న్యాయంకాదని చెప్పి పట్టుకీ అతనిని 8-11-1962 నుండి పనిమండి తొలగించి 12-11-62వ ఛార్జి మీటు ఇచ్చాడు. మా ఇంటిమీదకు దాడిచేసి కొట్టతోయాడు అని. దాడాపు నెల తరువాత 12-12-62 తరువాత enquiry ప్రారంభించారు. 6-2-63 వరకు

సస్పెన్షన్లో వుంచారు. సస్పెన్షన్ పీరియిడ్‌లో సస్పెన్షన్ ఎలవెన్స్ ఇవ్వలేదు. అలా ఇవ్వాలని ఐ. ఎ. ఎస్. వున్నప్పటికీకూడా అతనికి ఇవ్వలేదు.

The Chief Minister (Sri N. Sanjeeva Reddy):—I do not know if every day when somebody is suspended, it can be discussed in the Assembly. I leave it to you to decide.

Mr. Speaker:—Sri Visweswara Rao is pleading the cause of one individual.

Sri V. Visweswara Rao:—I know. I represented the matter to the Minister.

Mr. Speaker:—Unless it is a matter of public importance, there is no point in taking up the cause of one individual.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: దీపావళికి ముందు ప్రక్క గ్రామాలనుండి తీసుకు వచ్చిన కూలీలను పండక్కి పంపాడనే కారణంతో పనిమండి సస్పెండ్ చేయటం జరిగింది. వాకు న్యాయం కలుగ చేయవలసిందని, విచారించవలసిందని అతను పై అధికారులకు పిటిషన్ తెచ్చుకొన్నప్పటికీ అతనిని side చేసిన వారిని అతను స్వంత ఖర్చులతో తీసుకురావాలని notice ఇవ్వటం జరిగింది. అతనికి వరైన న్యాయం కల్గించాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

Sri G. Latchanna:—I want to raise a point of order.

Mr. Speaker:—He is making a speech. You can do it after he finishes. I will hear your point of order.

శ్రీ జి. లచ్చన్న: చేసిపోనిది నేను చెబుతూంటే చెప్పనక్కరలేదని మీరు అనవచ్చు. నేను point of order అన్నప్పుడు మీరుఅంతా అయిన తరువాత మాట్లాడవచ్చు అంటే ఆ point of order అవసరం వుండదేమో!

మిస్టర్ స్పీకర్: లచ్చనగారూ! నేను చెప్పేది దయచేసి వినండి. Under rule 74, the question should be of public importance. You can certainly question as to why I admitted this motion at all here. What the code of discipline is has not been mentioned there at all. At that rate, every member can take up the cause of one individual and then give a notice under rule 74 or point of order. I only suggest to the House that

it is not proper that they should take up the cause of individuals. If there is a principle involved in the interests of public interest, then you can move it.

శ్రీ జి. లచ్చన్న : నా మనవి ఏమిటంటే rule 74 క్రింద ఎత్తెండాలో చేశారు. ఆ notice లోని సంగతేదో చెప్పమని మీరు తెలిచ్చారు. ఇది చెప్పవచ్చునా అని సభా నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ప్రశ్నించే సమయమా అని.

మిస్టర్ స్పీకర్ : దయచేసి వినండి. Rule 74 క్రింద నేను admit చేశాను. Violation of the code of discipline by theDivisional Engineer, Krishna, Chilakalapudi, Masulipatam. అంతేకాని individual case అని noticeలో mention చేయలేదు. వారు ప్రత్యేకంగా ఒక individual case House ముందుకు తీసుకువచ్చి ప్లీడ్ చేస్తున్నారు.

Sri V. Visweswara Rao :—I want to bring to the notice of the House the violation of the code of discipline. There is only one point.

మిస్టర్ స్పీకర్ : ఒక ప్రిన్సిపల్ పైన మీరు మాట్లాడండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అతనికి జరిగిన అన్యాయాన్ని విచారించమని అధికారులను కోరినప్పుడు అతని తరపున సాక్ష్యులను అతను స్వంత ఖర్చులతో తీసుకు రావాలని notice ఇవ్వటం అన్యాయం, అది నైతిక పద్ధతికాదు కనుక అతనికి న్యాయం కలుగచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, తమరు ruling ఇచ్చారు, చాలా సంతోషం. ఇప్పుడు దానిని గురించి ప్రత్యేకంగా నేను చెప్పగల్గింది ఏమీలేదు. ఉద్యోగస్తునికి ఇబ్బంది కల్గినప్పుడు, ఇంజనీర్ ఇంజనీర్ ఎవరైనా శిక్షించినట్లయితే సూపరంటెండెంట్‌కు అప్పీలు చేసుకోటానికి అవకాశాలు వున్నాయి. అక్కడ న్యాయంజరగకపోతే చీఫ్ ఇంజనీరుకు అప్పీలు చేసుకొనే అవకాశాలు వున్నాయి. అక్కడ న్యాయం కలుగకపోతే ప్రభుత్వానికి, గవర్నరుకు అప్పీలు చేసుకోవచ్చు. దురదృష్టవశాత్తూ ఈ ఉద్యోగస్తులు ఆ పనులు చేయకుండా ఇతర పద్ధతులలో తమ కార్యక్రమాలను సాగించుకోటానికి ప్రయత్నించే స్తే డిసిప్లైన్ వుండదు. డిసిప్లైన్ వుండాలంటే అటువంటి పద్ధతులు అనుసరించాలని చెబుతున్నాను. నేను మిత్రులద్వారా, ఈ శాసన సభద్వారా తెలియ చేస్తున్నది వారు సక్రమ మార్గంలో వ్యవహరించాలని, సూపరెంటిండింగ్ ఇంజనీరుకు ఏమీ అన్యాయం జరగలేదు, డివిజినల్ ఇంజ

సీర్ తనకు వున్న అధికారాన్ని వినియోగించాడు. ఆ అధికారాన్ని అతిక్రమించ లేదు. ఎవరికైనా అక్రమం జరిగితే మా నూపరెంటెండింగ్ ఇంజనీరుకు అప్పీలు చేసుకోవాలి. ఇది ఇన్ డిసిప్లైన్‌గా మేము భావిస్తున్నాము. ఈ విధంగా చేయటం ఉద్యోగస్తులకు, వారి శ్రేయస్సుకు, డిసిప్లైన్‌కు మంచిదికాదని ఈ చేతకిందనుండి చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న : Rule 74 క్రింద తమరు allow చేసిన point కు ముఖ్య మంత్రిగారు చెప్పింది answer అవుతుందా అనేది తమరు clarify చేయాలి.

మిస్టర్ స్పీకర్ : Noticeలో ఏమి ఇచ్చారో మీకు తెలియదు.

శ్రీ సి. బాలిరెడ్డి : మాకు అందచేసిన దానిలో 'allegations against Divisional Engineer' అని వుంది.

మిస్టర్ స్పీకర్ : లచ్చన్నగారు ముఖ్యమంత్రిగారు చెప్పింది సమాధానమా అని అంటున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : On a point of submission, Sir. నేను code of discipline ను violate చేసినారని చారిత్ చెప్పాను. ఒక ఫిర్యాదిని విచారించే టప్పుడు, అతని పాత్ని అతనే తీసుకురావాలనేది ఎక్కడా లేదు. అది సరి అయినదా అని ?

Mr. Speaker :—That is all right. There cannot be any discussion about it. Once the concerned Minister replies hon. Members cannot be getting up one after the other.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా.....

Mr. Speaker :—No I cannot allow any more.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : On a point of order, Sir.

Mr. Speaker :—Then let me hear you.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : Chief Minister గారు, అధికారులు discipline పాటించాలని అన్నారు. దానికి మాకేమి అభ్యంతరం లేదు. కాని మన దేశంలో ఒకరి విషయంలోగాని, జనము విషయంలోగాని ఏదైనా అన్యాయం

జరిగిందని ఒక శాసనసభ్యునికి తెలిసినప్పుడు, ఆ సభ్యుడు ఆ point raise చేయడం న్యాయమా కాదా అనేది సమస్య అవుతున్నది గాని అధికారి సభ్యుడిద్వారా చేస్తున్నాడనే allegation పరైతే ఉన్నదో అది correct కాదు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పింది సవ్యంగానే ఉన్నది, జనము అన్నారు. That means public, not an individual.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : చారిటి అవ్యాయం జరిగిందని తెలిసినప్పుడు, ఆ విషయాన్ని ఒక సభ్యుడు ఈ శాసనసభలో raise చేయడానికి వీలున్నదా లేదా. లేకపోతే, ఆ ఆఫీసరు ఈవిధంగా ప్రయత్నం చేశాడనే allegation వ్యాయంకాదు. ఆ రకంగా సభ్యులు తమయొక్క హక్కులను ఉపయోగించడంలో అడ్డము పడడం వ్యాయంకాదని మనవిచేస్తున్నాను.

Sri N. Sanjeava Reddy:—Mr. Speaker, Sir, let me also make it clear. Individual cases లో కాదనేది accepted principle. But the question is whether it concerns the general interest of the public, or the individual. So far as the general public are concerned, every Member has a right to raise any such issue before the House, and not in so far as individuals are concerned.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఇది గవర్నమెంటుకు, labour కు జరిగినటు వంటిది. Code of discipline అనేటటువంటిది labour తో సంబంధించినటువంటిది. Chief Minister గారు చెప్పినటువంటి point చాలా right, ఉద్యోగస్తుల విషయమై. Code of discipline violate అయిందా అని మీరుకూడా ఆడిగారు. Code of discipline violate అయినట్లయితే, అది ఇక్కడ discuss చేయవచ్చు నని మీరు చెప్పినట్లుగా మేము భావిస్తున్నాము. దాని విషయమై వీటి జరిగిందో చెప్పితే చాలు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : Code of discipline ఎక్కడా break కాలేదు. Divisional Engineer అతని అధికారాన్ని వినియోగించి చేసినారు. తరువాత individual cases చెప్పినారు. Individual cases యొక్క merits లో కాదా అంటే అతను appeal కు పోవచ్చును గాని శాసనసభద్వారా యిక్కడ వద్దు అని చెప్పాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Individual cases అంటే, ఆ విచారణచేసే వర్డతి సరిఅయినదికాదు, notices సరిగా ఇవ్వడంలేదు, అది Code of discipline అవు

తుంది. కాని ఉదాహరణకుకూడా ఒక విషయం చెప్పకపోతే, ఈ విషయాన్ని పూర్తిగా మనము గ్రహించడం సాధ్యం కాదేమో అని నేను చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు ఒక principle enunciate చేసినప్పుడు, కొన్ని instances తీసుకురావటని యుంటుంది. ఆ instances చెప్పినప్పుడు, individual cases అవుతాయి. 5, 6 cases చెప్పితే, అది general అవుతుంది. Code of discipline ఎట్లా పోయిందనేదానికి చెప్పవలసివస్తుంది. తరువాత individual అవుతుంది అనేదానికి చెప్పవలసివస్తుంది. Individual cases ను తీసుకోవద్దు అనేదానిని మేము ఒప్పుకొంటాము. ఫలానా ఉద్యోగులను తీసివేశారా లేదా అని అడిగితే అది తప్పేకాని ఈవిధంగా rules ను violate చేస్తున్న సందర్భాలు చాలామార్లు దృష్టికి వస్తున్నాయి. ఆ instances, ఆపేర్లు చెప్పకపోతే: general గా చెప్పితే, దానికి value ఇవ్వడంలేదు, అది గాలిలో పోతుంది. పేర్లు చెప్పేటట్లయితే అది individual అయిపోతుంది. ఇది చాలా hair split గా ఉన్నది. అందువల్ల దీనికి ఒక రక్షణ, ఒక మార్గము అనేది ఉండాలి. కనుక యిది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పేది, principle ను enunciate చేస్తూ, in support of that, కొన్ని instances చేస్తే చేయవచ్చునని కాని ఏమవుతుంది. మొదట మీరు notice ఇచ్చినప్పుడు individual cases తీసుకొనిరాలేదు. తరువాత ఇప్పుడు, ఆ individual cases quote చేస్తూ, Members are making their own observations i.e. observations against the officer or the Government whosoever it may be. Well, such things are not permitted. In the case of a general principle they can quote some instances where discipline has been violated. Then I can understand, but what is happening is, they are making their own observations. Well, each case depends upon its own merits, and I expect hon. Members to use discretion, and not take individual cases and plead on their behalf by saying those instances; that should be avoided.

Now we shall go to next item.

PAPERS LAID ON THE TABLE

Amendments to clause (a) of sub-rule (1) of Rule 3 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961.

Sri N. Sanjiva Reddy: Sir, I beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 1727

General Administration (Services-D), dated 29-11-1962 containing amendments to clause (a) of sub-rule (1) of Rule 3 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1961 in accordance with sub-section (2) of Section 10 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960.

Amendment to Rule 14 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957.

The Minister for Finance (Sri K. Brahmananda Reddy): Sir, I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendment to the Rule 14 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957, published at pages 21-26 of Rules Supplement to Part-I of Andhra Pradesh Gazette, dated the 10th January, 1963.

Mr. Speaker: Papers laid on the Table of the House.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64 VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XI — Administration of Justice — Rs. 1,17,87,000/-

Demand No. XII — Jails — Rs. 58,75,000/-

శ్రీ ఎన్. ఆర్. దాట్ల (అశ్వారావుపేట): అధ్యక్షా, ప్రస్తుతము ఉన్నటువంటి sub-jails వివిధంగా ఉన్నాయో అందరికీ తెలిసినదే. అక్కడ ఉండడానికి వీలులేని పరిస్థితులలో ఉన్నాయి. Rule ప్రకారంగా ఖైదీలను పగలు బయట పెట్టవచ్చును, రాత్రిమాత్రము లోపల పెట్టవలెనని ఉన్నప్పటికి, ఆచరణలో 24 గంటలు వారిని లోపలే పెట్టడం జరుగుతున్నది. బయట ఉంచడానికి staff లేదనో, అవకాశాలు లేవనో చెప్పడం జరుగుతుంది. పోనీ, అటువంటి అవకాశాలు అన్నిచోట్ల లేక పోయినా, జిల్లా మొత్తంమీద ఒక jail ఉంచి అక్కడ అవిధంగా చేయడం జాగుంటుంది. ఈ proposal అయినా ఆలోచించాలని కోరుతున్నాను. ఇకపోతే, ఖైదీలకు ప్రధానంగా వదుపాయాలు ఇచ్చేటప్పుడు, వారి మనస్సులను మార్పించడం

కోసం మనం ముఖ్యంగా ఆలోచించాలి. మంత్రివర్యులు ఏదో ఒకచోట open air jail ఒకటి ఏర్పాటు చేస్తామని అన్నారు. అది కల్పించినప్పుడు, దానిలో వారికి పనులు వేర్పించడము, వారిచేత కొన్ని పనులు చేయించడం మంచిది. అంతే కాకుండా వారు చేసిన పనులకు వారికి ప్రతిఫలము ముట్టేలాగున చేయడంతో పాటు, వారి మనస్సులు మారేటటువంటి విధానాలు అవలంబించాలి. అంతే కాకుండా, వారు బయటికి వచ్చినతరువాత వారు చేర్చుకొన్నటువంటి వృత్తులలో బయట వారికి అవకాశాలు కల్పించే విధంగా మంత్రివర్యులు ఆలోచించి అవిధంగా

(Mr. Deputy Speaker in the Chair.)

చేయవలెనని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మనం కల్పిస్తున్న సౌకర్యాలు వారికి ఆచరణలో ఎంతవరకు ఇవ్వబడుతున్నవన్నది ఆలోచించవలసి ఉన్నది. మనం ఇచ్చే రేవన్స్ వారికి సక్రమంగా అందటంలేదు. ఆ పతంవారు, యీ పతంవారుకూడ జైళ్ళకు వెళ్ళినవారే. ఆ పతంవారు ఏప్పుడో పూర్వం వెళ్ళారు. ఇప్పుడు యీ పతంవారుమాత్రమే వెడుతున్నారు. కాబట్టి మేము చెప్పించే ఎక్కువ అధికారికెటిక్‌గా ఉంటుందని వేరే చెప్పనవసరంలేదు. కేవలం సోషల్ వెల్‌ఫేర్ వర్కర్స్‌నుమాత్రమే గాకుండా, గతంలో జైలుకువెళ్ళి అక్కడి పరిస్థితులు అనుభవించినవారినికూడ యీ జైల్స్ ఎడ్వయిజరీబోర్డుల్లోవేస్తే సక్రమమైన సూచనలు ఆ కమిటీలలో చేయబడే అవకాశం ఉంటుంది, కాబట్టి ఆ ఎడ్వయిజరీబోర్డ్‌ను పునర్ నిర్మించాలని కోరుతున్నాను. రాజమండ్రి జైలుగురించి ఎక్కువ కంప్లయింట్స్ వస్తున్నవి కాబట్టి ఉభయగోదావరిజిల్లాల ఎం.ఎల్.ఏ.అందరిని, లేదా, ఎక్కువమందిని ఆ ఎడ్వయిజరీబోర్డులో సభ్యులుగా చేయమని నేను మనవిచేస్తున్నాను. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మూడు సంవత్సరాలకన్నా ఎక్కువ ఒకచోట ఉండకూడదు అనే నియమం స్ట్రిక్ట్‌గా పాటించబడక, వారు కొన్నిచోట్ల స్థానికంగా సంబంధాలు ఏర్పాటుచేసుకొనటంవల్ల అవ్యాయం జరుగుతున్నది కాబట్టి, ఆ నియమావళిని స్ట్రిక్ట్‌గా అమలు జరపాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వరపాపెద్ది (నిర్మల్) : అధ్యక్షా, లా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తున్నాను. తెలంగాణా ఏరియాలో ఆంధ్ర కోర్టుఫీస్ యాక్టు వచ్చినతర్వాత తమపై అదనంగా భారం పడినట్లు తెలంగాణాలో లిటిగెంట్స్ పబ్లిక్‌లో ఒక అందోళన ఉంది. లాండ్ విషయంలో కానివ్వండి, ఇమూవబుల్ ప్రాపర్టివిషయంలో కానివ్వండి కోర్టుల్లో కేసు పెట్టాలంటే — ప్రి ఫోర్ట్ వేల్యు చేయడానికై కోర్టుఫీజు కట్టాలంటే, అది కొంత భారంగానే ప్రజలకు అనిపిస్తున్నది. ఇంతకుముందు ఎగ్రికల్చరల్ లాండ్ గురించి వీరైనా చూచా చేసేటట్లుగా ఉంటే

20 పైసల్స్ లాండ్ రెవెన్యూకో, 80 పైసల్స్ లాండ్ రెవెన్యూకో నిర్ణయించి, ఆ నిర్ణయంపై డిక్లరేటరీ సూట్స్‌గాని, సూట్స్ ఫర్ పొసెషన్‌గాని వేసే అవకాశం ఉండేది కాని మార్కెట్ వేల్యూ అంటే—అదవంగా కోర్ట్‌ఫీస్ యేగాక, లిటిగేషన్‌లో కూడ డైలేటరీగా నడిచేటట్లు, కేసెస్ అన్నీ ఎక్కువ ఆలస్యంగా నడిచేటట్లు అవకాశం కనిపిస్తుంది. కారణంఏమంటే-ఏ దావాపడినా-దావా పడిన కొన్ని రోజుల తర్వాత-ముఖ్యంగా ప్రతీపక్షంవారు డిపెండెంట్స్ ఎప్పుడూ వేల్యుయేషన్ గురించి అబ్జక్షన్ చెట్టటం-ఒక యాజువల్ ప్రాక్టీస్‌గా ఉంటుంది. అందువల్ల వేల్యుయేషన్ కొరకు ఒక కమీషనర్ నువేసి, ఆయనచేత ఎవిడెన్స్ తీసుకొంటే - ఒకవైపు మనం లిటిగేషన్‌లో ఎక్కువ గడువు ఉండకుండా "జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్" అనే ప్రిన్సిపుల్ పై తొందరగా డిసిషన్ కావాలి అనుకొన్నప్పుడు ఇలాంటి డైలేటరీ టాక్టిస్ ఉండే విధానాల్లో మనం మార్పు తెచ్చుకొంటే బాగుంటుందని నేను మీద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. దానివల్ల ప్రజలపై ఎక్కువ భారం పడకుండా కోర్ట్ ఫీజు తగ్గినట్లు అవుతుంది. కోర్టు కేగాని, పార్టీస్ కేగాని, సూట్ పై ఒక ఫిక్సెడ్ వేల్యుయేషన్ ఉంటే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. మన స్టేట్‌లో ముఖ్యంగా తెలంగాణా ఏరియాల్లో హైదరాబాద్ గవర్నమెంట్ ఉన్నప్పటినుండి "సెపరేషన్ ఆఫ్ ది జ్యుడిషియరీ ఫ్రమ్ ది ఎగ్జిక్యూటివ్" ముఖ్యంగా నడిచింది. ఆరోజుల్లో పార్ట్ బి-స్టేటులో- ముఖ్యంగా హైదరాబాద్ స్టేటులో "యూ సెపరేషన్ ఆఫ్ జ్యుడిషియరీ" జరిగింది. ఇప్పుడు రెంట్ కంట్రోల్, సెనస్సి లాస్ ఎగ్జిక్యూటివ్ ఆఫిసర్స్, ఆర్.డి.ఓస్, రెవిన్యూ ఆఫిసర్స్‌యే డీల్ చేస్తున్నారు. ఇలాంటి పవర్స్ కోర్ట్స్‌కు ఇస్తే బాగుంటుంది. ఈ పంచాయితీరాజ్య కాలంలో, రెవిన్యూ ఆఫిసర్స్‌పై ఎక్కువ డ్యూటీస్ పడినవి. వారు యీ విషయాలకు ఎక్కువ టైమ్ఇచ్చి, లీగల్ యాస్ పెక్ట్, ఎగ్జిక్యూటివ్ యాస్ పెక్ట్ ఈ రెండూకూడ నడిపించే వీలులేదు గనుక, సెనస్సిలాస్, రెంట్ కంట్రోలు యీ కోర్టులకు అప్పగిస్తే బాగుంటుంది అని నేను మనవిచేస్తున్నాను. తెలంగాణా కోర్టుల్లో ప్రాసెస్ సర్వర్స్ అని ఒక కేడర్ ఉండేది. వారిని ఇప్పుడు క్లాస్ 4 ఎంప్లాయీస్‌గా ఖాలించకుండా, వేరే మామినల్‌గా వారి వేతన్ చెట్టివారు. దీనివల్ల వారికి కొంత అన్యాయం జరిగినట్లు అనిపిస్తున్నది. వారిని క్లాస్ 4 ఎంప్లాయీస్‌గా ఖాలి స్తే వారి వేతనాలు కనీసం 50 రూ.లు పైగా ఉంటుంది. ఇప్పుడు వారికిస్తున్న 15 రూ.లలో వారి జీవనం గడవటం కష్టం. ఇప్పుడు నడిపే ప్రాసెస్ మెథడ్ కూడ పోలీసుచ్యారాగాని, టపాచ్యారాగాని సక్రమంగా నడవటంలేదు. అందులోకూడ డయలేటరీ మెథడ్స్ జరుగుతున్నవి. అందుకొరకు ముఖ్యంగా తెలంగాణాకోర్టులలో యీ ప్రాసెస్ సర్వర్స్‌ను క్లాస్ 4 ఎంప్లాయీస్‌గా ఖాలి స్తే బాగుంటుంది. మొన్న మినిస్టర్ గారు "ఈ ప్రాసెస్ సర్వర్స్‌గురించి— వారికి వీదన్నా ఒక ఫిక్సెడ్ ఎలవెన్సు ఏర్పాటు

చేయాలనేదానిగురించి- ప్రభుత్వం ఆలోచిస్తున్నది అని చెప్పారు. ఇంతకుముందు హైదరాబాద్ హైకోర్టు సివిల్ రూల్సు ప్రకారం కొన్ని తెలంగాణా కోర్టులలో యీ మేరేజ్ గార్డియన్ అండ్ వార్డ్స్ యాక్ట్స్- (సక్సెషన్) గురించి మున్సిఫ్ కోర్టులలో ఎక్కడైతే ఎక్కువ పనులుంటాయో అక్కడ యీ డిస్ట్రిక్ట్‌కోర్టు పవర్స్ వారికి ఎంపవర్ చేస్తే అక్కడి లిటిగెంట్ పబ్లిక్‌కు, లాయర్స్‌కు కొంత సులభంగా ఉండేది. ఇప్పుడు ఆంధ్ర హైకోర్టు సివిల్ రూల్సు వచ్చినతర్వాత తీసివేసినారు. అక్కడక్కడ జిల్లాలలో ఏ కోర్టులలోఅయితే ఎక్కువ లిటిగేషన్ ఉన్నదో- అక్కడ యీ మేటర్స్‌మటుకు గార్డియన్ అండ్ వార్డ్స్‌యాక్టు, లేక మేరేజెస్ సక్సెషన్ గురించి ఇస్తే బాగుంటుంది. అది హైకోర్టుకు ప్రభుత్వం సూచిస్తే ఒప్పుకొంటుందేమోనని మేమందరం అభిప్రాయపడుతున్నాము. మొన్న చీఫ్ జస్టిస్ గారు మా జిల్లా పర్యటన చేసినపుడు ఆదిలాబాద్ జిల్లా బార్ ఎసోసియేషన్ తరపునుండి ఒక రిజల్యూషన్ చేసి వారి ఎదుట పెడితే, ప్రభుత్వం తరపునుండి సూచన వస్తే, తప్పక దానిని అంగీకరించి అమలుజరుపుతామని వారు తెలిపిచ్చారు. ఈకోర్టు ఫీజు, రెంట్ కంట్రోలు విషయంలో మేము చేసిన రిజల్యూషన్‌కు – వారు అభినందించి ప్రభుత్వంద్వారానే ఇది మూవ్ అయితే బాగుంటుందని హైకోర్టు వీలు చేయలేదని అన్నారు. ముఖ్యముగా హైదరాబాద్ హైకోర్టు సివిల్ రూల్సులో ఏ ముఖ్యాంశము ఉండెనో అది అవలంభిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ కోర్ట్ ఫీజు గురించి ఒక సూచనచేసి సెలవు తీసుకొంటాను. Market value అనే బదులు 20 times or 30 times the land revenue అంటే బాగా ఉంటుంది. Urban areas లో Muncipal areas లో lands కు houses కు valuation ఉంటుంది కనుక కష్టం ఉండదు. Agricultural land గురించే కష్టం అవుతుంది. ఇంతకుముందు Hyderabad Court Fees Act లో ఎలాగైతే provision ఉందెనో ఆవిధంగాచేస్తే బాగా ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఈ Demandపై speechచూస్తే మంత్రిగారు కొంతవరకు effortచేశారు అనుకొంటాను. అందుకువారికి అభినందనలు తెలుపుకొన్నారు. ఒకసారి స్వామి వివేకానంద 'కుక్కతోక ఎంతవరకు hold చేస్తే అంతవరకే ఉంటుంది మళ్ళీ వెంటనే వంకర తిరుగుతుంది' అని చెప్పారు. ఈ వరి పాలన వ్యవస్థకూడ అట్లాంటిదే.

శ్రీ ఇ. ఆయ్యపురెడ్డి: బొచ్చుకుక్కలకు తోకలు వంగవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, నేను common man కనుక 1000 రూపాయలుపెట్టి కుక్కలను పెంచడం యిష్టంలేదు. నాకు తెలియదుకూడ.

సామాన్యంగా తిరిగే కుక్కల విషయమే తెలుసు. ప్రభుత్వం విధానంకూడ ఎప్పుడూ hold చేస్తూ ఉంటేనే వ్యాయంచేస్తూ ఉంటేనే అప్పుడప్పుడు వంకర తిరుగుతూ ఉంటుంది. అందుచేత పెచ్చరికగా ఉండమని మంత్రిగారిని కోరుతున్నాను, దీనిలో publicity క్రిందటి తడవ చెట్టారు. ఇప్పుడు చెట్టలేదు. కారణం తెలియదు శీఘ్ర విమర్శన చేసిన ఏరుచాత ఆంధ్రప్రదేశ్ అచ్చు బాగా ఉన్నది. దానిని అట్లాగే maintain చేయమని చెపుతున్నాను, Law వ్యవహారానికి వచ్చేటప్పటికి తీరని బాధగా ఉంటోంది. ఏ కోర్టుకు వెళ్ళవప్పటికి ఎన్ని వాయిదాలు పడతాయో తెలియదు. రోజురోజుకి సామాన్యుడికి చాల costly అయిపోతున్నది. దీనికి కొంతవరకు ప్లీడర్లు, కొంతవరకు కోర్టులు బాధ్యులుగా ఉన్నాయి. ఈ కేసులు అయినా dispose చేద్దామనే అభిప్రాయం ఎందుకులేదో తెలియదు. డాక్టర్లు ఎప్పుడుకూడ రోగికి నయం కాకుండా ఉండాలని కోరుతూ ఉంటారు. ప్లీడర్లు case పరిష్కారం కాకుండా ఉండాలని కోరుతూ ఉంటారు.

Sri E. Ayyapureddy: Sir, I take strong exception to what hon. Sri Vavilala Gopalakrishnayya said, viz., that pleaders are wilfully and wantonly protracting and postponing litigation.

Mr. Deputy Speaker: I think his objection is correct. The hon. Member need not allege any thing about the intention of the pleaders. Please do not mean that way. I think it is not proper.

Sri Vavilala Gopalakrishnayya: No, Sir. It is my experience. How can any body question my experience ?

Mr. Deputy Speaker: Don't make it a general case.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఎక్కువ మంది అంటాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి: వావిలాల గోపాలకృష్ణయ్యగారికి కోర్టులలో experience ఉన్నది కాబోలు. ఎన్ని దావాలు వేశారు. ఎన్నిసార్లు కోర్టుకు పోయారు చెప్పగలరా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: దావాలకు వెడితే ప్లీడర్ల చేతిలో యిరుక్కుంటాను. అందువల్ల వెళ్ళలేదు. ఆ పైపుసేమ వెళ్లదలచుకోలేదు. పైగా మనం యిక్కడచెప్పే అనుభవాలన్నిమనవే అయితే jails గురించి మాట్లాడ వక్కరలేదు.

మనం జైళ్ళలోకి వెళ్లామా? ఈసంస్కరం జైలులోకి వెళ్ళినవారు ఎవరూలేరు. Experiences చెపుతాము.మనకు ఏమైనతెలిస్తే అవి మనం scrutinise చేసి convince అయితే theirpointsమనం మాట్లాడుమాఉంటాము.కోర్టులలోచాల delayఅవుతున్నది. High Courtను question చేయడం కాదుగాని delay అయిందని చెప్పడానికి మాకు హక్కుఉన్నది. కొన్నిcriminal casesలో appeals 6సంవత్సరాలుఉన్నాయి. writ petitions 5 సంవత్సరములు ఉన్నాయి. civil casesకు సంబంధించి 7 సంవత్సరములు ఉన్నాయి. కొన్ని stay ఉన్నాయి కొన్ని stay లేవు. వీటన్నిటిని త్వరగా expedite చేసేందుకు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది. జైళ్ళలోమార్పులు చేశాము అన్నారు. వీటి మార్పులు చేశారో చూడడానికి మాకు అవకాశంలేదు. non-officials, కొందరు అసెంబ్లీ membersతో, కూడా ఉత్సాహం ఉండి పనిచేసే వాళ్ళతో Advisory Board ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని చెపుతున్నాను. ఘోజన వసతులలో ధాట్లగారు చెప్పినట్లు అది స్వర్గంగా ఉన్నదేమో ఆక్కడికి వెడదామా అనేటటువంటి picture యిచ్చి ఆ విధంగా చేద్దామని అశపడ్డందుకు కూడాకాకున్నది. ప్రకాశం పంతులుగారి Ministry రాగానే జైళ్ళలో ఉన్న వారినందరిని ఒక్కసారి విడుదల చేశారు. అప్పుడు disorder వస్తుందని చాల భయపడ్డారు, కాని రాలేదు. కొన్ని దురదృష్టమైన సంఘటనవల్ల, circumstances వల్ల వారు నేరాలు చేయకపోయినప్పటికీ కొందరు involve అయిపోయిన వాళ్లు ఉంటారు. Merit of the individuals, characterను బట్టి కొంత relaxation యిచ్చి release చేయడానికి వీలుఉండేటట్లయితే చేయడం మంచిది. Generalగా చెప్పడంలేదు. Individualను బట్టి చేస్తేబాగా ఉంటుంది ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నబ్బయ్య (ఎల్లగొండపాశెం): అధ్యక్షా, నిన్నటినుంచి జరిగిన చర్చలుమాస్తే అందరుకూడ ఒక అభిప్రాయాన్ని అంగీకరించారు జైళ్ళలో నేరస్థుల జీవితం అంత మెరుగ్గాలేదు అని అందరు చెప్పారు. మంత్రిగారు పుస్తకంలో వివరించిన వివరాలుచూస్తే బయటికంటెజైలులోనే జీవితం బాగా ఉన్నది అని అర్థం అవుతుంది. కాని వాస్తవంగా అలాలేదు. రామకృష్ణ దాల్మియాలాంటి వాళ్ళకు జైలులో వసతులు కలిగినాయి.'సామాన్య నేరస్థులకు అలాంటి వసతులు జైళ్ళలో లేవని'చెప్పేకతప్పదు. మానవుడు మానవునిగా చూడాలనే విషయం దీనిలో నిండి నిబిడీకృతమై ఉన్నది. ఆర్థిక పరిస్థితులవల్ల అయితే ఏమి, ఇతర కారణాలవల్ల అయితే ఏమి అతను కొన్ని నేరాలుచేస్తాడు, నేరంచేస్తే జైలులోకి పోకతప్పదు. జైలులోకి పోయినంతమాత్రాన అతనిని హేయంగా నీచంగా చూడడం సమంజసం కాదు న్యాయముకాదు, అతని చిత్తప్రవృత్తిని ఎలా మార్పుచేయాలో, reformed

character ఎట్లా చేయాలనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇది యిప్పటి విషయంకాదు. దాదాపు 100 సంవత్సరాలపైబడి jails administration వస్తున్నటువంటి విషయం. మొట్టమొదట మెళాకెకమిటీ ప్రారంభం అయింది. 1920 వ సంవత్సరంలో Indian Jails Committee ఒకటి ప్రారంభమై చాల thorough గా investigate చేసి, నేరస్థుల మధ్య ప్రవృత్తిని ఎలా మార్చుచేయాలి వాళ్ళను సరైన మార్గానికి ఎలా తీసుకురావాలి అనే దానిని గురించి కొన్ని సిఫార్సులు చేసినది 1919—20లో అంటే దాదాపుగా 43 సంవత్సరాల క్రితం వాళ్ళుచేసిన సిఫార్సులు, 43 సంవత్సరాల తరువాత స్వతంత్ర ప్రభుత్వం వచ్చి 15 సంవత్సరాలు అయిన తరువాత అమలు జరిపిందా అంటే-ఆ సిఫార్సులను యిప్పుడు ఉండేటైలు administrationను చూచుకుంటే జరగలేదని చెప్పక తప్పదు. వాళ్ళుచేసిన సూచనలు ఏమిటి? Jailsలో ఉండే convicts యొక్క జీవితాన్ని మార్చడానికి కొన్ని ప్రాతి పదికలు సూచించారు. కొందరికి penalగాను కొందరికి socialగాను కొందరకు economicalగాను కొందరికి educationalగాను వాళ్ళ చిత్తవృత్తి మార్చుచేయాలి. అని చెబుతూ ఈక్రింది సలహాలు తప్పకుండా పాటించాలని వాళ్ళ నివేదికలో తెలియపరిచారు. Expert Superintendent, Central Jailలో ఉండేటటువంటి superintendents సక్రమంగా ప్రవర్తించాలి. ఆ పరిపాలన విధానాన్ని చూచుకున్నట్లయితే అందులో వచ్చేలోపాలుగాని వచ్చే పరిస్థితులనుగాని అతమచక్కచెట్టగడుఅనివాళ్లమఉద్దేశించి Expert Superintendent అని చెప్పారు, కాని మనం చూస్తున్నాము. రాజమండ్రి జైలు విషయంలో చాల సంతోషమే. పోయిన సంవత్సరం జరిగిన చర్చల ఫలితంగా మంత్రిగారు వెంటనే superintendentను transfer చేశారు. కాని అక్కడ జరిగే విధానంలో మార్పు రాలేదు. Superintendent మారినంతమాత్రాన పరిస్థితులలో మార్పురాలేదు. పోయిన సంవత్సరం ఇవపడేగిళాలలో అన్నంపండేవారు ఇప్పుడుకూడ అక్కడ వండుతున్నారని తెలుస్తున్నది. అంతా dungeon lifeగా ఉన్నది. Sanitaryపరిస్థితులు ఆహార పరిస్థితుల మెరుగు రాలేదు అని తెలుస్తున్నది. దానిని Expert Superintendent చక్కచెట్టుకోగలరని విశ్వసిస్తున్నాను, ఇక విషయం యిక్కడ చెప్పక తప్పదు. Modern prison system of India అని వాక్సర్ ప్రాశారు. ఆయన experince ఒకటి చెప్పాడు. అది చాల బాగా ఉన్నది. ఆయన ఒకప్పుడు superintendent అయినారు. 80 సంవత్సరాలు Superintendentగా చేస్తే ఒకరోజున విచిత్రమైన సంఘటన జరిగింది. ఆయన మంచి సిల్కుబట్టలు వేసుకొని జైలులో పరిస్థితులు చూడడానికి వెళ్ళినప్పుడు ఒక నేరస్థుడు అక్కడ ఉండి చేత్త చెదారము ఎత్తి ఆనామీద విసిరికొట్టాడు. ఆయన Silk బట్టలు అంతా పెడిపోయినాయి.

అక్కడ ఉండే Jail staff ఆ prisonerను పట్టుకొని బాగా కొట్టారు. ఆయన ఆ దుస్తులు విడిచి వేరేబట్టలు కట్టుకొని యింటికి వెళ్ళిపోయేటప్పుడు ఆలోచన చేశాడు. ఎందుకు యిలా జరిగింది. ఆ prisoner ఎందుకు వీ మీద మట్టివేశాడుఅని చాల దీర్ఘంగా ఆలోచనచేసి ఈ characterను ఎలా reform చేయాలి అని reformation treatmentకు ముందు అడుగువేసి reform చేయడానికి పూనుకున్నాడు. 'Modern prisons of India'లో తనసలహాలు యిచ్చాడు. Superintendent అంటే అతను తప్పుచేసినప్పుడు కోపపడడంకాదు. అతని చిత్త ప్రవృత్తిలో మార్పు తేసుకు రావడానికి ప్రయత్నం చేయాలి. అతను సక్రమమైన superintendent అని చెబుతున్నాను. అలాంటి superintendents మనకు లేరు. 48 సంవత్సరాల తరువాత కూడ ఆ రకమైన superintendent దొరకలేదు. అంటే-మనం ఏదో పుస్తకాలలో వ్రాసుకుంటే సరిపోదు. వా స్తవంగా ఏమి జరుగుతున్నదో దీర్ఘంగా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయమున్నది. Properly paid and selected staff వుండాలి. క్రిమినల్స్‌తో డీల్ చేసే స్టాఫ్ ఏ విధంగా వుండాలో ఆలోచించాలి. వారికి జీతభత్యాలు ఏ విధంగా వుండాలో ఆలోచించాలి. అంటేగాక, ఆంధ్రతెలంగాణా ప్రాంతాలలోని వార్డెన్సు యిరువు జీతభత్యాలలో చాలా వ్యత్యాసమున్నది. ఉదాహరణకు ఆంధ్రలోని వార్డెన్‌కు తెలంగాణాలోని గ్రేడుపవ్, గ్రేడ్‌టు జవాన్లలో ఎంత వ్యత్యాసమున్నదో చూడండి. అక్కడ గ్రేడు II వార్డెన్‌కు 80-1-60 యిస్తుండేవారు. 1961 స్కేలు ప్రకారం 62-80 రూపాయలు యిస్తున్నారు. ఇక్కడగ్రేడు I; గ్రేడు II జవాన్లకు 80-1-45 యిస్తుండేవారు. 1961 స్కేలు ప్రకారం 55-1-60-270 యిస్తున్నారు. ఈవ్యత్యా సం ఎందువలన వచ్చింది, 1956లో Pay Committee నిఫార్సుల మేరకు యీ వ్యత్యాసాన్ని సరిదిద్ది, రెట్రాస్‌పెక్ట్‌వ్ ఎఫెక్టులో యివ్వవలసిందిగా కోరుతున్నాము. ఆదే విధంగా డఫేదార్ల విషయంలోకూడ కొంత అవామలీ వుంది. దీనిని కూడ పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. తరువాత, యీ మినియల్ స్టాఫ్, జవాన్లు, వాచర్సు మొదలైన వారెవరు వుంటారో వారు డ్యూటీలో వున్నప్పుడు ఆ రోజున అక్కడనే ప్రిజనర్స్‌తోపాటు భోజనంచేసే ఏర్పాటు చేయడం చాలా అవసరం. వంబాద్రిపాద్ ప్రభుత్వం కేరళలో యీ విధానాన్ని అమలు జరిపినది. దానివలన అక్కడ నక్సలిజాలు కలిగాయి కాబట్టి ఇక్కడ మనంకూడ దానిని అమలు జరపడం మంచిదని సూచిస్తున్నాను. లేకపోతే వారే ప్రిజనర్స్‌కు వండే దానిలో నుండి దొంగిలించడానికి ప్రయత్నిస్తారు, కారణం వారి జీతాలు చాలా తక్కువ. భార్య, పిల్లలు పెద్ద సంసారాలు వారిపై ఆధారపడివుంటాయి. గనుక వారు ఆ పని చేయకతప్పదు. కాబట్టి వారు డ్యూటీలో వున్నరోజున ప్రిజనర్స్‌తో

కాటుగా వారికికూడ ఆక్కడనే భోజన వసతి కలుగజేయవలసినదిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత, జైల్సులో ప్రాపర్ క్లాసిఫికేషన్ వుండాలి. హోబిట్యువల్స్‌నుండి కొత్తగా వచ్చినవారిని వేరుచేయాలి. వారి వారి అభిప్రాయాలు exchange చేసుకునే అవకాశం వుంటుంది. తత్ఫలితంగా కొత్తగావచ్చినవారితోకూడా మార్పువచ్చి hard criminalsగా తయారయ్యే ప్రమాదమున్నది. కనుక వీరిని హోబిట్యువల్స్ నుండి వేరుచేయాలి. అంతేగాక మరిట్రీట్ మెంట్‌లోకూడ ప్రత్యేక శ్రద్ధవహించాలి. వయస్సునుబట్టి విడివిడిగా ఏర్పాటుచేసి యీ ట్రీట్ మెంటు నాగిస్తే చాలా బాగుంటుంది. నేరస్థుడి ప్రవృత్తిలో మార్పువచ్చే విధంగా అతనికి నచ్చచెప్పాలి. అతను బయటికి వెళ్ళినతరువాత నత్ప్రవర్తనతో జీవించే చానిగా తయారుచేయాలి. అందుకు అవసరమైన విలువలను అతనికి తెలియజెప్పాలి. తను నేరస్థుడు, ఇంక తను జీవితాంతం సంఘంలో నేరస్థుడిగానే వుంటాననే అభిప్రాయం పోగొట్టాలి. ఈనుగూడా జైలునుండి బయటకు వెళ్ళిన తరువాత మనిషిగా ప్రతకగలననే ధైర్యాన్నియిచ్చే విద్యను అతనికి యివ్వాలి. అందుకుగాను దేశంలోని పెద్ద పెద్ద వారిచేత వారికి వుపన్యాసాలు యిప్పించాలి. ఇదే సందర్భంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా శాసనసభ్యులుగాని, ధైర్య విషయాలలో ధ్రర్ధ గలిగిన వారెవరైనావుంటే వారు ఆక్కడకువెళ్ళి పరిస్థితులను తెలుసుకోవడానికి అవకాశం కల్పించాలి. నేరస్థుడ్ని అతనంతట అతడ్ని పదిలేస్తే అతనిలో ఏమీ మార్పురాదు. తోటిమనిషి వెళ్ళి చెప్పినప్పుడు అతనిలో కొంత మంచి మార్పు రావడానికి అవకాశం వుంటుంది, కనుక పెద్ద పెద్ద వారిచేత వుపన్యాసాలు, మోరల్ యిన్‌స్ట్రక్షన్స్ యిప్పించ వలసిందిగా సూచిస్తున్నాను. కొంతమంది టీచర్సును ఏర్పాటుచేసి ABCDలో, సంతకం చేయడంవంటి వారికి నేర్పడంవలన లాభంలేదని, యీ విధానం ప్రకారం చేయవలయునని మరొకసారి తెలియజేస్తున్నాను.

ఇంక ప్రిజనర్స్‌కుయిచ్చే వేతన్ విషయమున్నది. మదరాష్ట్రంలో కంటే యితర రాష్ట్రాలలో ఎక్కువగా యిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో యిస్తున్నంత అయినా మనరాష్ట్రంలో యివ్వడానికి ప్రయత్నించాలి. ప్రిజనర్స్‌కు బయటభార్యా, పిల్లలు వుంటారు. ఆదీగాక, భారతదేశంలో నూటికి 80 మందికైనా ఆర్థికంగా వెనక బడడంచేతనే యీ విధమైన నేరాలు చేయడానికి వారు వూనుకుంటున్నారు. అందువలన వారికి వేతన్ పెంచుచేయడం, ధైర్యలోవున్నంతకాలం వారికి వృత్తి విద్యలు నేర్పడం అవసరం బయటకువెళ్ళిన తరువాత వారు ఆ వృత్తి ద్వారా

జీవనోపాధి కల్పించుకొనటానికి అవకాశముంటుంది. లేకపోతే బయటకువెళ్ళిన తరువాత అతను యిదే విధానాన్ని సాధనంగా చేసుకొనడం తిరిగి జైళ్ళకు రావడం జరుగుతుంది. కమక ఈ అడ్వయిజరీ బోర్డులు ఆ పనులు చేయడానికి వీను కొనాలి. మంత్రిగారి దృష్టికి ఒక కేసు తీసుకువస్తే వారు వెను వెంటనే చర్యతీసుకున్నారు. అందుకువారికి ధన్యవాదాలు. వారిదృష్టికి తీసుకువచ్చిన దానినిగూర్చి చర్యతీసుకుంటేనే చాలదు. జనరల్‌గా యీ విషయాలలో ఎంక్వయిరీ జరిపాలి. అందుకు తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంక ప్రిమెచ్యూర్ రిలీజెస్ విషయమున్నది. దీనికి సంబంధించి రూల్సు కొంతవరకు సవరించాలి. ప్రస్తుతం ఇవేమీ వారికి వుపయోగకరంగాలేవు. ఒకని యొక్క టర్మ్‌ఆఫ్ ఇంప్రిజన్‌మెంట్ సగం గడిచిన తరువాత అతనికా అవకాశం యివ్వడానికి ప్రయత్నించాలి. అడ్వయిజరీబోర్డు రికమెండ్‌చేసిన ఎంతోకాలానికి గాని వారిని రికమెండ్ చేయమన్నారు. అలాగే హైకోర్టులో దీర్ఘకాలంగా పడి వుండే కేసులు ఎన్నోవుంటాయి. దీనివలన వారికి ఎన్నో కష్ట, నష్టాలు వుంటాయి. ఇంటివద్ద వారికి కుటుంబాలు వుంటాయి. వారుపనులన్నీ దీనివలన చెడిపోతున్నాయి. శాబట్టి శ్వరగా ఆ వ్యవహారాలన్నీ పరిష్కారం అయ్యేవిధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

ఇంక సబ్—జైల్స్ విషయమున్నది. ఇందులో పోలీస్ వారు తమ్మిని బ్రహ్మాని బ్రహ్మాని తమ్మిని చేయగలరు. కమక సబ్‌జైల్స్‌లో పోలీసు influence లేకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే జైల్సులో మేన్‌పవర్ చాలా ఎక్కువగావున్నది. కార్‌పెట్స్ మొదలైన పరిశ్రమలు వున్నాయి. కాని, అందులో మన పెట్టుబడికే నష్టం వస్తున్నట్లుగా చూపుతున్నారు ఎందువలన యిలా జరుగుతున్నదో నాకు అర్థం కావడంలేదు.

(Mr. Speaker in the Chair)

సక్రమంగా చేసివట్లయితే యిందులో మనకు వారితో లాభం వస్తుంది. కాని అవిచాలేవి మంత్రిగారు తమ noteలో యివ్వలేదు. ఆ వివరాలలోనికివెళ్ళి ఎందువలన నష్టంవస్తున్నదో పరిశీలించి, వాటిని తగుచర్యలు తీసుకొనవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంక రోజురోజుకు అనేకచట్టాలు పెరిగిపోతున్నాయి. వీటన్నింటిని కోడిఫై చేయవలసిన అవసరం వున్నది. ప్రతివారికి యీ చట్టాలు అర్థంచేసుకొనడానికి అందుబాటులో వుంచాలి. మనమొకలా కమిషన్‌ను వేశాము చేసుకున్నాం. 61 లో

వారు వర్ధమానస్థితికి యింతవరకు రిపోర్టు సమర్పించలేదు. అందువలన ప్రొసీజర్ యింకా కంబర్సమ్‌గానే నడుస్తున్నది. 'లా' ను సామాన్య మానవుడి అందు బాటులో వుండేందుకు ప్రయత్నించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. వ్యాయాన్ని కోర్టులో కొనుక్కొంటున్నాము. ఒరిజినల్ సైడున కోర్టు ఫీజు నూటికి పన్నెండు రూపాయిలు వుండేది. తక్కినవాటికి పదకొండున్నర వుండి. స్మాల్ కాజెస్ అయితే నూటికి ఎనిమిది, వీడున్నర రూపాయలు వుంది. ఇది న్యాయాన్ని కొనుక్కోడం కాదా అని అడుగుతున్నాను. ఇది ధనికులకే ఉపకరిస్తుంది. చట్టాలు, కోర్టులు కూడ ధనికులకే ఉపకరిస్తాయని చెప్పకతప్పదు. అన్యాయం జరిగితే అడ్వొకేటుదగ్గరకు వెళ్ళాలి, డబ్బు యిచ్చుకోవాలి, కోర్టు ఫీజు యిచ్చుకోవాలి. మరి పేద వారి ఆర్థికస్థితి బాగాలేదు. పేదవారికి కోర్టుఫీజు తగ్గిస్తూ, ఫ్రీ లీగల్ ఎయిడ్ యివ్వాలి. ఇది చాల అవసరం. న్యాయం జరగాలన్నప్పుడు ప్రతిఒక్కరికీ న్యాయం జరగాలి. పేదవారి తరపున అడ్వొకేట్సుకు ప్రభుత్వమే డబ్బిచ్చే ఏర్పాటు చేయాలి. పేదవారికి సక్రమంగా న్యాయం కలగాలంటే ఫ్రీ లీగల్ ఎయిడ్ తప్పకుండా వుండాలి. కేరళలో మాత్రప్రాయంగా అంగీకరించారు. మనంకూడ అంగీకరిస్తూ యింకా కొంతముందుకు తీసుకుపోతే న్యాయం జరుగుతుంది. ఓవర్ క్రౌడింగ్ ఆఫ్ ది బార్ వుంది. లాయర్లు విపరీతంగా పెరిగిపోతున్నారు. సంఘంలో ఇదివరకు అడ్వొకేట్సుకు వుండే గౌరవం, జాతీయోద్యమంలో వారు నిర్వహించిన పాత్ర ఒకసారి సింహావలోకనం చేసుకుంటే వారికిగల గౌరవం రోజురోజుకు తగ్గిపోతున్న దనిపిస్తున్నది. అడ్వొకేట్సు ఎక్కువగా పెరుగుతున్నారు కాబట్టి వారికి డివిజన్ ఆఫ్ పవర్స్ చేయాలి. ప్రభాళంగారి మంత్రివర్గంలో ఆఫీసరులకు ముఖ్యంగా పబ్లిసిస్టీరులకు ప్రజంటుచేసే డాక్యుమెంట్స్ అడ్వొకేటుల చేతిలోకుండా పోవాలిఅని — అట్లా వారికి కొంత లివిగు కల్పించాలని ఉద్దేశించారు. ఇది కేవలం అడ్వొకేటులకు వృత్తులు కలిగించడానికే కాదు. డాక్యుమెంట్స్ పెన్సిల్ హాండ్స్ గుండా పోవడం లేదు కాబట్టి లిటిగేషనుకు ఎక్కువగా దారితీస్తోంది. హైకోర్టుకు పోయి కొన్ని వేల రూపాయలు ఖర్చుచేయడంకంటె పబ్లిసిస్టీరు ఆఫీసులోనే లాయరుద్వారా డాక్యుమెంట్స్ ప్రజంటు చేసినట్లయితే వృథాప్రయాస, అనవసరపు ఖర్చు తగ్గించవచ్చు. అడ్వొకేట్సుకు లివింగుకూడ కలుగుతుంది. అనవసరమైన లిటిగేషనుకూడ వుండదని మనవిచేస్తున్నాను. ఫ్రీ అప్పియరెన్స్ బిఫోర్ ట్రిబ్యునల్స్ విషయంలో అబ్జక్షన్ అనేది వుంది. ఇప్పుడు కొన్ని అబ్జక్షన్సు వున్నాయి. ప్రభుత్వం ఆలోచనచేసి వసతులు కలిగించాలని మనవిచేస్తున్నాను. ఫ్రీ లీగల్ ఎయిడ్ యిస్తే కొంతమందిని ఆవిధంగా సర్దుబాటు చేయవచ్చు రెవెన్యూ లాస్, రెంట్ కంట్రోల్ ఆక్టు వున్నాయి. ఏవిషయంలోనైనా నానరే రెవిన్యూ కోర్టులకు మాత్రం హాకుడ్ డిసైడ్ చేసే అధికారం యివ్వవద్దని మనవిచేస్తున్నాను. జుడిషియరీ అధికారాలు ఎక్జిక్యూటివ్ తీసుకునే

Supreme Court - the Advocate-General, Chief Secretary and Home Secretary and everybody concerned were present. The only condition accepted was that before we sell or do anything, the Secretary of the Department must be in the know of the things.

శ్రీ పి. నుబ్బయ్య: ఈవిషయమై కొంత ఆధారంగానే మాట్లాడుతున్నాను. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పారు అనుకోండి. సీతారాంబాగ్ కేసు కూడా similar case. అందులో రాశీపడలేదు. ఇళ్ళస్థల trust కు సంబంధించినంత వరకు ఎందుకు రాశీ పడవలసివచ్చిందో నాకు అర్థం కావడంలేదు. ఈ విషయాలు స్పష్టమంగా అందరికి తెలియచేయాలి. ఇది important case. పేపర్సులో కూడా రిపోర్టు అయినది, Contradiction కూడా రాలేదు. కాబట్టి ఏమనుకోవాలి? తీర్పుంగా ఆలోచనచేసి వివరాలుంటే మనవిచేయాలని కోరుతున్నాను. అందువల్లనే శాఖోలు States Reorganization Commission వారు ఒకటి చెప్పారు. జడ్జీలను ఒకచోటనుంచి మరొకచోటకు మారుస్తుండాలని ఒక రాష్ట్రంలోనే దీర్ఘకాలం వుంటే అపోహలు, అనుమానాలు కలుగుతాయని అన్నారు. డెమాక్రసీ పటిష్టంగా వుండాలంటే judiciary లోనికి executive ను invoke చేయకూడదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

న్యాయశాఖ మంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు): అధ్యక్షా, ఈ రెండు శీర్షికలమీద పదముగ్గురు గౌరవసభ్యులు ఉపన్యాసాలు ఇచ్చారు. చాలా ఉపయుక్తమైన సూచనలుకూడా కొన్ని వచ్చినాయి. వాటినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించదలచుకున్నామని మనవిచేస్తున్నాను. నేను మొట్టమొదట వ్యాయపరిపాలనకు సంబంధించివచ్చిన సూచనలను గురించి మనవిచేస్తాను. మొదట వెంకటేశ్వరరావుగారు ప్రోసెస్ సర్వర్లను గురించి చాలా గట్టిగా విపులంగా చెప్పినారు. అధ్యక్షా, తెలంగాణాలోని ప్రోసెస్ సర్వర్ల conditions వేరూత్రం బాగాలేవని, వాటిని ఆంధ్రలోని ప్రోసెస్ సర్వర్ల స్థాయికి తేవాలని ఎన్నిసార్లో యీ సానన సభలో ఉపన్యసించడం జరిగింది. నేనుకూడా అదే ఉద్దేశంతో ఉన్నాను. కాని వెంకటేశ్వరరావుగారు ఒకమాట చెలివిచ్చారు. ఇది అంతా మారిస్తే financial implications will not be more than Rs. 10,000/- అన్నారు. పదివేల రూపాయలతోనే ఈ మార్పువస్తే ఈ క్షణంలోనే ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను. Financial implications పూర్తిగా work out చేయడం జరిగింది. 12½ వేలు రూపాయిలు దానికి అవుతుందని work out చేశాము. ఈ డబ్బు కావాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నాము. ఈనాటి అత్యవసర పరిస్థితులవల్లనైతేనేమి general గా వున్న financial stringency వల్లనైతేనేమి ఈ డబ్బు ఇప్పుడే

provide చేయలేకపోయినందుకు నాకు చాలా విచారంగా ఉంది. నేను తెలంగాణాలో ఎక్కడకు పర్యటనకు వెళ్ళినా ప్రోసెస్ సర్వర్లు, వారి ప్రతినిధులు వచ్చి నాకు represent చేస్తూనే ఉన్నారు. నాకుకూడా కాధగానే ఉంది. పైసామ్చు లేదని తెలిసే బహుశా వారికి అర్థంకాదు, వచ్చదు. అయినా అంతకంటే నేను చెప్పగలిగింది లేదు. వీలైనంత త్వరలో దానిని తప్పకుండా చేయాలనే ఉద్దేశం ఉన్నది. నాకు సంపూర్ణమైన సానుభూతి ఉన్నది. దానికి సంబంధించిన వివరాలు ఈ సభా ముఖంగా ఎన్నోసార్లు చెప్పాను. దీనిని గురించి ఎక్కువ చర్చించే అవసరంలేదు. Financial stringency ఉన్నంతకాలం బహుశా చేయలేమేమోకాని వీలైనంత త్వరలో కొద్దిగా ఊపిరిల్లిన తరువాత తప్పకుండా చేయడానికి వీలు అవుతుందని మనవి చేస్తున్నాను. ప్రత్యేకమైన ప్రయత్నం నేను వ్యక్తిగతంగాకూడా చేస్తానని సభ్యులకు వినయపూర్వకంగా తెబుతున్నాను. 'Prosecuting Officers in Telangana and Andhra being integrated' - అనే దానిని గురించి పరిశీలన జరుగుతోంది. త్వరలోనేనిర్ణయాలు తీసుకోబడతాయని మనవి చేస్తున్నాను. శాపీయిస్టులను గురించి వారు సెలవిచ్చారు. అంత సులభంగాలేదు పరిస్థితి. దాని వివరాలు తెప్పించి చూను. నిన్న నాకు అందలేదు. వివరాలు వచ్చిన తరువాత మిత్రులందరితో చర్చించి హైకోర్టువారితో సంప్రదించి దానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఒక ముఖ్యమైన విషయం తెప్పారు, హైకోర్టులోని లోయర్ డివిజన్, అప్పర్ డివిజన్ ప్రమోషన్లు అన్నీ న్యాయసమ్మతంగా జరగడం లేదు. కాబట్టి ఏమైనా చేయవలసిందని గవర్నరుగారి ద్వారానైనా రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చేయించవలసిందని వారు తెప్పారు. కేవలం జుడీషియల్ ఆఫీసర్లు గురించే కాకుండా ఏ కోర్టులో పనిచేసే staff గురించి అయినా సర్వవ్యవహారాలలోను హైకోర్టుదే ఆజమాయిషీ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఇటువంటి వ్యవహారాలలో వివిధమైన తోర్యం ఉండకూడదని, ఉండదని అటార్నీ జనరల్ గారు ఇదివరకే అధికారికంగా తెప్పడం జరిగింది. వారు తెప్పిన మాటను కాదనడానికిలేదు. ఈ పరిస్థితులలో గవర్నరుగారిద్వారానీ, మరొకరిద్వారానైనా హైకోర్టుకు నచ్చచెప్పడం కాని, మీరు చేస్తున్నది సక్రమంగాలేదని మాచించడం కాని సరియైన పద్ధతికాదు. అదే interference అవుతుంది. గౌరవసభ్యులే తిరిగి మీరు administration of justice లో interfere అవుతున్నారని అనడానికి వీలుంటుంది. హైకోర్టువారు resent చేస్తారు, సరియైన పద్ధతికాదు. Constitutional గా సాధ్యంకాదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు హైకోర్టువారి efficiency లోను, good sense లోను, justness లోను సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది. వెంకటేశ్వరరావుగారు తెప్పినట్లు, అన్యాయాలు జరుగుతున్నాయనికూడా చేసు

అంగీకరించలేకున్నాను. వారు బ్యాయసమ్మతంగానే చేస్తున్నారనే presumption confidence ప్రభుత్వానికి ఉన్నదని మనవిచేస్తున్నాను. వారు మరొక interesting point చెప్పారు. సివిల్ లిటిగేషన్‌క్రింద డబ్బు ఎక్కువ వస్తోందికదా, క్రిమినల్ కోర్టులను నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతకదా, అక్కడనుంచి వచ్చే డబ్బు ఇక్కడ ఎందుకు ఖర్చుచేస్తారు, ఆక్కడ ఏమైనా మిగిలితే వేదవారికి litigation కొరకు ఇవ్వకూడదా అని చాలా simple గా చెప్పారు. State craft లో అది పాధ్యపడదని మనవిచేస్తున్నాను. డిపార్టుమెంటులు ఎన్నో ఉన్నాయి. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఉన్నదంటే 22–23 కోట్లవరకు ఖర్చు చేస్తున్నాము. Earning departments వున్నాయి; కేవలం spending departments వున్నాయి, earning departments అన్నీ మిగిలిన డిపార్టుమెంటులన్నీ మాము చెప్పినట్లు చేయాలంటే మిగిలినది మాత్రం మా బాధ్యత కాదా? ఎక్కడ ఆదాయంవచ్చినా అంతా ఒక hotchpot లోనికితెచ్చి చేయవలసిందే కాని చేసినది చేరుగా చూడడంకాని watertight compartments గా భావించడం కాని వీలులేదని మనవి చేస్తున్నాను. Administration of justice is a responsibility of the State. That responsibility is being discharged by the State. కేవు నష్టం వచ్చినా అది చేయవలసే ఉంటుంది. ఏవో 10 లక్షలు వస్తున్నాయని చెబుతున్నారు. కోర్టు ఫీజు ఒకవేళ తగ్గించారంటే నష్టం రావచ్చును. అప్పుడు మరొక view తీసుకోవడానికి లేదు. నష్టమైనా లాభమైనా ప్రభుత్వబాధ్యత అయినపుడు ఆదాయ వ్యయాలతో సంబంధం లేకుండా బాధ్యతను చెరవేర్చవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. ఆయన చేసిన సూచన అంగీకరించలేకపోయినందుకు విచారిస్తున్నాను. తరువాత పున్నయ్యగారు మాట్లాడారు. వారు ఉట్టాటించిన ఒక పాయింటు తరువాత నళ్ళులుకూడా చెప్పివున్నారు. సివిల్ కోర్టులకు tenancy jurisdiction ఇవ్వవలసిందనే విషయం, దానినిగురించి చర్చలు అనేకసార్లు జరిగాయి. Bar association లోను ఇతర సందర్భాలలోకూడా చర్చలు జరుగుతూనే వచ్చాయి. కేవలం సూత్రప్రాయంగా చూస్తే కోర్టులకు ఉన్న jurisdiction తగ్గించకూడదు, ఏ right అనే వ్యవహారం ఉన్నప్పటికీ దానిని సివిలుకోర్టులకి తీసుకొనివెళ్లడం, వారికి power invest చేయడం సరియైన విషయం కాని ఇందులో కొన్ని experiences ఉన్నాయి. కొన్ని traditions ను develop చేస్తూ వచ్చినాము. ఇదివరకే మనవి చేసినాను. నాకు ఖచ్చితముగా అభిప్రాయమంటూ దీనిలో లేదు. సూత్రప్రాయముగా సివిలు కోర్టు జ్యూరిస్‌డిక్షన్ ఎప్పుడూ తగ్గించకూడదు; వీలయినంతవరకు దానిని respect చేయాలనే విషయంలో వీకీభవిస్తున్నాను. కాని కొనెన్సీ గురించి ఒకవిషయం మనవి చేయదలచుకున్నాను. కొనెన్సీ తెలంగాణాలో అయితే – ఆంధ్రలోకూడా ఆంతే

అనుకుంటాను - It is an off-shoot of Revenue Law. రెవిన్యూ లా కి అనుసంగికముగా ఉన్న వ్యవహారం కనుక రెవిన్యూవారికి దానికి సంబంధించిన పవర్సు ఇవ్వడం జరిగింది. దానివల్ల తెలంగాణాలో జాప్యంగాని, అన్యాయంగాని జరిగినట్లు మెమొరాండమ్ ఆఫ్ట్రను పరిశీలించిచూస్తే ఏమీ తోచడంలేదు. అయినా దీనిని watch చేస్తూనే ఉన్నాం. ఒకవేళ జాప్యం ఎక్కువగా ఉండి అన్యాయం జరుగుతూ ఉంటే, లేకపోతే దానివల్ల ఏవో దుష్పరిణామాలు వస్తున్నాయని ప్రభుత్వం ఆ నిష్కర్షకు వస్తే ఎప్పుడయినా మార్చుకోవచ్చు. నేను దానిని జాగ్రత్తగా పరిశీలన చేశాను. దానివల్ల దుష్పరిణామాలు కలిగాయని నేను కన్విన్సు కాలేదు. బార్ అసోసియేషన్ వారికి కూడా చెప్పాను. మిత్రులందరికీ చెప్పాను. "ఇటువంటి cases ఎక్కడెక్కడైతే ఉన్నాయో మీరు స్టడీ చేయండి, మీరు నన్ను కన్విన్సు చేస్తే ప్రభుత్వాన్ని కన్విన్సుచేస్తే తప్పక చర్య పుచ్చుకొని మరల ఆ జ్యూరిస్డిక్షన్ వారికే అప్పచెప్పడానికి వీలవుతుంది అని వారికి చెప్పాను. ఇదే సందర్భంలో 165వ సెక్షను R.D.O. లను empower చేయడానికి జరిగిందని చెప్పారు. అది నిజమే. 1961 వ సంవత్సరంలో ఒక జి.ఓ. పాసయినది. దానిప్రకారం R.D.Oలను First Class Magistrates గా పరిగణించడం, ఆ పవర్సు యివ్వడం జరిగింది. కాని ఒకమాట మనవి చేస్తున్నాను. ఈ ప్రొపోజలుతో హైకోర్టు సంపూర్ణముగా వీక్షణవించినది. హైకోర్టు పరీక్షాపంతో చేసినందుకు, బాగా ఆలోచించి చేసినామని చెప్పడానికి ఆధారం దొరికింది. హైకోర్టు అభ్యంతరం లేనప్పుడు బారు మెంబర్లంగా పరిశీలించి చేయండి, అభ్యంతరం లేదని చెప్పినప్పుడు నిజంగా అంతగా విమర్శించడానికి ఎట్లా ఆస్కారం ఉంటుందో చెప్పడానికి వీలులేదు. నేను ఆలోచించినంతవరకు అక్కడ ఏమీ defect కానరాలేదు. ఒక 15-16 మాసాలు మాత్రమే జరిగింది. We will watch it for some more time. దానివల్ల అవ్యాయం జరిగితే, జాప్యం జరిగితే, అసౌకర్యం జరిగితే మార్చడానికి అవకాశం ఉంటుంది. కొద్ది సమయంలో ఆ నిష్కర్షకు రావడానికి అవకాశంలేదు అని మనవి చేస్తున్నాను. Legal assistance to the poor గురించి చాలమంది మిత్రులు మాట్లాడినారు. బహుళా ఇది అందరూ గట్టిగాచెప్పిన సమస్య. దీనినిగురించి నేనుకూడా personalగా. చాల interestedగా ఉన్నానని మనవి చేస్తున్నాను. దురదృష్టవశాత్తు legal assistance to the poor గురించి యింతవరకు యావత్ భారతదేశంలో ఏ స్టేటు ప్రభుత్వముకాని, బార్ అసోసియేషన్ గాని, ఏ హైకోర్టయినాగాని ఒక పథకం అంటూ రూపొందించలేదు. ఆలిండియా లా కాన్ఫరెన్సులో ఒక సెమినార్ పెట్టారు. ఆలోచించవలసినదని చెప్పారు. ఆలోచించినప్పుడు అక్కడకూడా పరీక్షావం రాక, చివరకు "స్టేటు గవర్నమెంట్సు ఆలోచించండి. Please wait. The All India Bar Association

is going to give a blue print." అన్నారు. ఇప్పటికీ నేను wait చేస్తున్నాను. అది ఇంకా రాలేదు. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు blue print వచ్చిందో లేదో కను క్కొనడానికి పిద్దంగా ఉన్నాను. దానిగురించి సామధాని, interest ఉంది. ప్రతి కలెక్టరుకి వెయ్యో, రెండు వేలో రూపాయలు యిచ్చి, వీరవారికి యివ్వడానికి వీలయితే యివ్వండి అని చెప్పడం జరిగింది. కాని అది ఒక పెద్ద relief అని నేను క్లెయిము చేయడంలేదు. ఇవ్వడానికి మనదగ్గర యిబ్బుకూడా లేవు. కలెక్టర్లు వేయి రూపాయలతో ఎందరికి సహాయం చేయగలుతారు? అది అంత సంతృప్తి కరంగా లేదని తెలుసును. కాని మనముందు uniform pattern లేనప్పుడు అలిండియా ఖార్ అసోసియేషన్‌వారు అధికారికంగా యీ విషయాన్ని చేపట్టి నప్పుడు మళ్ళీ మనం ప్రొత్తగాచూస్తే బాగుండదు. దానికొరకు wait చేస్తున్నా మని మాత్రం మనవిచేస్తున్నాను. ఆ పథకం వచ్చినకుదుపాత ఆర్థిక స్థోమతనుబట్టి తప్పకుండా ఆది అమలులోకి తెస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: బొంబాయి హైకోర్టు జడ్జెస్ నిర్ణయంచేసి తగినటువంటి సూత్రాలు వీర్వరచారు అమలు జరపడానికి. చాలావు పది మాసా లయినది.

శ్రీ పి. వి. నరసింహారావు: ఎక్కడెక్కడ ఏమేమి ఉందో రివ్యూ చేసి నాము. అప్టెక్ భగవతిగారు కమిటీలో ఉండిరి. బొంబాయి హైకోర్టులో ఉండేవారు ఇప్పుడు సుప్రీంకోర్టులో ఉన్నారు. "ఏమేమో ఎవరికి తోచినట్లు వారుచేశారు, ఇప్పుడు final blue print మేము యివ్వలోతున్నాము, అలిండియా ఖార్ అసోసి యేషన్ వారు ఇస్తున్నారు" అని ఖచ్చితముగా చెప్పడం జరిగింది. అందుకని చేసే స్వతంత్రముగా ఆలోచించడం అనేది జరగలేదు. చీఫ్ జస్టిస్‌గారితో సంప్రదించి వీరయినా చేసేవారమేమో, వారు పెర్సనల్‌గా చాల interest ఉందని మనవి చేస్తున్నాను. శ్రీ గోవిడి గంగారెడ్డిగారు జైలంలో మునసబుకోర్టు బిల్డింగు లేద న్నారు. మన రాష్ట్రంలో చాలచోట్ల జిల్లాకోర్టులకు బిల్డింగులేదు. మునసబుకోర్టుకి బిల్డింగులేని ఘటనలు చాల ఉన్నవి. పాయగా జాగీరు ఇలాకాలలో ఏమాత్రం భవ నాలులేవు. అక్కడక్కడ చావరకు భవనాలులేవు. ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. రిపేర్లుకి వరమైన ద్రవ్యంలేని పరిస్థితిఉంది. మన బిల్డింగు ప్రోగ్రాము చాల అసంతృప్తిగాఉంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో 76 లక్షల రూపాయలు అడిగితే 26 లక్షలు మాత్రమే యిచ్చారు. దానిలో 18-20 లక్షలు సిటీసివిలుకోర్టు బిల్డింగుకి మాత్రం ఖర్చుపెట్టాలనే నిర్ణయం జరిగింది. శ్రీ చామోదర రెడ్డిగారు గట్టిగా చెప్పినారు, సిటీసివిలుకోర్టు, సిటీక్రిమినలుకోర్టు రెంటనే కట్టాలని. 20 లక్షలు

సిటీసివిలుకోర్టుకి, సిటీక్రిమినల్ కోర్టుకి కేటాయించడం జరిగింది. అక్కడవచ్చిన యిబ్బంది ఏమంటే, హైదరాబాదు నగరంలో సరియైన సైటు దొరకడంలేదు. కనీసం అయిదారు ఎకరాలయినా మాకుకావాలి. గవర్నమెంటుకి సంబంధించిన భూమి ఎక్కడాలేదు. రెండు మూడువోట్ల ఉందని ఆశలుపడి పోవడం, చూడడం, బాగానచ్చడం, ఇంకో డిపార్ట్‌మెంటుకి ఇంతకన్న ముందు మాకు కావాలనడం, పరే మరొకటి ఇద్దామని చారికివ్వడం యీ విధముగా జరుగుతున్నది. ఈ కొన్ని రోజులుగా వెంటబడ్డాము అని మనవి చేస్తున్నాను. హైదరాబాదులో ఎక్కడయినా సైటు చూపించవలసినదిగా హైదరాబాదు కలెక్టరుగారికి వ్రాసి determined effort చేస్తున్నాము. మాకు నమ్మకంఉంది. మూడవ పంచవర్ష ప్రణాళిక ముగిసే వరకు హైదరాబాదు కోర్టు బిల్డింగ్సు తప్పకుండా నిర్మాణం అవుతాయని మనవి చేస్తున్నాను. తరువాత (శ్రీ కె. వి. నారాయణరెడ్డిగారు మాట్లాడినారు. వారిఉప న్యాసాన్ని గురించి నేను చివరికి మనవి చేసుకుంటాను. His speech is a class by itself. I would like to take it at the end. (శ్రీ పి. డి. నాయుడుగారు Public prosecutors, judicial Second class magistrates వీరందరూకూడా ప్రభుత్వంచ్యారా నియమించ బడుతున్నారని చెప్పారు. అది పరియైనదికాదు. జడీషియరీకి సంబంధించిన ఏ ఆఫీసరునుకూడా ప్రభుత్వం నియమించడము లేదు. Public Prosecutors, Assistant Public prosecutors కి జడీషియరీకి అస్సలే సంబంధంలేదు. వారు కొంతవరకు Executiveలో ఒక భాగముగా ఉంటారు కనుక వారిని మాత్రం నియమించడం జరుగుతోంది. Pecuniary jurisdiction of the courts to be raised అనే ఒక సూచన చేశారు. కొంతవరకు అది సబబుగావుంది. దానిని గురించి High Court వారిని సంప్రతించవలసి ఉంది వానికి వారు అంగీకరించి నట్లయితే ఆలోచిస్తాము అని మనవి చేస్తున్నాను. Honorary Magistrates వల్ల, చాల ఉపయుక్తమైన కార్యక్రమము జరుగుతోంది. బాగా నడుస్తున్నవని వారు చెబుతూవుంటే దానిని abolish చేయమనడము సబబు అనిపించడములేదు. ఆ సూచనతో పరీక్షించడము లేదని మనవిచేస్తున్నాను. District Judges యొక్క appointmentsలో కనీసము మూడవ భాగమయినా bar నుంచి recruit చేయాలని అన్నారు. ఇప్పుడు కొంతవరకు direct recruitment జరుగుతోంది అని నాకు తెలుసు. 1/3rd ఉన్నదో లేక 1/4th ఉన్నదో చెప్పలేను. దానిని ఖచ్చితముగా చెప్పడముకాని అంగీకరింప చేయడము కాని సాధ్యము కాదేమో! అది High court వారితో సంప్రతించవలసి వుంటుంది. ఆ ratio fix చేయడము అంత సబబుగా వుండదేమో అని మనవి చేస్తున్నాను. పరిస్థితులనుబట్టి open market నుంచి తీసుకోవలసివుంటే తీసుకోవచ్చు. Promotions చేసి తీసుకోవలసివుంటే అలా తీసుకోవచ్చు. రెండు రకాలు జరుగుతున్నదని అన్నారు. నా మో

దరశెడ్డిగారు City Civil Courts గురించి sec. 145 ని గురించి చెప్పారు. ఇది వరకే మనవిచేశాను. Reports of the Law Commission are not yet supplied అని విశ్వనాథంగారు చెప్పారు. తప్పకుండా supply చేద్దామని అనుకొన్నాము. ఇంతవరకు administrative departments లోనే examine చేయబడుతున్నవని నా నమ్మకము. Final గా ఇంతవరకు publish కాలేదు. Land code గాని Revenue code గాని ఆయా డిపార్టుమెంట్సులోనే పరిశీలనలో వుండడమువల్ల final గా publish కాలేదు. ఇది ఏమీ confidential కాదు. బయటకు రాలేదు. print కాలేదు. Publish అయిన తరువాత తప్పకుండా members కి ఇవ్వడము జరుగుతుంది అని మనవి చేస్తున్నాను. దాచి పెట్టవలసిన అవసరముకాని, ఉద్దేశము కాని లేదు. 'Powers of the courts are being curtailed and vested in the Executive' అని విశ్వనాథంగారు గట్టిగా చెప్పారు. గత ఐదైటు సమావేశములో దీనిని గురించి మనవిచేశాను. వీలయినంతవరకు దీనిని resist చేస్తామని చెప్పాను. వీలయినంతవరకు resist చేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. ప్రతిదానిలో resist చేయగలమా అని చెప్పే పరిస్థితిలేదు. వీలయినంతవరకు ప్రయత్నము చేస్తున్నాము అంతకన్న ఎక్కువగా చెప్పే పరిస్థితిలేదు. Law Department should be streng thened and given a higher status' అన్నాను. Law Department status గురించి నేను Law Minister గా వుంటూ చెప్పడము కొంత embarassing గా వుంటుందేమో కాని ఒక విషయము మనవి చేయదలచు కొన్నాను. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు Law Department గురించి యావత్తు భారతదేశములోను మంచి అభిప్రాయము వుందని వాకు ఢిల్లీలో తెలిసినది. All India Law Ministers' conference కి పోయినపుడు ఒక సందర్భములో అక్కడ చెప్పాను కాని "you are riding rough-shod" అనే comment యిక్కడ వున్నది.

Sri Tenneti Viswanatham: I cast no reflection upon the Law Department. I only said its status as a whole must be raised.

Sri P.V. Narasimharao: I wonder if Mr. Viswanatham has seen the report of his speech that has appeared in this morning papers.

Sri Tenneti Viswanatham: I am here; why should I see the report?

Sri P. V. Narasimharao : He will not only be here but everywhere all over the State. People will read the report of his speech as published in the papers; it gives a very wrong picture. I know what Mr. Viswanatham has said and I know he has made no disparaging remarks about the Law Department, but as it has been reported in the papers, I would like to say that the report gives a wrong impression of what he had to say or what he intended to say.

Sri E. Ayyapu Reddy : On a point of Order, Sir, the Minister himself is stating that there is a wrong report of the speech. I do not know what action he is taking as a Minster for Information on the press if there is wrong report of speeches of the members.

Mr. Speaker : It is for me to consider about it. When the proceedings of the House are not reported properly it is for the Speaker to take action against the press.

శ్రీ పి. వి. నరసింహారావు : ఎస్. ఆర్. దాట్లగారు మాట్లాడారు. Cases of corruption in Judicial Department should be brought under the purview of the Anti-corruption Bureauఅని అన్నారు. అదికూడ మావల్ల సాధ్యముకాదని మనవి చేస్తున్నాను. High Court ఒప్పుకొంటుందో ఏమో కాని మేమువారికి "మా దగ్గర Anti-corruption Bureau వుంది. ఆ Bureau వారి purview లోకి cases తీసుకోనిరండి" అని suggest చేస్తే అది ప్రభుత్వముయొక్క interference అవుతుంది. అట్లాచేయడము సాధ్యపడదు అని మనవి చేస్తున్నాను. 8 సంవత్సరాల తరువాత Judicial Officersని transfer చేయాలని చెప్పారు. అది కూడ హై-కోర్టుదే కాని మనకు సంబంధము లేదని మనవి చేస్తున్నాను. ఇక cut motionsలోని ముఖ్యమైన విషయాలను గురించి మనవి చేస్తాను. Introduction of mobile courts experimentalగా విజయవాడలో పెట్టాలని అనుకొన్నాము. కలెక్టరు, S. P. కొన్ని proposals పంపించారు, వానిని గురించి High Court తో సంప్రతిస్తున్నాము. వారి అభిప్రాయము అందిన తరువాత అమలుచేసే ప్రయత్నము చేస్తాము. దాని results చూచిన తరువాత ఇతరచోట్ల గురించి ఆలో

చించడము జరుగుతుంది. Court buildings at Karimnagar గురించి శాము చంద్రారెడ్డిగారు cut motion ఇచ్చారు. దీనిని గురించి 8 ఎకరాలు స్థలము ఇవ్వ డము, High Court వారు 2,82,000/– లు విలువచేసే plans పంపించడము జరి గింది. కాని మేము ఇదివరకు మనవిచేసినట్లు budget provision లేనందువల్ల ఈ సంవత్సరం take up చేయలేక పోయాము. వీలయితే 1963–64లో part (2) schemesగా తీసుకోవడానికి ప్రయత్నము మినిష్టరుగారు అంగీకరించారు. part (2) schemes పరిస్థితి in general ఏమి జరుగుతున్నదో ఇప్పుడే చెప్పలేను. If and when Part II schemes are taken up I shall try to see that these are included in Part II schemes. 'Resolution of Bar Federation of the West Godavari District' విషయంలో ఏమి అమలు చేశారని సర్వేశ్వరరావుగారు అడిగారు. దానిని గురించి ఇదివరకే ఒక ప్రశ్నకు సమాధానము చెప్పడం జరిగినది. 409 సెక్షను amend చేయడానికి ఇదివరకే పూనుకొన్నాము. Amendment తయారయినది ఇక్కడ అంగీకరించాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకుపంపాము. అది వచ్చిన తరువాత వారు raise చేసిన point కి ఆస్కారం వుండదు. Additional Sessions Judges direct గా appeals ఒక summer vacationలో చేశాకుండా అన్ని మాసాలలోకూడ తీసుకోనడానికి అవకాశం వుంటుంది. కాబట్టి దానికి తగిన remedy చేశాము అని మనవిచేస్తున్నాను. ప్రత్యేకముగా piece-meal measures అవసరములేదని అనుకొన్నాము. District Munsiff courts ను permanent చేయాలి అని వాదిలాల గోపాలకృష్ణయ్యగారిచ్చారనుకొంటాను. ఏ కోర్టు అయినా 8 సంవత్సరాలవరకు run అయి అక్కడ శాశ్వతమైన institute వుందని తెలిస్తేనే High Court వారు permanent చేయడానికి సూచిస్తారు. నర్సాపల్లిలో Court start అయి 8 సంవత్సరాలు కాలేదు. ఇప్పుడే permanent చేయవలసినదని చెప్పడముగాని, ఆలోచించడముగాని premature అవుతుంది. 8 సంవత్సరాల తరువాత ఆలోచించడం జరుగుతుంది. Jail గురించి generalగా కొంత కార్యక్రమము జరిగినదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. గత బడ్జెటు సెషను అయిన తరువాత శేషం 8 మాసాలు మాత్రమే ఈ పైలు పరిపాలన గురించి ఆలోచించడానికిగాని, కొన్ని చర్యలు తీసుకోడానికిగాని అవకాశము చిక్కినది తదుపరి emergency వచ్చింది. దానిలో ఇతర కార్యక్రమాలలో వుండ వలసి వచ్చింది. ఈ 8 మాసాలలో జరిగినది ఏదో ఈ పుస్తకములో చెప్పాము. అంతటితో Jail administration అంతా యతిశ్రీ అయిపోయినదనిగాని, last word has been said అని గాని మేము ఎక్కడా claim చేయలేదు. Iron vessels గురించి చాలమంది మిత్రులు మాట్లాడారు. "చేశాము" అని మంత్రిగారు అన్నారు.

నిన్నటివరకు iron vessels లోనే వంట వండుతున్నారు అని మాకు తెలిసినది" అని చెప్పారు. వంట ఇత్తడి పాత్రలలోనే జరుగుతోందని నేను ఎక్కడ చెప్పలేదు. 'Orders have been issued to change the utensils' అని అన్నాము. దానికి కావలసిన డబ్బు అదనంగా ఎంత వున్నదో అదికూడా ఇచ్చాము. కాని దానిలోవున్న ప్రాక్టికల్ డిఫికల్టీ ఏమిటంటే ఫ్రాస్ట్‌ప్లేట్ ఎంత దళసరిగావాలో అంత దళసరి ప్లేటు ఆంధ్రప్రదేశ్‌లో దొరకటంలేదు. దానికి యు. పి. లో ఇతర రాష్ట్రాలలో ఆర్డర్స్ ప్లేస్ చేయటం జరుగుతున్నది. బహుశా వాటిని చూడటానికి ఎవరైనా వెళ్ళవలసి వుంటుందేమో; కాంపిల్స్ తెప్పించవలసి వుంటుందేమో. అదంతా అయ్యేసరికి 2,3 మా సాలు కావచ్చు. దీనిని కూడా విమర్శిస్తే దానికి చేసేమీజవాబు చెప్పే పరిస్థితిలో లేను. గౌరవసభ్యులు చేసిన సూచనలు విన్నాము. వాటినిగురించి తీసుకోవలసిన చర్యలు పైనైనంతవరకూ తీసుకొన్నామని మనవిచేస్తున్నాను. ఇంకా తీసుకోనిని చర్యలు ఎన్నో వున్నాయి. తీసుకోవాలనివి చాలావున్నాయి. పైనాన్షియల్ ఇంప్లికేషన్స్‌తోకూడు కొన్నవి ఎన్నో వున్నాయి. అవన్నీ తీసుకొన్నామని నేను చెప్పటంలేదు. అవన్నీ తీసుకోవాలనుకొన్నామని మనవిచేస్తున్నాను. ఎప్పుడు సాధ్యమయితే అప్పుడు చేయటానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. నిన్న ఒక ప్రకటన చేశాను. ఆహార ప్రమాణాలు (ఫుడ్ స్కేల్స్) తెలంగాణాలో మెరుగ్గా వున్నాయి, ఆంధ్రలో బాగాలేవు. ఈ రెంటిని ఇంటిగ్రేట్ చేయాలనుకొన్నాము. మామ్మూలుగా ఇంటిగ్రేట్ అయ్యేవరకూ కొంతకాలము పడుతుంది. రెంటనే ఈ ఆహారం వారికికూడా ఇచ్చే పరిస్థితి కల్పించే విధంగా దీనిని ఎక్స్‌టెండ్ చేయాలనుకొని వున్నాము. దీనికి ఒక లక్షా 47 రూపాయలు కావలసి వస్తాయి. పైనాన్స్ మినిస్టర్ గారు చివరకు ఒప్పుకొన్నారు. నిజంగా అక్కడి వారికి తక్కువ ఇవ్వటం ఏమిటి, ఇక్కడి వారికి ఎక్కువ ఇవ్వటం ఏమిటి, అక్కడకూడా ఎక్కువ ఇవ్వవలసిందే అన్నారు కాని ఎమర్జన్సి వున్నంతవరకు మనం ఏమీ చేసే పరిస్థితిలోలేము. ఎప్పుడు ఎమర్జన్సి లిఫ్ట్ అవుతుందో అప్పుడే రెంటనే మళ్ళా పైల్ వచ్చే అవసరం లేకుండా, ప్రపోజల్స్ వచ్చే అవసరం లేకుండా, దానిమీద మీన మేషాలు లెక్కించే అవసరం లేకుండా రెంటనే చేయటానికి వారు అంగీకరించారు. ఇవాళ నేను ఇంకో ప్రకటన చేయబోతున్నాను. సాధారణంగా వుస్తకంలో వ్రాసిన తరువాత నిద్ర లేస్తున్నామనికాదు. రొటీన్‌లో పైల్స్ వస్తూవుంటాయి, వాటిమీద నిర్ణయాలు జరుగుతూ వుంటాయి, ఇవాళ నేను ఇంకో ముఖ్యమైన ప్రకటన చేయబోతున్నాను అది ఏమిటంటే—తెలంగాణాలో స్కాలెంబర్స్‌కు వీడో రెమ్యునరేషన్ ఇస్తున్నారు. ఆంధ్రలో ఇవ్వటంలేదు. అది న్యాయమైన విషయం కాదు. దాని గురించి గత సమావేశంలో చెప్పారు. అది అంగీకరించాము. తక్షణమే—విత్ ఇమీడియట్ ఎఫెక్ట్ (with immediate effect- ఆంధ్రలో పైనాన్షి

యల్ ఇంప్లికేషన్స్ వర్క్-అవుట్ అయ్యాయి. ఫైనాన్స్ మినిస్టర్ గారి ఆమోదం పొంది ఈవాడు మనవిచేస్తున్నాను. With immediate effect we are going to pay the prisoners who are doing scavenging work in Andhra jails what is being paid to their counterpart in Telangana. ఆ పేమెంట్ చాలదు, ఇంకా పెంచాలని చెప్పారు. రెండు ప్రాంతాలలోని కండిషన్స్ వచ్చిన తరువాత ఆ విషయం ఆలోచించవచ్చుమ కాని ముందు ఈ ప్రకటన చేస్తున్నానని మనవిచేస్తున్నాను.

వెంకటేశ్వర్రావుగారు వరంగల్లు జైలులోని కార్పెట్ ఇండస్ట్రీ గురించి చెప్పారు. నేను వరంగల్లు జైలుకు వెళ్ళినప్పుడు గౌరవసభ్యుల కంటె గట్టిగానే మూట్లూడి వచ్చాను. ఒక కాలంలో, హైదరాబాదు నవాబు కాలంలో ఈ ఇండస్ట్రీ చాలా ఫ్లోప్ అయింది. పదివేల రూపాయలిచ్చి కార్పెట్ చేయించుకొన్న ఘటనలు వున్నాయి. ఆవాడు పెద్దవారున్నారు, పుష్కలంగా డబ్బున్నవారు వున్నారు, ఎంతయినా ఖర్చుపెట్టి ఈ ఇండస్ట్రీని పోషిస్తూవచ్చారు, ఆలిండియా మార్కెటు వున్న సంగతి వాకు తెలుసు. కొన్ని సంవత్సరాల క్రితం నుండి దానికి మార్కెటు లేనందువల్ల, తయారైన కార్పెట్స్‌కు ధర చాకపోవటంవల్ల ఈ ఇండస్ట్రీని సైండప్ చేయవలసి వచ్చింది. దానిని మళ్ళి రివైజ్ చేయవలసినదని బిచ్చిలంగా చెప్పాను. మీరు మాకు మార్కెట్ ఇప్పిస్తే మేము రివైజ్ చేస్తామని చారు చెప్పారు. మార్కెట్ ఇవ్వాలంటే ముందు డిజైన్ మార్చాలి ఈ వాడు యటిని కేరియల్ డిజైన్స్‌లో వారు తగ్గూరు చేయవలసి వుంటుంది. కుందనాలు, చంద వాలు లేకుండా మంచి పనికివచ్చే డిజైన్స్‌లో తయారుచేయవలసి వుంది. దానికి కావలసిన పరికరాలు మార్చాలి. దానికి కావలసిన ఎక్స్‌పర్ట్స్ బయటుళా ఇవ్వడు లేరు. ఇటువంటి పాధక బాధకాలు వున్నాయి. అయినా కాంపుల్ బేసిస్ మీద తయారుచేసి హైదరాబాదుకు పీసుకురండి ఆ వాటి నవాబులు లేకుండా ఇప్పటి వైనా కొంతమంది మంచి వస్తువులు కొనేవారున్నారు, నేను ప్రత్యేకంగా సేల్స్ మన్ అయి మీ తరపున పనిచేస్తానని చెప్పాను. అవి తయారవుతున్నాయని లేటెస్ట్ రిపోర్టు బట్టి తెలిసింది. అవి అయిన తరువాత ఒక డిస్ప్లే పెడతాము. గౌరవ సభ్యులువచ్చి చూడవచ్చు; కొనుక్కోవచ్చు. ఇప్పుడే ఆర్డర్స్ ఇస్తే బుక్ చేయటానికి నేను సిద్ధంగా వున్నాను. దానికి మార్కెట్స్ ఎంతవరకూ చూపుమో అంతవరకూ అది పాధ్యపడదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: 18 గురు మినిస్టర్స్ తరపున బుక్ చేస్తానని చెప్పండి.

శ్రీ పి. వి. నరసింహారావు : మినిష్టర్స్ ఇంట్లో ఇదివరకే వున్నాయి, గవర్నమెంటువారు ఇచ్చారు.

ఇక, గంగారెడ్డిగారు ఒక విచిత్రమైన వాదం తీసుకువచ్చారు. ఇప్పుడు కైళ్ళను భూతలస్వర్గాలుగా చేస్తున్నారు, ఈ ఫ్రీలు పోమరిపోతులుగ తయారవుతున్నారు, కైటకంటె ఇక్కడే బాగా వుంది, ఒకపారి విడుదల అయిన తరువాత కూడా మళ్ళీ ఎప్పుడు కైలుకు వెడదామా అనే ఆలోచనలో వుండి దీనితో పోలిక చేసి శ్రీకృష్ణ జన్మస్థానానికి చేరుకొనే పరిస్థితిని కల్పిస్తున్నారని గట్టిగా చెప్పారు. నేను దానిని అంగీకరించటంలేదు. ఈవాడు కైళ్ళ పరిస్థితి మెరుగ్గా వున్నమాట వాస్తవమే. ఇంకా వారిని మెరుగ్గా తయారు చేయటానికి ప్రయత్నం చేస్తున్నమాట కూడా వాస్తవమే. కాని ఈనాడు కైళ్లకు ఓవర్ కైట్ ఏదో భూతలస్వర్గంగా అయ్యాయని కాని, లేదా వారికి టూ మెని ఫెసిలిటీస్ ఇచ్చి పోమరిపోతులుగా తయారుచేస్తున్నామని కాని నేను ఒప్పుకోవటంలేదు, అంగీకరించటంలేదు. వారికి మినిమమ్ ఫెసిలిటీస్ ఇస్తున్నాము. So that they may be converted into useful citizens. ఈ పరిస్థితి కల్పించటానికి మాత్రమే ఫెసిలిటీస్ ఇవ్వటం జరుగుతున్నది కాని కైళ్ళను గెస్ట్‌హవుస్ మాదిరిగానో, హోస్టల్స్ మాదిరిగానో తయారు చేయాలనే ఉద్దేశంలేదు. అట్లా చేయటం జరగలేదు. ఎప్పుడో ఫ్యూడల్ కాలంలో, బ్రిటిష్ కాలంలో జరిగినట్లు కాకుండా వారిని మానవులుగా ట్రీట్ చేస్తూ వారి సంస్కరణకు దోహదం కలుగచేయాలనే ఉద్దేశంతో ఇవన్నీ జరుగుతున్నాయి కాని వారు చెప్పినట్లు — "We are not imposing too many facilities on them and making them unsocial or anti-social" వేరాలు ఇంకా పెరుగుతున్నాయని చెప్పారు. అది వరైనదికాదని నేను అనుకొంటున్నాను. That is not the accepted view.

శేషవతారంగారు మాట్లాడుతూ రాజమండ్రి కైలు గురించి చెప్పారు. విశ్వనాధంగారి వర్షన్‌కు; శేషవతారంగారి వర్షన్‌కు కైరుధ్యం వుంది. రాజమండ్రి కైలులో ఏమేమి చేశామో ఈ పుస్తకంలో ప్రాశాము. దానిలో వివరంగా చెప్పినప్పటికీ రాజమండ్రి కైలులో పరిస్థితి యధాతథంగా వుంది, మువువు వున్న ప్లేవుంది, ఏమిన్నీ మార్పు జరగలేదు అని విశ్వనాధంగారు చెప్పారు, ఎంతో మార్పు జరిగింది, మునుపటికి ఇప్పటికి. రివల్యూషనరి ఛేంజ్ వచ్చింది, అసలు పోలికే లేదని తమ రిపోర్టులో వున్నట్లు శేషవతారంగారు చెప్పారు. దానిలో పార్టి విచక్షణ అవేదిలేదు. కాంగ్రెసువారు ఇలా చెప్పారు, వారు అలా చెప్పారని కాదు. కైళ్ళ గురించి పార్టి దృష్టితో ఎవరూ ఆలోచించటం లేదు. కాని ఒళ్ళొక్కప్పుడు వారికి వచ్చే రిపోర్ట్సులట్టి వారు చెబుతున్నారని నేను అనుకొంటున్నాను. విశ్వనాధంగారు

డిటెన్యూస్ దగ్గరకు వెళ్ళి ఒక గంట కూర్చునివస్తే చాలదు, వారికే మీరు ఏదో చేస్తామంటే చాలదు, మిగిలినవారినికూడా చూడాలి, వారికికూడా చేయాలి అని చెప్పారు. నేను రాజమండ్రి జైలుకు బనవవున్నయ్యగారిని, ఇతర డిటెన్యూ మిత్రులను మాత్రమె చూడటానికి వెళ్ళలేదు. అక్కడకు వెళ్ళిన తరువాత వారు కూడ ఇక్కడ వున్నారని తెలుస్తే వారి దగ్గరకు వెళ్ళి యోగక్షేమాలు కనుక్కొని వచ్చాను. వారిదగ్గర అరగంట వుంటే మూడున్నర గంటలు అసలు జైలులో వున్నాను. ఏ జైలు గురించి ఇంత పెద్ద దుమారం గత సమావేశంలో జరిగిందో ఆ జైలును చూడటానికి వెళ్ళాను. మరి డిటెన్యూస్‌తో ఇష్టాగోష్టి కాలక్షేపం చేసి వస్తానని విశ్వనాధంగారు ఎందుకు అనుకొన్నారో నాకు తెలియదు. అట్లా జరగ లేదని మనవిచేస్తున్నాను. మూడున్నర గంటలు అసలు జైలులో వుండి ప్రతి చిన్న విషయాన్ని నేను తెలుసుకొనటం జరిగింది. అంతేకాదు, ఆ జైలులో జైలీల ప్రతినిధులైన పంచాయితి బోర్డువారు వున్నారు. ఆ జైలుకు సంబంధించిన అధికారి అక్కడ లేనప్పుడు వారితో ఏకాంతంగా మాట్లాడాను. వారికి చెప్పింది ఏమిటంటే, మీ complaints నాకు చెవులో చెప్పండి, నేను ఏమీ ఎరగనట్లు ఉంటాను, వాని మీద తీసుకొనే action తీసుకొంటాము, కాని మీరు చెప్పినట్లు వారికి తెలియకుండా నేను వదుచుకొంటాను అని చెప్పాను. నాకు, అర్థమైనా, హృదయ పరివర్తనం అనే దాంట్లో అంతగా నమ్మకం లేకుండా ఉండెను. కాని వీరితో మాట్లాడిన తరువాత నిజంగా అందులో truth ఉన్నదేమో అనిపిస్తుంది. అర్థమైనా, గత సంవత్సరం ఎవ రైతే మహజర్నామాలవల్ల దుమారం లేపారో వారే నాతో ఒకమాట చెప్పారు. ఏమిటంటె, మాకు చెప్పుకోడానికే మకం లేదు అన్నారు. మకం లేకపోవడం ఎందుకు, నీవు చాలా అసహాయశూరుడవు, నీచేతులోకే వస్తున్నాయి applications అన్నీ కదా అని నేను అంటే, పొరబాటు అయిందండి, ఈ సూపరింటెండెంటుగారు దీపావళి రోజున ఒక ప్రవ్యాండమైన social gathering చేసి Jail కు వచ్చినప్పటి నుంచి, ఎప్పుడూ కని విని ఎరుగని ఒక ఆనందోత్సవాన్ని చేసి మమ్ములను ఆనంద పరచారు. మమ్ములనందరిని ఒకచోట చేర్చి మాకు ఆటువంటి అవకాశము ఇస్తే, మా prisoners నుంచి ఇద్దరు escape అయినారండి, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకొనే అర్హత మాలో లేదని సిగ్గుపడుతున్నాము, ఇంక మీతో మేము ఏమిచెప్పుకోగలము అని నాతోచెప్పడం జరిగింది. ఇది exactly నాతో జరిగినటువంటి సంభాషణ, ఏ ఆఫీసరుకు, ఎవరికీ తెలియకుండా ఏకాంతముగా జరిగిన సంభాషణ. నేను కనీసం ఒక అరగంట తరచి తరచి అడిగాను, orals examine చేయడానికి ప్రయత్నించాము, Food గురించి ఇంకొకరు అన్న విషయాలు గురించి నేను వారిని అడగడానికి ప్రయత్నం చేశాను. వారు మాత్రం నాకేమి చెప్పలేదు. మనము ఇక్కడ ఎట్లా ప్రతినిధులమో, వారు అక్కడ అట్లా ప్రతినిధులు. మనము ఇక్కడ

చెప్పింది ఎంతపాటో, మరి వాళ్ళు అక్కడ చెప్పింది అంతపాలే అని అనుకోక తప్పదు. వారందరికీ కూడా tutor వేసి ఎంపించినారని నేను అనుకొనడానికిమాత్రం సిద్ధంగాలేను. ఒ అరగంటసేపు నేను వాళ్ళతో సంభాషణ జరిపిన తరువాత, నాకేమీ complaints రాలేదంలే, మునుపటిలాగే ఉన్నది పరిస్థితి అని చెప్పి, ఈ మనుష్యులే దుమారం లేపినటువంటివారే అయివున్నారని నాకు తెలిసివుంలే, నేను ఎట్లా అనుకోవాలో నాకు అర్థం కాకుండా ఉన్నది. అయినా విశ్వనాధం గారితో నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఇక్కడికి ఇది అయిపోయిందని నేను అనను. This is a continuous process. ఈవేళకాదు, రేపు మళ్ళీ ఇంకొక complaint రావచ్చు. ఒక అధికారి మారినంతమాత్రాన అంతా మారుతుంది అని నేను చెప్పడంలేదు. కాని ఒక top official అక్కడనుంచి మారితే, చాని influence తప్పకుండా ఉంటుందని మనవిచేస్తున్నాను. విశ్వనాధంగారు ఇంకొక మాట చెప్పారు. అక్కడ Superintendent వరంగల్లుకు రావడంతోటి అక్కడవన్నీ ఇక్కడికి వచ్చినాయని అంలే ఆ మనిషితో అన్నీకూడా ఇక్కడికి వచ్చినాయన్న మాట. అట్లయితే ఇక్కడ plus అయినంతవరకు అక్కడ minus అయినాయని వాదు అంగీకరించక తప్పదు. అక్కడ plus అయినాయి, ఇక్కడ plus అయినాయి అంలే నేను అంగీకరించను. జైలుకు Superintendent అయినవాడు, అన్ని అధికారాలు అక్కడ చలాయించుకొనేటటువంటివాడు మంచివాడు అయినప్పుడు, తప్పకుండా జైలయొక్క పరిపాలన సువ్యవస్థగా ఉంటుందని నాకు నమ్మకం ఉన్నది. అయినా ఆతని అజమాయిషీ ఉంటూవుండగా, క్రిందివాళ్లకూడా పోరబాట్లు చేస్తూవుంటారు అందుచేత ఈ Superintendent తోపాటు ఇంకా కొందరిని కూడా బదిలీ చేయడం జరిగింది. కాని అందరిని బదిలీ చేయడం జరగలేదు. అయినప్పుడు, అక్కడ ఇంకా ఉన్నవాళ్ళు కొన్ని పొరబాట్లు చేస్తూ వున్నారేమో తప్పకుండా ఆలోచిస్తూనే ఉంటాము, ఎప్పుడూ రాజమండ్రి జైలుమీద ఒక కన్ను వేసే ఉంచుతామని మనవిచేస్తున్నాను. తప్పకుండా దాన్ని గురించి ఆలోచన ఎప్పుడూ జరుగుతూ ఉంటుంది, పరిశీలన ఎప్పుడూ జరుగుతూ ఉంటుంది. ఇతర జైళ్లగురించి కూడా తప్పకుండా జాగ్రత్తపడతామని చెప్పుతున్నాను. తరువాత కేసవరావుగారు ఈ జైలుకు, జైలు బడ్జెట్‌కు సంబంధించిన అన్ని అధికారాలు ఆ prisoners యొక్క పంచాయత్స్‌కే ఇవ్వాలని చెప్పారు. ఇతర మిత్రులుకూడా ఇదే ధోరణిలో మాట్లాడినారు, దానిని ఒక ideal గా పెట్టుకొని పోగిపోతే పోగిపోవచ్చును గాని, అది మాత్రం సాధ్యపడదు. వారి సౌకర్యాలకు సంబంధించినటువంటి అధికారాలను ఇప్పుటి వారికి ఇస్తున్నాము. Representation చేసేటటువంటి అధికారాలు ఇస్తున్నాము. Cultural programmes లో వాళ్లకు అవకాశాలు ఇస్తున్నాము.

ఈ విధంగా వారి కైనందిన జీవితానికి సంబంధించినటువంటి కొన్ని అధికారాలు ఇస్తున్నాము. కాని జైలు పరిపాలన గురించికూడా, ఆ పరిపాలనలో వీరికి భాగ స్వామ్యం ఇవ్వాలంటే ప్రస్తుతము అది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. వాళ్ళు ఇంకా బాగా సంస్కరింపబడిన తరువాత, ఇక మాకు జైలు అవసరంలేదనే పరిస్థితులు వస్తే, దాని పరిపాలన ఎవరికీ ఇచ్చే అవసరంలేదు. The State will wither away. ఆ పరిస్థితి ఏ గమక వస్తే చెప్పలేము—కాని ప్రస్తుతం అది సాధ్యపడదు. వీరికి నంతవరకు వాళ్లను responsible గా తయారు చేయడానికి, ఎక్కువ అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తూవుంటాము. కాని ఒక్కు-మ్మడిగా పరిపాలనంతా వాళ్ల చేతుల్లో పెట్టడం సాధ్యపడదని మనవిచేస్తున్నాను. తరువాత పిచ్చయ్యగారు over crowding in sub-jails అని చెప్పారు. అది అందరికి తెలిసిన విషయమే. ఒక్క sub-jail మాత్రమేకాదు, అన్ని jails లో కూడా ఈనాడు over crowding ఉన్నది. వాటిలో over crowding ఉన్నదనే, కొంతమంది ఖైదీలను నాగార్జున సాగర్ దగ్గర, ఇంకా కొంతమందికి అనంతపురంలో శాలనీ పెట్టి, అవిధంగా కొంత మందిని disperse చేయాలని ప్రయత్నిస్తున్నాము కేవలం dispersal అనేదే కాకుండా, దీనికి చేరే purposes ఉన్నాయని నేను చేరే చెప్పవలసిన అవసరంలేదు. కాబట్టి ఎన్నో చర్యలు తీసుకొంటున్నాము. ఈ చర్యలద్వారా congestion తగ్గు తుంది. కాని ఈనాడు కొత్తగా jails కట్టే పరిస్థితి లేదు. రాయలసీమలో కనీసం ఒక Central jail ఉండాలని అందరు కోరారు. ముఖ్యమంత్రిగారితో నహా అందరు కోరాము. కాని అరికట్టాలంటే కనీసం 50 లక్షల రూపాయలు కావాలి. మరి అది development కాదు, irrigation కాదు, power కాదు, agriculture కాదు. అటువంటప్పుడు దానికి 50 లక్షలు ఖర్చుచెయితే మళ్ళీ సక్సులే అంటాడు, ఇదేమిటీ మీరు దీనికి 50 లక్షలు ఖర్చు చెయుతున్నారని. నాగార్జునసాగర్ వద్ద open air jail గురించి నాకు open letters వచ్చినాయి, పత్రికలలో వచ్చినాయి; దుబారా చేస్తున్నారు; ఈ 10 లక్షలు తీసుకువచ్చి నాగార్జున సాగర్ వద్ద ఖుమ్మరిస్తున్నారు, ఎందుకు ఈ emergency లో ఇంత ఖర్చు చేస్తున్నా రని ఒకవైపు ఆమాట అంటారు, రెండవవైపు ఏమో ఈ మాట అంటారు. మరి ఇది స్వవచన వ్యాఘాతం కాదేమో నాకు అర్థం కావడంలేదు. మేము చేసేది ఏమో చేస్తున్నాము. ఇదివరకు ఏదైతే sanction చేసి పెట్టుకొన్నామో, అది చేయాలని సంకల్పించుకొన్నాము. అదిమాత్రం చేస్తున్నాము. అంతేగాని, కొత్త jails కట్టి ఈ congestion relieve చేయడం అనేది సాధ్యంకాదు. కాని Jails department కు సంబంధించి buildings కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక building అనిపా డుములో ఉన్నది. మా use లో లేదని తెలిసింది. అది ఫీకారణ్యంలో ఉన్నది.

చుట్టుపట్ల ఎక్కడకూడా human habitation అంటూ లేదు. దానిని abandon చేయడానికి కూడా అదే కారణము. దానికి సంబంధించిన అధికారులు గాని, ఎవరు గాని ఈ ఫీకారణ్యంలో మేము ఎట్లా ఉంటామని చెప్పడంవల్ల, దానిని ఇంకేదో Department కు ఇవ్వాలని సంకల్పించారు. కాని నేను వెంటనే వాళ్ళకు ఒకమాట చెప్పాను. మేము తప్పకుండా దానిని use చేయబోతున్నామని చెప్పాను. మనము కొత్తగా buildings కట్టే పరిస్థితిలో లేనప్పుడు, మన ఆధీనంలో ఉన్నటు వంటి మన Department కు సంబంధించిన building ఇంకొక Department కు ఇవ్వడం అనేది వ్యాయంకాదు అని ఆ proposal ను ఆపుచేయించడం జరిగింది. ఈ hard boiled criminals ఎవరైతే ఉన్నారో, habituals, వారిని ఒక 200 మందిని, 800 మందిని అక్కడ పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ చుట్టు forest కు సంబంధించి industries గాని, క్రర కొట్టడంగాని, క్రర కోయడం గాని మొదలైన పనులు వారికి అక్కడ కల్పిస్తే బాగుంటుందని అనుకొన్నాము. కనుక ఆ ఆసిఫాబాదులోఉన్న building ను use చేయబోతున్నామని మనవిచేస్తున్నాను. కనుక Jails Department కు సంబంధించి buildings property ఏమేమి ఉన్నయో వాటన్నిటిని సంపూర్ణంగా వినియోగించు కోవడం మాత్రం ఇప్పుడు సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. Jails లో ఉన్నవారికి blankets ఇవ్వాలని పిచ్చయ్యగారు చెప్పారు. Sub jails లో అవసరం అయిన వస్తువులు District magistrate గాని లేక వారిక్రింది Magistrate గాని requisition చేస్తారు, అది I. G. of Prisonsకు పంపించడం జరుగుతుంది. ఇంతవరకు I. G. of Prisons requisition చేసి అడిగిన వస్తువులన్ని పంపించడం జరిగిందని వారు చెప్పుతున్నారు. మరి వారు ఆ requisition చేయడంలో జాప్యంగాని మరే ఇబ్బందిగాని ఉన్నదేమో తెలియదు. వీరైనా specefic instances ఉంటే చెప్పండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: గుంటూరు జిల్లాలో కలెక్టరుగారు report చేశారు, Magistrate report చేశారు. కాని అవి pending లో అట్లాగే ఉన్నాయి రెండు సంవత్సరాల నుంచి.

శ్రీ పి. వి. నరసింహారావు: రెండు సంవత్సరాల నుంచి ఒక requisition ఇక్కడ అమలు కాకుండా ఉన్నదంటే నేను నమ్మలేకుండా ఉన్నాను. నేను ఇక్కడికి రాక పూర్వము I. G. of Prisons ను అడిగి వచ్చాను. ఆయన అటు వంటిదేమీ లేదన్నారు. అయినా ఒక specific case వచ్చింది కాబట్టి కనీసం 48 గంటలలో ఏమి జరిగిందో తెలుసుకొని గోపాల కృష్ణయ్యగారికి మనవి చేస్తానని చెపుతున్నాను. తరువాత Railway passes, గురించి ఈ prisonersకు రెండుదినాలు

గడువు ఇవ్వాలని అన్నారు. లేకపోతే ఒక రోజులోనే ఈ passes use చేసుకోవాలంటే, రైలు దొరకదు, రెండవ రోజుకు ఈ passes చెల్లకపోతే, చాలా ఇబ్బంది అవుతుందని చెప్పారు, సరే, దాన్నిగురించి ఆ timings ఏమిటో అది విచారించి అవసరమైతే తప్పకుండా ఆ విధంగా చేయడానికి ఏమీ అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. తరువాత దామోదరరెడ్డిగారు jails should be self-sufficient and agricultural colonies should be established on the same basis అన్నారు. మేము చేస్తున్నదికూడా అదే. వారికి ఒక అపోహ కలిగినట్లు ఉన్నది-నాగార్జున సాగర్ వద్ద పెట్టబోయే open air jail కు అక్కడ దానికి అయ్యే ఖర్చు ప్రభుత్వము ఇస్తున్నది, అందులో ఏమీ self-sufficiency లేదు అనేటటువంటి అపోహ వారికి కలిగినట్లు ఉన్నది. అది పరి అయినటువంటిది కాదు. Nagarjunasagar camp jail is self-sufficient.

ఇప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరియాలో పెట్టబోయే టెంపెన్ ఎయిర్ జైలుకు అవసరమయ్యే డబ్బు అంతా గవర్నమెంటే ఇస్తున్నది; అందులో సెల్ఫ్ సఫిషియన్సీ ఏమీలేదనే అపోహ వారికి కలిగినట్లున్నది. అది సరైనదికాదు. నాగార్జున సాగర్ కేంప్ జైలు సెల్ఫ్ సఫిషియంట్ అయినటువంటిది. దానికి 11 లక్షల రు.లు నాగార్జున సాగర్ కెనాల్ ప్రవ్వినందుకు వస్తున్నవి, పదిన్నర లక్షల రూపాయలు పిళ్ళ ఎమెనిటీస్ క్రింద, కేంప్ జైలుక్రింద మనం ఖర్చు పెడుతున్నాము. అందులో రెండు మూడు లక్షల రు.లు వారికి వేజెస్ క్రింద ఇవ్వటం జరుగుతున్నది. మిగిలింది ఖర్చులక్రింద పోతాయి. We are actually saving what we would be spending otherwise on all these prisoners if they had been in their respective jails. కాబట్టి సేవింగ్ అవుతుంది. వారి రిఫారమ్‌కు ఒక విధమైన అవకాశం దొరుకుతున్నది. సెల్ఫ్ సఫిషియన్సీ జేపీస్ మీదనే అది నడుస్తున్నదని మనవిచేస్తున్నాను. మౌలాలీలోఉన్న ఎగ్రికల్చరల్ ఫారమ్‌ను చూసినతర్వాత, దాని ఫలితాలు చూసినతర్వాత మాకు ధైర్యం కలిగిందని మనవిచేస్తున్నాను. గత 12 సంవత్సరాలుగా అది పనిచేస్తున్నది. అక్కడ ఎక్కువమంది ఖైదీలులేరు; 40 మంది మాత్రమే ఉన్నారుగాని-అది చాలా చక్కగా నడుస్తున్నది. అది సెల్ఫ్ సఫిషియన్సీ జేపీస్ మీద నడుస్తున్నది. అటువంటి శాలనీ తుంగభద్ర హైలెవెల్ కెనాల్ దగ్గర-అనంతపురం దగ్గర-కొంత భూమి తీసుకొని పెట్టాలని అనుకొన్నాము, నల్లగొండజిల్లాలోకూడ నాగార్జున సాగర్ కెనాల్ క్రింద ఒక చెయ్యి ఎకరాల భూమి ఒకచోట ఉన్నదని కలెక్టర్ చెప్పటంవల్ల దాని వివరాలుకూడ తెప్పించటం జరిగింది. నాగార్జున సాగర్ కేంప్ జైలు పూర్తయిన తర్వాత, రెండు సంవత్సరాలలో యీ కెనాల్ పూర్తయిన తర్వాత వీరిచే అక్కడకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యం.

కూడా ఉన్నది. మనం నిర్మించుకొనే ప్రాజెక్టుల ప్రాంతాలలో పెద్దగా గవర్న్ మెంట్ భూమి దొరికిన ప్రతి ప్రాంతంలో ఇటువంటి ఎగ్రికల్చరల్ కాలనీలు పెట్టటానికి ఏ విధమైన అభ్యంతరం ఉండదు అని మనవిచేస్తున్నాను. రేపు పోచంపాడు ప్రాజెక్టువచ్చే—ఏ ఆర్మూర్ తాలూకాలోనో, ఏ కరీంనగర్ జిల్లాలోనో ఒక పెయ్యి ఎకరాలు, 500 ఎకరాలు గవర్న్ మెంట్ లాండ్ దొరికేటట్లయితే అక్కడకూడ పెట్టటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. చామోదర రెడ్డిగారు చేసిన సూచన బాగున్నది. వారి సూచన ప్రభారమే ఇప్పుడు అమలు జరుగుతున్నదని మనవిచేస్తున్నాను, సుబ్బయ్యగారు చెప్పినదాంతో—సూత్రప్రాయంగా—ఎవ్వరికీ అభిప్రాయభేదం ఉండటానికి వీలులేదు. కైలు డిపార్ట్ మెంట్ తో ఒక్కొక్కరు 20 సంవత్సరాలమంది, 25 సంవత్సరాలమంది పనిచేస్తున్నారు. వారంతా యూరిఫారమిస్ట్ కెండక్టీవ్ అన్నీ బాగా ఇంప్రూవ్ చేసుకొన్నారని నేను స్టేయిమ్ చేయటంలేదు. అందరం ఒక పోస్ట్ నుండి వచ్చినవారమే. మనకూ ఒక బాక్ గ్రౌండ్ ఉంది. వారికీ ఒక బాక్ గ్రౌండ్ ఉంది. మనం బాక్ గ్రౌండ్ మారినవెంటనే వివిధంగా ఓరియంట్ అవుతున్నామో, అదేవిధంగా వాళ్ళమకూడ ఓరియంట్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. సంపూర్ణమైన ఓరియంటేషన్ బహుశా మనలోకూడ రాదేమో—వారిలోకూడ రాదేమో. కాని పీల్డ్ నంతవరకు యీవాటి పరిస్థితులలో దీనికి అనుగుణంగా మీరు పనిచేయవలెనని వారికి చెప్పటం, వారిచేత చేయించటం సాధ్యమవుతున్నది. కాని స్టాఫ్ నంతా ఒక్కుమ్మడి మార్చి, సరైనవారిని మేము మీకుపపస్తాము; మీరంతా ఇంటికి పోండి—అనటానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. ఈవాడు ఆంధ్రప్రదేశ్ లో— తెలంగాణా సెంట్రల్ పైలులో ఉన్నటువంటి కొందరు సూపరింటెండెంట్స్ ఇక్కడనుండి వచ్చినవారు కాదు. కొందరు ఫారిన్ ట్రయిన్డ్ కూడ ఉన్నారు. కొందరు ఇతర రాష్ట్రాలకు పోయి ట్రయినింగ్ పొంది వచ్చినవారు ఉన్నారు. జూనియర్ నర్సైడ్ స్కూల్సు మొదలైన బాలవేర పంస్థలను నిర్వహిస్తున్నవారు యీ విషయాలు బాగా తుణ్ణంగా పరిశీలించి వేర్పుకొన్న వానేనని మనవిచేస్తున్నాను. కేవలం వాళ్ళు మనవాళ్లు గనుక వాళ్లను మనం గొరచించటంలేదేమో. "ఘర్కీ ముర్గీ దాల్ బరాబర్" అంటారు. మనవాళ్ళు గనుక వాళ్ళకేమి వస్తుంది అనే ఒక ప్రిజంప్షన్ వరైందికాదు. వాళ్లందరికీ సరైన ట్రయినింగ్ ఇప్పించటం జరిగింది. ఇండియాలో ఎలైలబుల్ అయిన ట్రయినింగ్ వారు పొందివున్నారని చెబుతున్నాను. ఇతర దేశాలకు అందరిని పంపించటానికి సాధ్యపడలేదు. దానికి కావలసిన డబ్బు మనదగ్గర లేదు. పీల్డ్ నంతవరకు మనం సరైన వారినే సెలక్ట్ చేయటం జరిగింది. సెలక్ట్ చేసినతర్వాత వారికి సరైన ఓరియెంటేషన్ ఇవ్వటంకూడ జరిగిందని మనవిచేస్తున్నాను. కోర్టు ఫీజు గురించి వర్వారెడ్డిగారు, రామచంద్రరావుగారు ఇప్పుడే వాకు గట్టిగా చెప్పటం జరిగింది. ఇదివరకు కెలం

గాణా కోర్టు ఫీజు సూట్స్ వేల్యుయేషన్‌లో మల్టిపుల్ ఆఫ్ లాండ్ రెవిన్యూ ఉండేది; ఇప్పుడు మార్కెట్ వేల్యూ పెట్టారు; దానివల్ల చాలా బాధ కలుగుతున్నది; మార్కెట్ వేల్యూ ఎంత ఉన్నదో పరిశీలించి చెప్పటానికి ఒక సంవత్సరం గడిచిపోతున్నదని చెప్పారు. దీనిగురించి నేను ఒకటే మనవిచేస్తున్నాను. కోర్టుఫీజు రెవీ చేయకూడదు అనిగాని, దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తే- రాకూడదు అనిగాని, ప్రభుత్వం ఆవిధంగా రాబట్టుకోకూడదనిగాని నేను అనుకోవటంలేదు. ప్రభుత్వంయొక్క అభిమతం అదికాదు. అయితే యీనాడు ఏ మేరకు కోర్టుఫీజు వస్తున్నదో, ఆ మేరకు ఆదాయం వచ్చేటట్లు—ఇప్పుడు వస్తున్న ఆదాయానికి నష్టం లేకుండా ఉండేటట్లు—గౌరవసభ్యులు ఇంకేదైనా పద్ధతి సూచిస్తే, దానిని ఆలోచించటానికి సిద్ధంగా ఉన్నానని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడా మల్టిపుల్‌ను రీజనబుల్‌గా పెంచితే అంతే వస్తుందికదా అని రామచంద్రరావుగారు అన్నారు. అయితే అక్కడ "రీజనబుల్ సైన్" యొక్క పరిస్థితి ఒకటి వస్తుంది. రామచంద్ర రావుగారికి రీజనబుల్‌గా తోచింది వెంకటేశ్వరరావుగారికి తోచరపోవచ్చును. అటువంటప్పుడు మళ్ళీ మాకు ఈ భూషణాలు తప్పవు. కాబట్టి, వారిచ్చే సూచన, ప్రభుత్వానికి నష్టంలేకుండా, లిటిగెంట్స్‌కు భారంగా ఉండేటట్లయితే, దానిని గురించి ఆలోచించటానికి చాకు ఎలాంటి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

దీని విషయంలో మిత్రులతో ఇంకా చర్చించటానికి సిద్ధంగా ఉన్నాను. వారేవైనా సూచనలు చేస్తే, వాటివల్ల ప్రభుత్వానికి నష్టంలేకుండా, అందరికీ సుకరంగా ఉండేటట్లయితే, తప్పకుండా వారి సూచనల ప్రకారం చేస్తామని మనవి చేస్తున్నాను. చివరకు — మిత్రులు కె. వి. నారాయణరెడ్డిగారి ఉపన్యాసంగురించి నా మనవి చిత్తగించాలని కోరుతున్నాను.

Mr. *Speaker*: Please sit down (addressing Sri P.V. Narasimha Rao, Minister for Law). I must inform the House of one thing. I have got a copy of the speech which Sri Narayana Reddy made yesterday. The speech contains a number of seditious and defamatory words also. Not only that. He has made a number of imputations questioning the bonafides of the Minister also. He has made insinuations and offensive and unparliamentary expressions also. It is not necessary to read the whole speech now. I am considering the question of expunging portions of his speech. It is left to the hon. Minister to only reply to such of those portions of Sri Narayana Reddy's speech wh.ch he considers parliamentary and not offensive.

Sri P. V. Narasimha Rao: Thank you, Sir:

Mr. Speaker Sir.

Sri K. V. Narayana Reddy has brought up the question of what he calls my interference in the administration of justice. He has stated that I had tried to shield a friend of mine from prosecution and for the ultimate abandonment of the prosecution.

Sir, what a Minister writes on a file does not generally see the light of day. Instead what gets into circulation ultimately is a slanted version which has all the imprints of misunderstanding, exaggeration, interested construction, arbitrary presumption and riotous imagination. There is little or no chance of the conviction underlying the various decisions or opinions given by a Minister being brought either before the Legislature or before the general public. The Minister, therefore, has to resort to statements speeches and enunciations of a general nature. In a good many cases, such enunciations hardly succeed in carrying conviction. I am therefore happy that the case of alleged interference cited by Sri Narayana Reddi has now afforded me an opportunity to submit to the Assembly my views and convictions regarding the functions of the Law Minister and also regarding the pre-requisites for ordering prosecutions of non-officials by Government.

It is admitted on all hands that implicit faith in the rule of Law is the sheet-anchor of a democratic Government. A welfare State which has to carry on its activities in an ever increasing number of fields, has to so conduct itself as to respect the rule of Law at every step. At the Third All India Law Conference held in Delhi in August 1962 this matter figured most prominently in the discussions at the highest level and the question of the State as a party vis-a-vis the individual was thoroughly scrutinised. I beg to quote a few lines from the inaugural address of tne

Attorney-General of India which throws considerable light on this aspect of the problem :

> "The problem of the observance of laws and regulations by the administration and the citizen's remedies against it for non-observance has attracted close attention and study all over the Anglo-Saxon world. Our laws have multiplied a hundredfold and so has our administrative machinery. At every step the citizen comes into contact with it and is affected by it. It is therefore of cardinal importance that an effective and independent machinery should be devised to ensure that these administrative agencies functioning under a net work of laws, rules and bye-laws do not encroach upon the rights and privileges of the citizen. Our administrative machinery functions with the aid of an army of public servants who are as between themselves and their employer the Government, governed by a multitude of regulations and by some constitutional provisions. It is also in the public interest that an adequate machinery should be devised for the safeguarding of the rights of the public servants. It is true that both the citizen and the public servant have their remedies at law. They can approach the law courts if they have not been treated in accordance with law. It is also true that the Constitution has endeavoured to provide quick and efficacious remedies for the enforcement of the rights of the aggrieved citizen or the public servant. Indeed in this respect our citizen and public servant are perhaps better situated than the citizen and the public servant elsewhere, for example in England. But even the efficacious and quick remedies which the Constitution makers sought to provide are often

dilatory and expensive. Is it not then possible to devise the machinery of an entirely independent agency responsible only to Parliament whose business it would be to keep a watch on Government departments and the administrative agencies in order to ensure their functioning strictly within the areas of their activity and in accordance with the rules prescribed for them? If such an agency can be effectively established and worked in our country it would help all classes of citizens and the Government servant to obtain a redress of their wrongs without having recourse to the courts of law. Incidentally if such a course can be adopted it may relieve the courts in a certain measure of matters with which they now concern themselves".

In the absence of the agency advocated by the Attorney-General, the next best alternative available would only be the Law Minister and the Law Department, whose function it should be to scrutinise the various decisions proposed to be taken by the Executive in the the light of vested rights under the Constitution and advise the executive suitably. I have always believed, Sir, that the Law Minister and the Law Department have a sacred duty to express their considered legal opinions without fear or favour. When Government are faced with a problem involving the rights of a private citizen vis-a-vis the rights and powers of the State, there will be two obvious choices: firstly, the Government could take a narrowly partisan stand advantageous to its own interests and drive the private citizen to a court of law for seeking such redress as may be upen to him. The other course would be to examine the rights of the private citizen also, and if they are found to be just, to recognise them gracefully without recourse to litigation in a court of law. In a case where certain allegations against a person are brought to the

notice of the Government, again there are two courses open. The first course is to order a prosecution of the individual straightaway so that he may put up such defenec as he can at his trial. The second course would be to examine the facts of the case, after giving due notice to the person to explain his conduct and after being convinced of the maintainability or otherwise of a criminal prosecution, to take a decision accordingly. In both the above sets of alternatives, the second alternatives were strongly commended at the All India Law Conference. The Executive, it was enjoined, should not act merely like a private litigant. The State itself should always endeavour to do justice without driving the other party to a court of law.

The concept of the legislature, the Executive and the Judiciary working in absolutely water-tight compartments is at least one century out of date. They are no doubt separate; but they are not segregated; they do not and should not function in a state of perpetual quarantine. If this happens, the result would be that they would be reduced to three warring camps poised to fly at each other's throat at the slightest provocation and sometimes even without provocation.

The modern concepet of the State is that each of the three wings of the State, though separate, should be oriented in the images of the other two. Thus, the Executive should not say, "I do not care for the intention of the Legislature and the interpretation of the Judiciary. My job is only to use the big stick and I shall do it regardless of anything." This would be a very wrong approach.

Sir, in the erstwhile Hyderabad State we had an example of a judiciary-oriented executive. There was no legislative wing then worth the name; but the other two wings were meticulously designed according to the latest experiences of countries where separation of judiciary

obtains. That wholesome system is now a thing of the past; but I am sure that it is a thing of the future too. Only it is not a thing of the present because in many respects the shortest route from Kurnool to Hyderabad is still via Madras.

In a case where a Government employee is alleged to be guilty of some misconduct in the discharge of his official duties there will be in the ordinary course a preliminary enquiry by the superior officer or the head of the department and if in the preliminary enquiry it is found that there is a prima facie case a regular departmental enquiry or an enquiry by the Tribunal for Disciplinary Proceedings may be held. If, on a consideration of the enquiry report, the punishing authority arrives at a provisional conclusion regarding the guilt of the employee, a reasonable opportunity will be given to him to show cause why the proposed punishment shall not be imposed upon him. If the facts gathered in the course of the enquiry also disclose the commission of some offence by the Government employee in the discharge of his official duties, prosecution may blso be directed. If the Government employee concerned is one who is not removable from his office except with the sanction of the State Government the prior sanction of the Government is necessary under Section 197, Cr. P. C. for launching prosecution against him. But the prior sanction of the Government is not something which should be accorded as a matter of course. The Government have to apply their mind to all the material facts and satisfy themselves that the facts disclose the commission of an offence.

When the Government employee is alleged to be guilty of some misconduct and the facts also diclose the commission of a criminal offence, the Government have a discretion either to proceed against him departmentally or to launch prosecution against him in a court of law. In the case of persons who are not Government employees,

there is no question of departmental action and there will be no preliminary or regular enquiry, whatever, to ascertain the guilt or otherwise of the person before launching prosecution against him. None of the aforesaid procedural safeguards that are available to a Government employee is available to a person who is not a Government employee before he is prosecuted in a court of law. I feel, Sir, that this essential difference between an official and non-official deserves to be specially noted.

In addition to these handicaps, where a private citizen is prosecuted at the instance of the State, in the event of his ultimate acquittal, he would be deprived of his right to sue for malicious prosecution because malice, as such, cannot be attributed to the State. From this it is clear that when a non-official is prosecuted at the instance of the State, he stands at a considerable disadvantage as compared to a Government employee and also as com pared to the situation wherein he is prosecuted at the instance of a private party. It is therefore doubly necessary that before ordering a prosecution, the concerned administrative department should examine the case and satisfy themselves whether the facts disclose all the ingredients of the offence for which he is sought to be prosecuted.

मैं कोआप्रेद्युु फारमिंग के संबन्ध में भी अपने कुछ विचार प्रगट करना आवश्यक समझता हूं। माननीय मंत्री महोदय ने अपने नोट में बतलाया है कि हमने बजेट में कोआप्रेद्युु फारमिंग के लिये काफी फंड रखा है। बहुत सी सुसाइटियां बन रही हैं और बहुत सी बनाने की पालिसी है। लेकिन सिद्धान्त की दृष्टि से भी देखा जाये तो सारा देश इस कोआप्रेद्युु फारमिंग के विरूद्ध है अपितु यह भी कहा गया है कि यह हानिकारक चीज़ है। फिर भी इस ओर कदम बढाना कोई ठीक बात नहीं है। एडमंडबर्ग ने ११ नवंबर १९६० को इस बारे में कहा है कि "It is a perilous thing to experiment on the farmer. The farmer's capital is far more feeble than is commonly imagined. The trade is a very poor trade. It is subject to great risks and losses."

इस समय किसानों पर नाना प्रकार के प्रयोग कर रहे है और उनपर नाना प्रकार के टेकसेस डाल रहे है। इसके बाद सहकार के नाम पर सामुदायिक खेती भी लागू करना चाहते है। इसका परिणाम क्या होगा इसपर विचार करना चाहिये। होसकता है कि इसको बाद में कलेकद्युु फारमिंग कहें। इसका परिणाम क्या होगा इसपर तफसील से कहने की आवश्यकता नहीं है। यह कहा जा सकता है कि हम इसको अनिवार्य नहीं कर रहे हैं, यह तो वालेनटरी रहेगा। इस संबन्ध में कुछ बातें पढकर सुनाना चाहता हूं। कोआप्रेद्युु फारमिंग और कलेकद्युु फारमिंग की स्टडी के लिये एक कृष्णैया डेलिगेशन चाइना और दूसरे देशों को भेजा गया था इसकी रिपोट में पेज २२६, २२७ पर श्री एस. के. पाटिल ने अपने डीसेंटिंग नोट में लिखा है कि "Perhaps State assistance was a powerful handle of attraction and individual peasants who were not in the co-operatives might have been discriminated. State assis-

stance helps step up production of the co-operatives and attracted the doubting peasants and many who were on the fence. Thus, persuasion, State assistance, examples of successful co-operatives, failure to get assistance as individual cultivators and perhaps discriminatory grain recoveries operated as the main instruments for bringing the large masses of peasants in the co-operatives."

वहां एक चीज़ होती है। कम्पलशन न भी हो तो एक साइक्लाजिकल बात होती है जो न होना चाहिये। मैं एक और चीज बतलाना जरूरी समझता हूं। पोलैंड के एक कम्युनिस्ट लीडर गोमल्का ने प्रिंसपल्स आफ कोआपरेशन के ताल्लुक से २० आक्टोबर १९५६ को लिखा है कि "The principle of voluntariness means not only threats or psychological compulsion but economic compulsion as well are excluded."

यह चीज़ वहां नहीं होनी चाहिये। मैं माना कि आपके कोआप्रेटिव फारमिंग में कम्पलशन नहीं होगा। लेकिन यह स्वभाविक है कि जैसी फारमिंग के साथ आपका ट्रीटमेंट (Treatment) एक प्रकार का रहेगा और दूसरे जो इससे बाहर रहेंगे उनके साथ अलग ट्रीटमेंट रहेगा। इसका परिणाम क्या होगा। मैं दो मिनट में यह परिणाम भी कहदेना आवश्यक समझता हूं। मैं बिलकुल वास्तविक चीजें कह राह हूं, कोरी थियरीटिकल बाते नहीं कह रहा हूं। नानजेसनी के शब्दों में यह कहा गया है कि :—Naun Jasny says : Instead of voluntary participation, there is coercion; instead of democratic decisions, by the central assembly there is a dictatorship of the officials, who themselves are only small cogs in a big administrative machine. There is a tendency to shirk from duties, to defraud the group for the sake of personal gain; instead of a spirit of partnership the actual state of affairs makes the analogy to serfdom increasingly justified."

मैं इसके बाद थोडे से आकंडे भी बतलाना जरूरी समझता हूं जिससे मालूम होगा कि कोआप्रेटिव फारमिंग का परिणाम क्या होता है। साधारणत: यह कहा गया है कि इसका परिणाम मेकनाइजेशन होता है। इस संबन्ध में इंडियन एगरिकलचरल इंस्टीट्यूट न्यु डेलही ने जो प्रयोग किये हैं उसके अनुसार :

"The instruction of mechanized agriculture or cultivation by means of tractors does not lead to any increase in per-acre yield. The following are the results of the experiments conducted by it:

C0 Desi Ploughing by Bullock Power	Yield of S. Cane 409.9 Md.
C1 Tractor Ploughing upto 6" following by twice discing & Twice grubbing	361.5 Md.
C2 Tractor Ploughing upto 10" following by twice discing and Twice grubbing	356.2 Md."

जाहेर है कि कोआप्रेट्यु फारमिंग कल और मशीनों से होगी। इसके परिणाम के संबन्ध में रेजर्व बेंक आफ इंडिया ने अपनी १९६०-६१ कि रिपोर्ट में इस प्रकार लिखा है।

"RESULTS OF CO-OPERATIVE FARMING: For one year (1960-61) BY THE RESERVE BANK OF INDIA:

250 Joint farming societies broke.

622 Societies showed a loss of Rs. 13 lakhs.

285 Collective Farming Societies worked at a loss of Rs. 7 lakhs.

893 Societies were given 1,02,000 acres of land. No profit but a loss of Rs. 2.5 lakhs.

890 Tenant farming societies showed Rs. 4 lakhs loss."

जब इसके यह परिणाम हैं तो मैं समझता हूं कि इसको कार्यान्वित करना कोअी ठीक बात न होगी।

POINT OF INFORMATION

re: Gulhati Commission Report

Mr. Speaker; The hon. Chief Minister has a statement to make.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి): అధ్యక్ష మహాశయా! ఈ దినం మన కృష్ణా గోదావరి నీటి సమస్య గురించి పార్లమెంటులో ఇరిగేషన్ మినిష్టరుగారు ఒక statement చేయగోరున్నారని, table మీద paper పెడతారని ఉదయమే నాకు వార్త అందింది—official communication. మారు నుండే తెల్సామన్నారు. ఆ వార్తలో copies have already been sent to Chief Ministers of Andhra Pradesh, Mysore ... అని చెప్పారు కాని నాకు అందలేదు. ఇప్పుడే అయిదు నిమిషాల ముందు మన ఇరిగేషన్ మినిష్టర్ గారు నన్ను contact చేసి ఆ వార్త అందజేశారు, The Minister has placed the papers on the Table of the House అని. పార్లమెంటులో ఇరిగేషన్ మంత్రిగారిచ్చిన—డిసిషన్ అనండి, ఏదైనా అనండి దానిలో ఆంధ్రప్రదేశ్ కురు 800 T. M. C. కృష్ణనీరు ఇవ్వబడిందని. తరువాత, శ్రీశైలం నాగార్జున సాగర్‌లో ఎంతనీరు వుంటుందో అంత నీటికి కావలసిన ప్రాజెక్టు కట్టుకోటానికి క్లియరెన్స్ ఇవ్వబడిందని, పోచంపాడు ప్రాజెక్టుకు మనం ఏ విధంగా ఎట్టి మేజర్స్ చేశామో, futureలో dam కట్టుకొనటానికి కావలసిన పర్మాటు ఏదైతే propose చేశామో అవి అంగీకరించ బడ్డాయని, అందులో చేర్చ బడ్డాయని, నాగార్జునసాగర్ యొక్క రెండవ ఫీజ్ future లో కట్టుకోటానికిగాను గోదావరి నీరు కృష్ణలో పడినప్పుడు రెండవ ప్రాంతానికి కావలసిన నీరు ఎంత వుంటుంది వగైరా పరిశీలన చేయవలసినదిగానూ చెప్పారు. తరువాత మైసూరు సీమకు 800 T. M. C. నీళ్ళు ఇచ్చినట్లు, మహారాష్ట్రకు 400 T. M. C. నీళ్ళుఇచ్చినట్లు ఇంకా ఎక్కువనీళ్ళు మహారాష్ట్రలో అరేబియన్ సముద్రంలో పారబోయడం మంచిదికాదని చెప్పినట్లు ఇప్పుడే నాకు మన Irrigation మంత్రిగారు telephoneలో చెప్పినారు. ఈ proposals అన్ని ఢిల్లీలో పార్లమెంటులో వాషీజ్ మహమ్మద్ ఇబ్రహంగారు table మీద పెట్టినట్లు వార్త నాకు అందజేశారు రేపు ఉదయం నాకు officialగా information వస్తుంది, మరి కొన్ని details వస్తాయి. అప్పుడు మనము దాన్ని గురించి comment చేసుకోవడానికి వీలవుతుంది. నాకు ఇప్పుడే అందిన సమాచారాన్ని సభ్యులకు తెలియ జేయడం భావ్యం అనుకొని తెలియజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఆ రిపోర్టు తెప్పించాలండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అది వస్తూనే House లో పెడతాను. అది రహస్యం కాదు. అక్కడ కూడా House లో పెట్టారు. రేపు బ్రేక్‌ఫున పత్రికలలోకూడా వస్తుంది. మనకు కాపీలు వస్తాయి.

శ్రీ కొన్నేటి విశ్వనాథం: మనకు 800 T.M.C. అని చెప్పినారు. అది excluding existing cultivation అనా, లేక including the existing అనా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఆ details ఇంకా తెలియలేదండి. మనకు 800, మైసూరుకు 600,మహారాష్ట్రవారికి 400, మొత్తము 1800 T.M.C. అన్నారు. మరి కృష్ణలో ఉన్నదీరు అంతేననికదా మరి! అదికూడా 86 dependability వైన అదే 75 లో ఇంకా తగ్గిస్తేనో 2000 కూడా మనకు ఉంటుంది. కాని తగ్గించినట్లులేదు. వాళ్ళు only 1800 తీసుకొన్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: పరే ఆ పేపర్లను అందరికి supply చేయతోటువ్నారనుకొండి, దీనిపైన చర్చకూడా పెట్టుకొంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అది వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మద్రాసుది ఏదో చెప్పారను కొంటాను. అది వినవడలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: మద్రాసు గురించి వాకు చెప్పలేదండి. ఆంధ్రకు 800, మైసూరుకు 600, మహారాష్ట్రీకు 400 ఇస్తూ further గా Arabian Sea లో వేయడం మంచిది కాదని అన్నారని చెప్పారు. రేపు clear గా details వస్తాయి. మన గవర్నమెంటుకు official గా కూడా తెలియజేశారు. బహుశా రేపు అది చేర వచ్చునేమో.

శ్రీ కొన్నేటి విశ్వనాథం: వారు అడిగినట్లుగా రెండు రోజులు ఈ చర్చకు time ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఆ రిపోర్టు అందిన తరువాత, అవసరమనుకొంటే చూస్తాము. నాకేమి ఆక్షేపణలేదు మళ్ళీ రెండు దినాలు ఉండడం ఎందుకా! ఏదో తృప్తికరంగా ఉంటే celebrate చేసుకోవచ్చునని, అయినా ఆ రిపోర్టు అందిన తరువాత, చూస్తాము. If there is a point for discussion it is for the speaker to allow the discussion.

శ్రీ ఓబుల్‌రెడ్డి: మనకు ఎంత తగ్గినట్లు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఆ details వచ్చిన తరువాత discuss చేసుకోవచ్చు. ఆ వంద T.M.C. వచ్చి ఉంటె సంతోష పడేవాళ్ళమే అనుకోండి.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64 VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. XXIII — Co-operation — Rs. 1,76,02,000/-

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం) : అధ్యక్షా, ఈ సహకార Demandను నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ నాడు మనరాష్ట్రంలో సహకారోద్యమం చాలావరకు అభివృద్ధి చెందినున్నా దనే విషయంలో ఎటువంటి అభిప్రాయ భేదాలు ఉండవని కొంటాను. గత రెండు పంచవర్ష ప్రణాళికల కాలములోను membership లోను, share capital విషయంలోను ఎక్కువ అభివృద్ధి చెందుతున్నాము. అయినప్పటికీ రుణాడు ప్రభుత్వం మీద ఒక ప్రత్యేకమైన బాధ్యత ఉన్నది. ఈ gold control order పడ్డిన తరువాత, సామాన్య ప్రజానీకం యొక్క credit facilities ఏ విధంగా దెబ్బతిన్నవి, పరిస్థితులు ఏ విధంగా మారుతున్నవి, దానివల్ల రైతాంగానికి ఏ విధంగా దెబ్బ తగిలినది అనే విషయాలు బహుశా Planning Commission జాగా ఆలోచన చేయలేదేమో ఆ ఉత్తరువులు చేయకముందు, అని అనుకొంటున్నాను, ఈ credit సహకారోద్యమం ద్వారా ఏర్పాటు చేయాలనేది ఆలోచించకుండా ఒకేసారి gold control తీసుకురావడం వలన గ్రామాలలోని రైతాంగం చాలా దెబ్బతింటుంది. ఇదివరకు సామాన్య ప్రజానీకం తమకు ఉన్న బంగారము తీసుకువెళ్ళితే, credit దొరికేది. ఈవేళ అదిలేదు. అందుచేత ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని గురించి ప్రత్యేకమైన శ్రద్ధవహించవలసి యున్నది. మూడవ పంచవర్ష ప్రణాళికానికి 200 కోట్లు రూపాయలు కావాలని అనుకొంటున్నాము. ఈ డబ్బు ఎక్కడనుంచి వస్తుందని మనం ఆలోచించాలి. Scheduled Banks నుంచి గాని, Reserve Banks నుంచి గాని, తెచ్చుకోడానికి ప్రజలకుకూడా ఈ సహకార బ్యాంకులు మాది అని వారికి ఒక నమ్మకం కలుగజేయడానికి మనం ప్రయత్నం చేయాలి. దానికి ముఖ్యంగా ఈ private lending ను అందుచేయాలి. దాన్నిగురించి కొద్ది వేళ క్రిందట నేనొక non-official resolution తీసుకువచ్చాను. అప్పుడు తిమ్మారెడ్డిగారు తప్పకుండా ఈ కానను తీసుకొని వస్తానని చెప్పారు. Private lending ఉన్నన్నాళ్లు కావలసిన డబ్బు ప్రజలనుంచిరాదు. కేవలం ప్రభుత్వం ఈ సహకార బ్యాంకులలోను, Reserve Bank లోను డబ్బు పెట్టడం కాకుండా,

ప్రజలు ఈ బ్యాంకు నాది, దీనివలన నాకు కావలసినడబ్బు నమ్మకంగా దొరుకుతుందని అనుకొన్నప్పుడే, తమవద్ద ఉన్న డబ్బును బ్యాంకులలో వేయడానికి అవకాశం ఉంటుంది. ఒకే channel ద్వారా ఈ డబ్బు ప్రజానీకానికి అందేటట్లు చూడాలి. కనుక private money-lending మ రెంటనే బందుచేసి రైతాంగానికి కావలసిన ధనం అంతా సహకార బ్యాంకులద్వారా వచ్చేటట్లు చూడాలి. దీన్ని గురించి ప్రభుత్వము ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఒకపారి కేంద్ర planning Minister గారు పలూరులో Co-operative సభలోమాట్లాడుతూ, ఈ డబ్బుఎక్కడ నుంచి వస్తుంది, Reserve Bank ఇస్తుందా అని వారు గట్టిగా అడిగారు. Reserve Bank ఇవ్వకపోతే, ఇంత పెద్ద schemes అన్నింటికి States మీద పడి మీరు ఈ కార్యక్రమాలో సాధించండి అంటె, డబ్బు లేకుండా ఏలాగు సాధిస్తారు అనేది వారు ఆలోచన చేయలేదేమో అనుకొంటాను. అందుచేత రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా శ్రద్ధవహించి ఈ విధంగా credit facilities ఈ బ్యాంకులద్వారా వీర్పాటు చేయడానికి పూనుకోవాలి. సహకారోద్యమంలో South India లో, మద్రాసు, ఆంధ్రకూడా చాలా విపరీతమైన అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకొంటున్నాయి. అందుకు దీనికి సంబంధించిన ఆఫీసర్లను, సహకారోద్యమంలో పనిచేస్తున్న పెద్దలకు మనము అభినందనలు అర్పించుకోవలసి యున్నది. మనఅదృష్టవశాత్తు దీంట్లో చాలామంది యోగ్యులు ఉన్నారు. అయితే, ఈ కార్యక్రమానికి కావలసిన డబ్బును సంపాదించే ఏర్పాటు మనంచేసుకోలేకపోతే, ఈ సహకారోద్యమం పూర్తిగా fail అయిపోయి, చానిపైన ప్రజలకు రోజురోజుకు విశ్వాసంపోయిన తరువాత, మళ్ళీ ఆ విశ్వాసాన్ని సంపాదించడం చాలాకష్టం. కనుక ఏ విధంగా చేయాలనేది మనం చూడాలి. తరువాత, marketing విషయంలోకూడా Marketing committies పెట్టారు, అయితే ఈ Co-operative movement మీద ఇతర Departments సంపూర్ణమైన విశ్వాసం చూపించడం లేదు అనేటటువంటిది అప్పుడప్పుడు రుజువు అవుతుంది. ఈనేళ essential commodities మాత్రమే కాకుండా controlled commodities కూడా ప్రజానీకానికి అందజేయాలి అన్నప్పుడు, ఈ సహకార సంఘాలద్వారా ఎందుకు అది ఇవ్వకూడదు అనేది ఆలోచించాలి. Private వ్యక్తులకు వ్యాపారస్థులకు ఇస్తున్న facilities సహకార సంఘాలకు ఇవ్వకుండాఉంటె, సహకారోద్యమం ద్వారా దేశాన్ని అభివృద్ధి చెందాలి అనేది కేవలం నినాదమే అవుతుంది తప్ప మన ఆశయం నెరవేరదు. కనుక ఇది శీఘ్రంగా ఆలోచించాలి మన ఆర్థిక శాఖామాత్యులు సహకారోద్యమానికికూడా మంత్రిగా ఉండడం చాలా సంతోషమైన విషయం. వారు ఒక సమగ్రమైన శాసనాన్ని రెండ్రి రోజులలోనే తీసుకొని వస్తారు. అప్పుడు ఈ కార్యక్రమాన్ని వీర్పాటు

చేసి, ప్రజలకు సహకార బ్యాంకులమీద నమ్మకం కలిగించి, ప్రజల దగ్గర ఉన్నడబ్బు అంతా కూడా ఆ బ్యాంకులలో ఉంచే విధంగా చేయాలని కోరుతున్నాను. తరువాత land mortgage Banks విషయంలో చాలా అవ్యవస్థ జరుగుతున్నది. తరుమాసాలు ఎందుకు అవస్థం శాఖాలో తెలియడంలేదు. అదేవిధంగా ఈ credit Societiesలో 600 మంది members ఉంటె, 400 మంది repay చేసి 100 మంది చేయకపోతే, అది overdue society అని ఎవరికి హక్కు లేకుండా ఉన్నది. అందుచేత individual credit దానికి పర్చాటుచేసి, తన డబ్బు తాను తీసుకోవచ్చునదే విధంగా, loan కు చెట్టుకోడానికి అవకాశం కల్పించే విధంగా ఈ సహకార Actలో మార్పులుచేయాలని కోరుతున్నాను. మనకు ఎగ్రికల్చరల్ ఫార్మింగ్స్ చాలా అవసరము. వాటిద్వారా మనం వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొనే దానికి అవకాశం ఉంది. కాని ఆ ఫార్మింగ్స్‌కు కావలసిన ధనం మనదగ్గర లేదు. గ్రామాలలో ఉన్న పరిస్థితులు, ప్రజల స్థితిగతులు ఢిల్లీలో ప్లానింగ్ కమీషన్‌లో ఉన్న పెద్దలు తెలుసుకోలేకుండా ఉన్నారు. వారు చాలా తెలివితేటలు కలవారై ఉండవచ్చును, కాని, గ్రామాలలో సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏవిధంగా ఉన్నదో, రైతుల పరిస్థితి ఏవిధంగా ఉన్నదో, వారు ప్రయివేట్ మనీలెండర్స్‌చేతుల్లో ఏవిధంగా నలిగిపోతున్నారో ప్లానింగ్ కమీషన్ మెంబర్స్ తెలుసుకొంటే, వారు తప్పక యీ సహకార ఉద్యమం బాగా చెరిగి అభివృద్ధి చెందటానికి తోడ్పడతారు. కాబట్టి వ్యవసాయంలో అనుభవం కలిగినవారిని, యీనాటి గ్రామాలలోని పరిస్థితులు తెలిసినవారిని కొందరిని ప్లానింగ్ కమీషన్‌లో ఉంచాలని కోరుతున్నాను. అప్పుడు యీ సహకార ఉద్యమం బాగా చెరగటానికి, అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుంది. భారతదేశ భవిష్యత్ బాగుండాలంటే రైతులే ప్రధానమంత్రిగా ఉండి, జవహర్ పండితుడు అయనకు సెక్రటరీగా ఉంటే బాగుంటుందని గాంధీగారు ఒకసారి చెప్పారు. వారు చెప్పినదాంట్లో ఉన్న అర్థం మనం గమనించాలి. మన పరిస్థితులు అర్థం చేసుకోలేని మనుష్యులు ప్లానింగ్ కమీషన్‌లో కూర్చుని "క్రెడిట్ సొసైటీలు స్థాపించండి; మార్కెటింగ్ సొసైటీలు పెట్టండి; కో-ఆపరేటివ్ ఫార్మింగ్స్ పెట్టండి; కన్జూమర్స్ సొసైటీస్ పెట్టండి" అని చెబుతున్నారేగాని, వాటికి అవసరమైన డబ్బు ఎక్కడనుండి వస్తుందో ఆలోచించటంలేదు. ఆ డబ్బు ఎక్కడనుంచైనా ఇప్పించటానికి వారు పర్చాటు చేస్తున్నారా అంటే లేదు. రిజర్వుబ్యాంక్ నుండి, షెడ్యూల్ బ్యాంక్స్‌నుండి కంత పర్సంటేజ్ మీరు కో-ఆపరేటివ్స్‌ద్వారా ప్రజానికానికి అందజేయాలని వాళ్ళు ఎందుకు చెప్పకూడదు? ఉన్న కొద్ది డబ్బులో మీరీకార్యక్రమాలన్నీ చేయండి అంటున్నారు. కాని, డబ్బులేక, యీ కార్యక్రమాలు సక్రమంగా నడవకపోతే ప్రజలలో అవిశ్వా

సం వర్ధనుతుంది, వ్యవసాయదేశమైన భారతదేశంలో కేవలం సహకారరంగం ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు జరగటానికి అవకాశాలున్నవి. మనం ప్రభుత్వరాష్ట్రంనుండి విడిపోయినతర్వాత — మనరాష్ట్రంలో సహకార రంగం బాగా అభివృద్ధి చెందింది; ఇంకా అభివృద్ధి చెందుతున్నది. దానికి తగ్గ మద్దతు మనకు ఇవ్వటానికి ఢిల్లీప్రభుత్వంవారు, రాష్ట్రప్రభుత్వంవారు వెంటనే పూనుకోవాలని కోరుతున్నాను. ఈ సహకార రంగమానికి పటిష్ఠంగా డబ్బు తీసుకురావాలన్నది యోచన చేయాలి; అని నేను సహకారశాఖామాత్యులను హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ప్రయివేట్ మనీలెండింగ్‌ను పూర్తిగా బందుచేసేటిగా రేపు తీసుకువచ్చే శాసనంలో పేర్కొటుచేయాలని కోరుతున్నాను. సహకారబ్యాంక్స్‌నుండి,షెడ్యూల్ బ్యాంకులనుండి, రిజర్వుబ్యాంకులనుండి, ఇమ్యూనిటీస్‌కార్పొరేషన్‌నుండి ఇంత పర్సంటేజ్ అని–ధనం సేకరించి సహకార రంగాభివృద్ధిద్వారా ప్రజానీకానికి అందజేసేటిగా మనం శాసనాలుచేసి అమలు జరిపినవాడే సహకార రంగం మన దేశంలో ముందుకుపోయి, సైద్ధాంతిక, సామాన్యప్రజానీకం అభివృద్ధి పొందటానికి అవకాశం ఉంటుంది. మనం ఇవాళ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ స్థాపన చేసుకొన్నాము. అది సంతోషించతగ్గ విషయము. అవి సైతులకు ఎంతో ఉపకారము చేస్తున్నవి. మనం హౌండ్‌లూమ్ ఇండస్ట్రీని కూడ ఎంతో అభివృద్ధి చేసుకొన్నాము. మినిస్టర్‌గారు యీ శాఖవల్ల ప్రశ్నోక్తమైన శ్రద్ధ వహించి, సైద్ధాంతానికి ఉపయోగపడేటట్లు రేపు రాబోయే బిల్లులో కొన్ని మార్పులు చేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎస్ చిన్నఅప్పలనాయుడు (పరవడ): అధ్యక్షా, సహకారశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకొన్నాను. కో-ఆపరేషన్ డెమాక్రసీని స్ట్రెంథెన్ చేస్తుంది. అందువల్లనే కో-ఆపరేషన్‌ను మనం ఒక లక్ష్యంగా తీసుకొన్నాము. ఇది మన పాలసీమాత్రమేకాదు, జీవితవిధానం అనుకొన్నాము. కాని కో-ఆపరేటివ్ ఫీల్డ్‌లో మాత్రం ప్రజాస్వామ్యం పోతున్నది. మినిట్స్‌బుక్ ఎవరిచేతిలో ఉంటుందో, వారిచేతిలో అధికారం శాశ్వతకాలం నిల్చిపోయి ఉంటుంది. దీనిని గురించి సెలక్ట్‌కమిటీ ఏమి చేసిందో నాకు బోధపడలేదు. కో-ఆపరేటివ్ ఫీల్డ్ అభివృద్ధిచెందాలంటే, ప్రజల అవసరాలు తీరాలంటే, "కో-ఆపరేటివ్" అనే మొక్కకు ప్రజాస్వామ్యం అనే గాలి, వెలుతురు పూర్తిగా ప్రసరింపజేయవలసిన అవసరం ఉంది. అందుకు అవసరమైన చట్టం చేయాలని మనవి చేస్తున్నాను. ప్రతిగ్రామానికి ఇంచుమించు ఒక ప్రయిమరీ సొసైటీ ఉన్నది. అవన్నీ కొన్నికొన్ని గ్రామాలలో ఓవర్‌డ్యూస్ అయిపోతున్నవి. దానికి కారణం వాటికి చెయిడ్ స్టాఫ్ లేక, అవి ఆనరరీస్టాఫ్‌తో పనిచేయడమే. గౌ. సభ్యులు ఎక్కువ

ఎఫెక్షన్ చేయకపోవటంవల్ల కొన్ని సొసైటీలు దివాళాతీసే పరిస్థితిలో ఉన్నవి. కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా ప్రజలకు సేవచేయవచ్చుననే ఉద్దేశ్యంతో అని స్థాపించటం జరిగింది. ఆవాడు, ప్రయిమరీ సొసైటీలో ఒక మెంబర్ డిఫాల్టర్ అయితే ఆ సొసైటీ మెంబర్స్ అందరికి లోన్ ఇవ్వకుండా బిల్ హెల్డ్ చేస్తూ ఉండేవారు. కాని, తర్వాత అలాకాకుండా, లోన్ తీసుకొనేవాడు, స్యూరిటీ ఉండేవారు ఇద్దరూ కలిసి లోన్ కంప్లీట్‌గా చేసేసినపుడు, వారికి తిరిగి చెమువెంటనే అప్పు ఇవ్వటానికి అవకాశం కలుగుతుందని చెప్పటం జరిగింది. ఆ విధంగా అవి రెండు సంవత్సరాలు చాలా జాగ్రత్తగా పనిచేయటం జరిగింది. కాని, తరిమిలాయీ సొసైటీలు ఒక్కొక్కటే చెనక్కు జారిపోవటం, మెంబర్స్ డిఫాల్టర్స్ అవటం జరిగింది. ఆ సొసైటీ సెంట్రల్ బ్యాంక్‌కు డిఫాల్టర్ అవటం జరిగింది. విశాఖపట్నంలోయీ సొసైటీలున్నప్రాంతంలో గత మూడు సంవత్సరాలనుండి వర్షాలులేక, సకాలంలో ఊడ్పులుగాక కరువు పరిస్థితి ఏర్పడిన కారణంగా, అక్కడి రైతులు తాము పట్టుకువెళ్ళిన డబ్బు—అప్పు — సకాలంలో సొసైటీలకు ఇవ్వలేకపోయారు. ఈ సంవత్సరం లోన్ రికవర్ చేయకుండా. ఇంటరెస్టు తీసుకోంటూ — ప్రిన్సిపుల్ ఎమౌంట్ వచ్చే సంవత్సరానికి చాయిచావేయమని ఆ సొసైటీస్ పాలకవర్గం సెంట్రల్ బ్యాంక్‌ను కోరగా, సెంట్రల్ బ్యాంక్ ఆవిధంగా మేము చేయడలచుకోలేదని, మేము రిజర్వుబ్యాంక్‌కు టవర్‌సుబ్ అయితే, వారు మాకు రావలసిన లోను బిల్ హెల్డ్ చేస్తారని, అందువల్ల మీరు తప్పనిసరిగా లోన్ వసూలుచేసి తీరవలసినదేనని, లేకపోతే మీ క్రెడిట్ కత్తిరిస్తామని చెప్పారు. ఆ విధంగా కత్తిరించటంకూడ జరిగింది. ఈ పరిస్థితుల్లో దావా వేయటం — అది డి. ఆర్. ఆఫీస్‌కు పంపిస్తే, వారు సేల్ ఆఫీసర్‌ను పంపించకుండా జాప్యం చేయటం జరిగింది. పంటలు పోయినపుడు,' గాలిచానలు, వరదలు వచ్చి పంటలు పాడైనప్పుడు ప్రభుత్వం శిస్తురెమిషన్ ఇచ్చినట్లుగా, యీ లోన్స్ ఇన్‌స్టాల్‌మెంట్స్ చెల్లింపును కూడ ఒక సంవత్సరంవరకు చాయిదా వేసినపుడే, ఆ సొసైటీలు సక్రమంగా నడవటానికి అవకాశం ఏర్పడుతుంది. లాంగ్‌టరమ్ లోన్స్ ఇవ్వటానికి ఎల్. ఎం. బిలున్నవి, మా జిల్లా లాండ్‌మార్ట్‌గేజ్ బ్యాంక్‌కు ఒక కోటి రూపాయలు ఇస్తామని చెప్పటం జరిగింది. వి.ఎల్.డబ్ల్యుస్ ద్వారా లోన్‌కు అప్లికేషన్స్ సబ్‌మిట్ చేయాలని చెప్పటం, ఆవిధంగా చాలామంది అప్లికేషన్స్ సబ్‌మిట్ చేయటం జరిగింది. కాని లోన్ ఇంతవరకు శాంక్షన్ కాలేదు. ఒక అప్లికెంట్ లోన్ పొందాలంటే— తన వంశవృత్తం మూడు తరాలనుండి ఉన్నది—తుచ్ఛంగా రికార్డుఅయి ఉండాలన్నారు. కాని సర్వే డిపార్ట్‌మెంట్ వారి ధర్మమా అని బాగా ఉన్న రికార్డులన్నీ తప్పుడు తడికగా తయారుచేయబడి, అర్హులైనవారికికూడ లోన్ రావటానికి అవ

శాళం చిక్కటంలేదు. L.M.Bs లో కూడ అప్పులు తీర్చుకోడానికి, మాగాణులు త్రవ్వుకోడానికి, భూములు బాగుచేసుకోడానికి యిస్తాము అని చెప్పారు. కాని దీనిమీలా మాగాణులు త్రవ్వుకోవేసందర్భంలో, ఎంత work చేశారో దాని valuation మీద డబ్బు యిస్తాము అని చెపుతున్నారు. అలాగే భూములు బాగుచేసుకోడానికి కూడ, ఇవ్వాళ ఒక application పెడితే సంవత్సరంవరకు దానికి దిక్కు లేకుండా పోతున్నది. ఒకరైతు మయ్యి త్రవ్వుకోవాలి అనుకొని ఎక్కడైనా అప్పుతెచ్చుకొని ఈలోపల మయ్యి complete చేసుకుంటే ఎప్పుడో మయ్యి త్రవ్వుకున్నావు మా కంటి ఎదురుగా మయ్యి త్రవ్వలేదు అన్న సందర్భాలు ఎన్నో కన్పిస్తున్నాయి. 100 కి 10 loans sanction అయితే అందులో 1, 2 రైతులు విడిచిపెట్టడం జరుగుతున్నది. Blocks లో subsidy wells కు loans యిచ్చేటప్పుడుకూడ భూమి తనఖా ఉంచుకొని loans యిస్తున్నప్పటికి కొన్ని చర్యలు చాళ్ళ పెత్తిమీద రుద్దడం చాల అసందర్భం అని మనవిచేస్తున్నాను. ఇటువంటి ఆటంకాలు ఏమి లేకుండా విరివిగా loans యిచ్చాలని Subsidy wells కు యిచ్చిన loan లో 1/4 అయినా subsidy క్రింద treat చేయవలసిందని, ఇది రైతులమీద ఒక incentive గా పని చేస్తుందని మనవి చేస్తున్నాను. Agricultural implements ఎక్కడా Societies లేవు.

(Mr. Deputy Speaker in the Chair.)

ఇవి చాల అవసరం. రైతులకు agricultural implements కావాలంటే ఎక్కడో marketing society అకు 15, 20 మైళ్లదూరం పోవలసి ఉంటుంది. అక్కడనుంచి తెచ్చుకోవడం కష్టం. ఇప్పుడు బ్లాకులు పేర్చాలైవాయి కనుక ప్రతి బ్లాకులో ఒక Agricultural implements' society పెట్టి తద్వారా ఇనుము, implements అన్ని రైతులకు అందుబాటులో ఉంచేటట్లు చేయాలి. District Agricultural Officer, 30, 40 మైళ్ళ దూరంలో ఉన్న Society కి బండి పట్టాలకొరకు permit యిస్తే, ఇక్కడనుంచి రైతు బండి తోలుకువెడితే అక్కడి dealer మాదగ్గర stock లేదు వెళ్ళిపొమ్మని అంటున్నాడు. ఇటువంటి యిబ్బందులన్నీ రైతు పడకుండా ఉండాలంటే ప్రతి బ్లాక్‌లో పొనైటీలు స్థాపించాలని మనవిచేస్తున్నాను.

Sri E. Ayyapu Reddy: The hon. Member who opened the Debate catalogued a list of vices existing in the Department. The catalogue is so full that it is very difficult to add anything further to that. The catalogue is a list of vices existing in the human nature itself and to attack the Department on account of what is incurable in the human

nature cannot be proper. At the same time, as everbody knows, eternal vigilance is the price of liberty and that applies with greater force to the Cooperation Department. The existing laws and the existing functioning of the Cooperation Department is such that it is easy for the clever crook, the intelligent cheat to cheat societies and make good escape from the rigour of the law. In my humble experience as a lawyer I had the fortune or the misfortune of defending some of the cheats. I once defended a gentleman who had cheated a cooperative socsety to the tune of Rs. 25,000. He had escaped and had an honourable acquittal. I have also defended some presidents of cooperative societies who, I was fully convinced, were cheats but against whom it was not possible for the Department to lay their hands. And the rigour of the law is not felt in the Cooperative department. One of the main reasons is that with the existing system of functioning of the societies it is not possible to fix the responsibility on any particular gentleman and moreover the system of supervising and the functioning of the societies are absolutely bad. Whenever a Cooperative Inspector has to investigate into misappropriation of funds, he has to follow an elaborate procedure and obtain sanction and then the Department itself has to lodge a complaint to the Police and the Police in their turn has to investigate and then lay the charge. And this is resulting in all the culprits escaping scot-free and not getting convicted. If the facts and figures are honestly placed, I will not wonder if the societies have been cheated to an extent of more than one crore of rupees. That is why I have a suggestion to make. It is necessary for the Department to have Police officers of their own. I do not mean that these police officers must be from the regular Police line, the department must have a specially recruiuted and trained cadre whose business it must be to supervise the fanctioning of these societies from day to day or from month to month. This cadre must have

experts in detection work and also they must have special training. They must have special powers to deal with the erring office bearers immediately; they must be given powers to prosecute the cases themselves. Now the system of entrusting the prosecution to the Police officials involves delay and is bad and therefore necessary reform will have to be introdueed in that respect.

One more point about rural indebtedness. Even in 1956, the Congress Legislature Party thought of imposing a moratorium on agricultural indebtedness. Evidence of agricultural indebtedness is so great that inspite of the rapid spread of our cooperative movement it has not touched even the fringe of the problem. Ninety per cent of our agriculturists are victims of usurious money lender. The present existing cooperative credit system is not functioning. The Land Mortgage Banks have become almost impossible of access. It is easier to reach Mt. Everest rather than get money from the Land Mortgage Banks. No doubt it is stated that there are 114 or 120 Land Mortgage Banks in the State. This is not sufficient. We require one thousand banks if we really want to relieve rural indebtedness. And the present system of giving loans in the Land Mortgage Banks must somehow or other be rapidly changed so that an applicant gets his loan application sanctioned and money given to him at least within four months after his application is filed. Otherwise most of the genuine cases, they find it difficult to get money from these Banks and are driven to get loans from usurious money lenders.

With reference to the present system of elections to the societies, it is necessary to introduce some law which prevents a man seeking re-election for the third time or even for the second time. Some of the institutions have become the pocketboroughs of individuals and when once he becomes a president of a society he is always the president of the society with the

resulting curious position of a president presiding over his election; he calls for nominations, the membership is entered or diverted according to his convenience and he is made the judge of his own case and seeks re-election. It is therefore necessary to introduce some law by which a person who is seeking election or position as an office-bearer of a society must never preside over it. The Revenue Divisional Officer or the First Class Magistrate may be requested to preside over the elections and moreover no person who has acted for two terms must be allowed under any circumstances to come into some position. Then most of the evils that are now existing will disappear.

Sri K. Brahmananda Reddy: To be applied to the Assembly Members also?

Sri E. Ayyapu Reddy: It all depends upon adult franchise and fortunately adult franchise has proved to be very salutary and the common man has greater common sense which no other person has.

Mr. Deputy Speaker: At one time it was also discussed.

Sri E. Ayyapu Reddy: But as we know in practice there are a number of presidents who have continued to be presidents for 15 years, 20 years or 30 years and when once he is a president the Minute Book is in his hands and he gets himself re-elected. That is a common thing.

I have one other suggestion with reference to the cooperative societies functioning under the small scale industries. We do not know what are the products they have produced. So far we have heard of investments on these societies, but we have never heard of any products coming from these cooperative societies. The existence of bogus societies is a wellknown fact. In fact, the late

Mr. Pallam Raju was averse to giving any aid to any society as he was of the view that most of these societies were bogus. I was also requesting that these bogus societies should be demolished and removed. It is therefore necessary as I suggested earlier to create a vigilance cadre for the cooperative department which is all powerful and which is specially trained and which supervises and controls the functioning of these societies from day to day so that the bogus societies do not function. If these malpractices which are existing in the Department are to be removed speedily, at any rate a number of small dexterous operations are necessary to keep this Cooperative Department trim and healthy. I hope the hon. Finance Minister is quite capable of performing all these operations.

శ్రీ రామువుడు (అనగాం): అధ్యక్షా, కేంద్ర సహకార బ్యాంకుయొక్క ఎన్నికలు సరిగా జరగడంలేదు. దానిలో చాలా లోపాలున్నాయి. ఆ అధ్యక్షుడే ఎన్నికలను నిర్వహించడం జరుగుతున్నది. వారు గాకుండా ఎన్నికలను యితర వుద్యోగులద్వారా జరిపించడం మంచిదని మనవిచేస్తున్నాను. ఎన్నికల విధానంలో కూడా చాలా చిక్కులు కనబడుతున్నాయి. వీటిని సవరించవలసినదిగా కోరుతున్నాను.

1962-63 వ సంవత్సరంలో చేనేత సహకార సంఘాలకు రిజర్వుబ్యాంకు నుండి మంజూరుచేసిన అప్పులు 122 లక్షల 71 వేల రూపాయలు. 1963-64 వ సంవత్సరానికి 164 లక్షల 74 వేలు కేటాయిస్తున్నారు. చేనేతలోద్దు పథకాలకు సంబంధించి 42 లక్షలు కేటాయిస్తున్నారు. సహకార సంఘాలు, మార్కెటింగు సంఘాలు, చేనేతలోద్దు సిబ్బంది అన్నింటికి కలిపి 88.85 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇందులో సిబ్బందికి నూటికి 51 వంతులు అయితే ప్రజల అవసరాలకు మాత్రం 49 వంతులు ఖర్చు చేస్తున్నారు. ఇది వివిధంగా సమంజసంగా వుందో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

జాయింట్ రిజిస్ట్రార్ తో సెక్ రెడ్డిగారిపై అవినీతి చేరారోపణ సి. ఐ. డి. రంగయ్యనాయుడుగారు పంపిన రిపోర్టు ముఖ్యమంత్రిగారి విచారణలోవున్నట్లుగా

తెలుస్తున్నది. ఈ జోసెఫ్ రెడ్డిగారిపై ఎన్నో కేసులు వున్నాయి. ఈయన చాలా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు. ఈ సంఘాలలో చాలాచోట్ల ఐక్యం కల్పించుకుంటున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గమైన జనగాంలో వారు ఒకపారి వచ్చినప్పుడు అక్కడి చేనేతసంఘ మేనేజింగ్ కమిటీవారు 'అయ్యా మాపేర్ చాలనీ కట్టించారు. కాని ఆ కట్టడాలు సరిగా కట్టలేదు, కూలిపోతున్నవి' అని చెప్పారు. అవి వాలుగు లక్షల రూపాయిల ఖర్చుతో కట్టారు. వానయోగ్యంగా మాత్రం లేవు. ఆమాట చెప్పినందుకు ఆయనకు చాలా కోపం వచ్చింది. 'ఎప్పుడు వచ్చినా మీరు యిటువంటివే చెబుతుంటారు. మీరు కమ్యూనిస్టులు గనుక ఈవిధంగా చేస్తున్నారు. ప్రతిదానికి వాదోపవాదాలకు దిగుతారు, అవలు మీసొసైటీ లెక్కలు చూడాలి' అని వెంటనే తమ వెంటవున్న వుద్యోగులతో వాటిని తీసుకుని వీరో చిన్నచిన్న పొరబాట్లను వాటిని చూపి వెంటనే షో-కాజ్ నోటీసు పంపించారు. ఆ తరువాత వానిని సూపర్‌సీడ్ చేయడంకూడా జరిగింది. దీనికి కారణం క్రిందటి ఎన్నికలలో తమ పార్టీవారు చాలేదని మనస్సులో కోపం. అది యీ విధంగా చూపిస్తున్నారు, ఆ కారణాలతో సొసైటీలను సూపర్‌సీడ్ చేయడమైతే అంతకంటే పెద్దపెద్ద పొరబాట్లు చేస్తున్న సొసైటీలు అనేకం వున్నాయి. వరంగల్లు జిల్లాలో గూడూరువ్వ అనే సొసైటీ వుంది. అక్కడ యిటువంటి కేసులు అనేకం వున్నాయి. ఏమిచేస్తున్నారు! అన్నిచోట్ల మరి నిష్పక్షపాతంగా ఎందుకు వ్యవహరించరు. ఇటువంటి వుదాహరణలు యింకా అనేకం యివ్వవచ్చు. ఆ షో-కాజ్ నోటీసు యితర వివరాలు వావద్ద వున్నాయి. వాటిని సహకారశాఖామంత్రిగారికి తమద్వారా పంపుతున్నాను. వాటిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈవిధమైన పక్షపాతం చూపుతుంటే యింక సహకారం ఎక్కడ వుంటుంది? మొన్న ముఖ్యమంత్రిగారే యీ సహకార సంఘాలన్నీ కేబినెంఘాలుగా మారాయని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలిసికూడా ఏ సంఘం సక్రమంగా పని చేస్తుందో దానిని సూపర్‌సీడ్ చేయడం, అక్రమంగా ప్రవర్తించేవారిని పూరుకొనడం సరియైన విధానం కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రేపు 25-3-1963 వ తేదీ ఉదయం 8.30 గంటలకు సమావేశమవుదాము.

1-30 P. M. The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 25th March, 1963.

అనుబంధం

1962–63 లో ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో సహకార శాఖ నిర్వహణను, సహకారోద్యమ వ్రధానాంశాలను గురించిన వివరణ :—

సహకారోద్యమం వివిధ రంగాలలో క్రమాభివృద్ధి చెందుతూనే వున్నది. సహకార పరపతి, మార్కెటింగు, ప్రాసెసింగు, వ్యవసాయం, వాడకందార్ల సహకార సంఘాలు మొదలైనవాటి అభివృద్ధి పథకాలను రూపొందించి అమలుపరచడంలో గత కొద్ది సంవత్సరాలుగా సహకార విధానంలో ఏర్పడిన కొత్తరీతులను దృష్టిలో వుంచుకొనడం జరిగింది సహకార సంఘాలు ప్రత్యేకయోగం కోసం తమ కార్యక్రమాలను విస్తృతం చేసుకొనేటందుకు వీలుగా ప్రభుత్వం వాటికి ఆర్థిక సహాయం,గ్యారంటీలు, కన్సెషన్లు మొదలైన ఇతర సౌకర్యాలు కల్పిస్తూనే వచ్చింది. సహకార సంఘాలకైకూడా ప్రస్తుత అవాంతర పరిస్థితి ప్రభావం ఉంటుంది. ఉత్పత్తిని అధికం చేయడంలోను, ధరలను అదుపులో పెట్టడంలోను ఈ సంఘాలు మరింత ప్రముఖపాత్ర వహించ వలసివున్నది. అందువల్ల సహకార పరపతి, మార్కెటింగు, వ్యవసాయం, వాడకందార్ల సహకార సంఘాలు—ఈ రంగాలలో ప్రత్యేక శ్రద్ధవహించ వలసివున్నది. సహకార కార్య కలాపాల ప్రగతిని గురించి, కార్యక్రమాలను గురించి దిగువ పేరాలలో సంగ్రహంగా వివరించడం జరిగింది :—

వ్యవసాయ పరపతి.

కార్యక్రమం, ప్రగతి :— మనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం కావడం వల్ల పరపతి రంగంలో సాధించిన ప్రగతికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ద్వితీయ ప్రణాళికాంతం వాటికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యత్వం 15.89 లక్షలుండగా, తృతీయ ప్రణాళికాంతానికి, ఈ సభ్యత్వాన్ని 40 లక్షలకు పెంచటకు సహకార సంఘాలు వీటా పనకూరుస్తున్న స్వల్పకాలిక, మధ్యకాలిక పరపతి స్థాయి 1960–61 లో రూ. 18.50 కోట్లు వుండగా తృతీయ ప్రణాళిక చివరి సంవత్సరానికి దానిని రూ. 60 కోట్లకు పెంచాలని సహకార రంగానికి సంబంధించిన తృతీయ ప్రణాళిక ఉద్దేశిస్తున్నది. ఈ లక్ష్యాల ప్రకారం కర్షక కుటుంబాలలో 66 శాతం కుటుంబాలను సహకార రంగంలోకి తేవడం జరుగుతుంది. వారి పరపతి అవసరాలలో 80 శాతం వరకు తీరగలవు.

అవసరమైనచోట్ల క్రొత్త గ్రామ సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో ఇప్పటికి 92 శాతం గ్రామాలు సహకార రంగం క్రిందికి వచ్చాయి. ఈ సంఘాల న్నిటి సభ్యత్వం 19 లక్షలకు పైబడి వుంది. ఇది గ్రామీణ కుటుంబంలో దాదాపు 86 శాతం. ఈ సంవత్సరాంతానికి మొత్తం సభ్యత్వం 21 లక్షలకు పెరగ గలదని

ఆశించబడుతున్నది. 1961-62లో సభ్యులకు అందజేసిన స్వల్పకాలిక, మధ్యకాలిక పరపతి సౌకర్యాల మొత్తం రూ. 20 కోట్లు. కాగా ఈ సంవత్సరం రు. 23 కోట్ల మేరకు రుణాలు ఇవ్వడమవుతుందని ఆశించబడుతున్నది. వచ్చే సంవత్సరం సభ్యత్వం 4 లక్షలు పరపతి మొత్తం రూ. 26 కోట్లు చేయాలని లక్ష్యం. ప్రగతిలో అంత వేగం లేకపోయినా అది స్థిరంగా సాగుతున్నది. సహకారోద్యమం ప్రజల ఉద్యమం కావడంవల్ల, పరపతి అవసరాలకు సంబంధించి సభ్యులనుంచి, రిజర్వు బ్యాంకునుంచి లభించే ద్రవ్యం పరిమితమైంది కావడంవల్ల అంత కంటె వేగంతో సాగడం కష్ట సాధ్యమవుతుంది. అయినప్పటికీ సహకార సంఘాలు తమ కార్యకలాపాలను క్రమేణా విస్తృతం చేసుకోవడం కోసం విధి రకాలుగా పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. సహకార పరపతి సంఘాలను అభివృద్ధిచేయడానికి తీసుకొన్న చర్యలలో కొన్నిటిని దిగువ తెలుపడం జరిగింది...

సహకార పరపతి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి తీసుకొన్న చర్యలు :—

సంఘాలను పటిష్ఠం చేయడం :— రెండవ ప్రణాళికలోని 6,000 సంఘాలకు తోడు మూడవ ప్రణాళికా కాలంలో మరో 4,000 సంఘాలను పటిష్ఠం చేయడానికి తలపెట్టబడింది. 1961-62 లో 750 అదనపు సంఘాలను పటిష్ఠం చేయడానికి పూనుకోవడం జరిగింది. అవి సేవా సహకార సంఘాలుగా సమర్థవంతంగా పని చేసేటట్లు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. 1961-62 లో 1,628 గ్రామ సంఘాలు సేవాకార్య క్రమాలను చేపట్టాయి. రూ. 195 లక్షల విలువగల ఎరువులు మొదలైన వాటిని సభ్యులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చేరిన ప్రతి సంఘానికి అయిదేండ్లపైద రూ. 900/-ల సబ్సిడీ ఈయబడుతున్నది. సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు వాటిని ప్రోత్సహించి వాటిని సక్రమంగా నిర్వహించగలిగేట్లు చేయడం కోసమే ఈ సబ్సిడీ. సంఘాలన్నీ ఈ ఆశయాన్ని సాధించ గలిగేట్లు చేసే నిమిత్తం సేవా కార్యక్రమాలు చేపట్టనిచే రెండవ సంవత్సరం నుంచి సబ్సిడీ ఉపసంహరించ బడుతుందని ఒక మరతు పెట్టబడుతున్నది. ఎన్నో సంఘాలు సేవా కార్యకలాపాలను పూనుకోవక పోవడంతో వాటిని ఈ కార్యక్రమం నుంచి తొలగించవలసివచ్చింది. డబ్బు, ట్రాక్టరీ, వరపతి వంటి ఇబ్బందులే ఇందుకు కారణం. ఈ యిబ్బందులను అధిగమించి ఎక్కువ సంఘాలు సేవా కార్యక్రమాలను చేపట్టాయి. గ్రామాలలో కర్షకుల అవసరాలను తీర్చగలిగేట్లు చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి.

ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయడం :—

గ్రామ సహకార సంఘాలు ప్రణాళిక క్రింద విస్తృత పరపతి కార్యక్రమాలను నిర్వహించడానికి వీలుగా వాటి ఆదాయమార్గాలను అభివృద్ధిచేసే ఉద్దేశ్యంతో

చాటా మూలధనాన్ని, డిపాజిట్లను పెంచించటానికి లక్ష్యాలను నిర్ణయించటం జరిగింది. 1961-62 ఆఖరుకు గ్రామ సంఘాలలో ఉన్న సభ్యుల చాటా మూలధనం రూ. 4 కోట్లు డిపాజిట్ల మొత్తం రూ. 0,98 కోట్లు. 1968-84 ఆఖరుకు చాటా మూలధనాన్ని 5 కోట్లకు, డిపాజిట్ల మొత్తాన్ని రూ. 2 కోట్లకు పెంచాలని సంకల్పించబడింది.

ప్రభుత్వ భాగస్వామ్యం

సహకార పరపతి విషయాలకు సంబంధించిన నిపుణుల సంఘం చేసిన సిఫార సును పురస్కరించుకొని ప్రభుత్వం గ్రామ సహకార సంఘాల చాటా మూలధనానికి విరాళం సెల్లించడానికి సమ్మతించింది. ప్రస్తుతానికి, పరిమిత బాధ్యతగల సంఘాలకు మాత్రమే ప్రభుత్వం విరాళమిస్తున్నది. త్వరలోనే సమగ్ర సహకార సంఘాల బిల్లును సభవారు ఆమోదించినమీదట ఈ సహాయం బాధ్యతా పరిమితిలేని పెక్కు సంఘాలకు విస్తరింపజేయ బడుతుంది. ఆ బిల్లులో ఇందుకు అవసరమైన నిబంధన చేయబడింది.

ద్రవ్య సహాయం చేసే బ్యాంకుల ఆదాయ మార్గాల అభివృద్ధి :—

ద్రవ్య సహాయ సంస్థలుగా వ్యవహరిస్తున్న ఎపెక్స్ కేంద్ర సహకార బ్యాంకుల ప్రణాళిక క్రింద పరపతి లక్ష్యాల సాధించడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. 30-6-1962 నాటికి మొత్తం నిర్వహణ మూలధనం అపెక్స్ బ్యాంకుల విషయంలో రూ. 24 కోట్లు, కేంద్ర సహకార బ్యాంకుల విషయంలో రు. 91 కోట్లు దాటింది. ఈ బ్యాంకులు డిపాజిట్లు రూపేణా రు. 8.88 కోట్ల మేరకు పొదుపు చేయించ గలిగాయి. 1968-84 ఆఖరుకు మొత్తం డిపాజిట్లను దాదాపు రు. 12 కోట్లకు పెంచాలని సంకల్పించ బడింది. ఆర్థిక సంబంధమైన పరిస్థితులవల్ల ఈ రంగంలో జాయింటు స్టాకు బ్యాంకుల నుంచి, ఇతర సంస్థలనుంచి వస్తున్న పోటీవల్లా, సహకార బ్యాంకులు గణనీయమైన అభివృద్ధి సాధించడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని పరిశీలించి, సహకార అపెక్స్ కేంద్ర బ్యాంకుల లోని దీర్ఘ కాలిక డిపాజిట్ల విషయంలో గ్యారంటీ ఇవ్వడానికి ప్రభుత్వం ఇటీవలే సమ్మతించింది. సహకార బ్యాంకులు తమ డిపాజిట్లను బాగా పెంపుచేసుకొని తద్వారా పరపతి సౌకర్యాలను విస్తరింప జేయడానికి ఈ చర్య తోడ్పడుతుంద నడం నిస్సందేహం.

ద్రవ్య సహాయంచేసే బ్యాంకులో ప్రభుత్వ భాగస్వామ్యం, రిజర్వు బ్యాంకు నుంచి లభించే పరపతి.

31-8-1962 నాటికి అన్ని స్థాయిలలోను వ్యవసాయ పరపతి సహకార సంఘాల చాటా మూలధనానికి ప్రభుత్వం మొత్తం రు. 2,42 కోట్ల విరాళ

మిచ్చింది. ఈ సంవత్సరం కేంద్రభూమి తవళా బ్యాంకుతోసహా అన్నిస్థాయిలలోని సహకార పరపతి సంస్థలకు వాటా మూలధనం క్రింద మరో రు. 65 లక్షలమేరకు విరాళమిస్తున్నది. అదే విధంగా 1963–64 బడ్జెటు అంచనాలలోకూడ 65 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ సహాయంవల్లను, తమ సొంత ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవడానికిగాను స్వయం కృషితోను ఈ అపెక్స్ బ్యాంకులు, కేంద్ర బ్యాంకులు పాగించే కృషివల్లను అవి రిజర్వు బ్యాంకు నుంచి పరపతి పొందగలుగుతున్నాయి. ఈ పరపతి సహాయంతో వ్యవసాయ పనులకు, పంటల క్రయ విక్రయాలకు క్రమాధికంగా ద్రవ్య సహాయం చేయడానికి వీలు కలుగుతున్నది. 1962–63లో రిజర్వు బ్యాంకుమంచి సంపాదించిన మొత్తం పరపతి దాదాపు రు. 18 కోట్లు.

దీనికితోడు, మార్కెటింగు సహకార సంఘాలద్వారా ఎరువులు పంపిణీ చేసే పథకాన్ని నిర్వహించే నిమిత్తం రెండు అపెక్సు సహకార బ్యాంకులకు ప్రభుత్వ గ్యారంటీపై స్టేట్ బ్యాంకు నుంచి రు. 3.80 కోట్ల పరపతి లభించింది. కావులు ద్రవ్యడం, భూములకు చిన్నచిన్న అభివృద్ధులు చేయడంద్వారా వ్యవసాయోత్పత్తిని అధికంచేసే నిమిత్తం మధ్య కాలిక అప్పుల గిరాకీ పెరగడాన్ని గుర్తించినవై సహకార సంఘాలు అలాటి పరపతిని క్రమాధికంగా కలుగజేస్తున్నాయి. రిజర్వు బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో, 1961–62 లో రు. 126 లక్షల మేరకు మధ్యకాలిక రుణాలివ్వబడ్డాయి. ఈ సంవత్సరం మరో 170 లక్షల మేరకు అలా అప్పులివ్వాలని సంకల్పం.

నిర్వహణ సహాయం :— ప్రణాళికక్రింద విస్తృత పరపతి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందువల్ల పర్యవేక్షణ పని అధికమైంది. ఈ పని నిర్వహణకు గాను కేంద్ర బ్యాంకులు నియమించిన అదనపు పర్యవేక్షణ సిబ్బందికి, నిర్వహణ అదనపు సిబ్బందికి అయ్యే ఖర్చుక్రింద వాటికి ద్రవ్య సహాయంకూడా అందజేయబడుతున్నది. కేంద్ర బ్యాంకులు మార్కెటింగు సంఘాల ప్రధాన కార్యస్థానాలలో పెక్కు శాఖలను నెలకొల్పుతున్నాయి. ఈ శాఖలు ఆ యా ప్రాంతాలలోని గ్రామ సంఘాలకు తోడ్పడడమే కాకుండా తమ బ్యాంకులు స్థానికంగా డిపాజిట్లు సేకరించడానికి, పరపతి సౌకర్యాలకు, క్రయ విక్రయాలకు మధ్య కట్టుదిట్టమైన సమన్వయం కల్పించడానికి కూడా తోడ్పడతాయి. ఇప్పటికి నలభై కొత్త శాఖలు ప్రారంభించబడ్డాయి. ప్రభుత్వం వాటికి మూడేళ్ళపాటు సబ్సిడీ అందజేస్తున్నది.

పాడుబోకీ రిజర్వులకు వేరుగా యిచ్చే గ్రాంట్లు:— మూడవ ప్రణాళికలో పరపతికి సంబంధించి ఒక ముఖ్య కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమంక్రింద ప్రభుత్వం గ్రామ సహకార సంఘాలకు, కేంద్ర సహకార బ్యాంకులకు స్పెషల్ పాడుబాకీ రిజర్వులక్రింద వేరుగా గ్రాంటులు యిస్తుంది. ఒకసంవత్సరంలో ఆ క్రిందటి

సంవత్సరం యిచ్చిన ఋణాలకు మించి సహకార సంఘాలు అదనంగా యిచ్చిన ఋణాలలో శాతం, కేంద్ర సహకార బ్యాంకులు అదనంగా యిచ్చిన ఋణాలలో ఒక శాతం చొప్పున ఈ గ్రాంటులు యివ్వబడతాయి. అలా యివ్వడంవల్ల, సహకార సంఘాలు సమాజంలోని లేమి వర్గాలకు కూడా సరిౖనంధంగా ద్రవ్యసహాయం చేసేందుకు వాటిని ప్రోత్సహించినట్లు అవుతుంది. 1961-62 లో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమంక్రింద పశ్చిమ గోదావరి జిల్లాలోని సహకార సంఘాలకు, కేంద్ర బ్యాంకులకు రూ. 0.80 లక్ష మేరకు అలాటి గ్రాంటులు యివ్వబడ్డాయి. 1962-63 లో రూ. 10.03 లక్షల మొత్తం పంచబడుతున్నది. 1963-64 సంవత్సరానికి రూ. 11 లక్షలు మొత్తం కేటాయించబడింది.

అపెక్సు బ్యాంకుల విలీనం:— ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకును, హైదరాబాదు సహకార అపెక్సు బ్యాంకును విలీనం చేయడానికిగాను ఒక బిల్లు సభలో ప్రవేశ పెట్టబడింది. ఈ సమావేశంలోనే దానిని ఆమోదించడం జరగవచ్చు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్యాకేజీ పథకం:—సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ప్యాకేజీ పథకం) పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు జరుగుతూ వుంది. ఉత్పత్తి ప్రణాళికలను ఆధారం చేసుకొని సకాలంలో తగిన పరపతి సౌకర్యాన్ని కల్పించడంలోను, మేలురకం విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక పదార్థాల వంటి ఉత్పత్తి సాధనాలను పరఫరా చేయడంలోను పరపతి సౌకర్యాన్ని, వ్యవసాయోత్పత్తిని నిల్వచేసి, విక్రయించడంలో సమన్వయపరచడంలోను సహకార సంఘాలు ఈ జిల్లాలో ప్రముఖపాత్ర వహిస్తున్నాయి.

ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కేంద్ర బ్యాంకులు, వ్యవసాయదారులకు అవసరమైన నిధులు సమకూర్చడానికి పిలుగా రిజర్వు బ్యాంకు, మొత్తం మీద రూ. 866.24 లక్షల మేరకు స్వల్పకాలిక పరపతి సౌకర్యాలు మంజూరు చేసింది. అందులో రూ. 71.48 లక్షలకు ప్రభుత్వ గ్యారంటీ ఉంది. ఈ పథకంక్రింద ప్రస్తుతం ఈ జిల్లాలో 248 సంఘాలు పని చేస్తున్నాయి. 141 డిపోలద్వారా 1962 ఖరీఫ్ సీజనులో 28,740 మణుగుల మేలురకం విత్తనాలను 15,818 టన్నుల ఎరువులను ఇవి పంపకం చేశాయి.

ఈ ప్రాంతంలో ఇదివరకే 65 గిడ్డంగులున్నాయి. వీటికి అదనంగా సహకార సంఘాలు, 72 గిడ్డంగులు నిర్మించుకొనడానికి ఆర్థిక సహాయాన్నికూడా ప్రభుత్వం చారు ఇచ్చారు. ఈసంవత్సరంలో మరో 10 గిడ్డంగుల నిర్మాణంలోతోడ్పడేటందుకు ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. అవసరాలన్నిటిని తీర్చడానికిగాను ఈ ప్రాంతంలో మొత్తం 250 గిడ్డంగులను నెలకొల్పాలని అత్యం. జాతీయ సహకార ఆభివృద్ధి గిడ్డంగుల బోర్డు నియమించిన పరిశీలక బృందంవారు ఇటీవల ఈ ప్రాంతాన్ని

సందర్భించి కొన్ని సిఫార్సులు చేశారు. ఆ సిఫార్సుల ననుసరించి పరపతి సౌకర్యా లకు క్రయ విక్రయాలకు సంపూర్ణ సమన్వయం సాధించేటందుకు చర్యలు కూడా తీసికొనబడుతున్నాయి.

దీర్ఘ కాలిక పరపతి

ప్రగతి:— వ్యవసాయదారులకు దీర్ఘకాలిక పరపతి సౌకర్యాలు కల్పించేం దుకు రెండవ ప్రణాళిక ఆఖరుకు 104 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులున్నాయి. ఇటీవలనే మరో 14 క్రొత్త బ్యాంకులు వెలికొల్పబడ్డాయి. వీటితో మొత్తం బ్యాంకుల సంఖ్య 118కి చెరిగింది. ఈ బ్యాంకులు ప్రతిపీమా యిచ్చేరుణాలు ఆధిక మోతాదు వున్నాయి. 1955-56 లో రూ. 62 లక్షలు యివ్వగా 1961-62 లో ఆ మొత్తం రూ. 802 లక్షలకు చెరిగింది. 1962-63 కు పెట్టుకున్న లక్ష్యం 945 లక్షల రూపాయలు కాగా యింతవరకూ 287 లక్షల మేరకు రుణాలివ్వడం జరి గింది. 1963-64 లో రూ. 480 లక్షల మేరకు పరపతి సౌకర్యాలు కల్పించాలని లక్ష్యం. ఈ లక్ష్యం నిర్వాణంలో వున్న అనేక నీటిపారుదల ప్రాజెక్టులక్రింద ప్రాంతా లను సాగు క్రిందికి తీసుకుని రావడానికి పర్యాప్తమైన కార్యక్రమానికి అనువుగా వున్నది.

ప్రభుత్వం నుంచి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి పరపతి సౌకర్యాలు:— కేంద్ర భూమి తనఖాబ్యాంకు తన రుణాల కార్యక్రమాన్ని అమలు పరచడానికి వీలుగా ప్రభుత్వంవారు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వీటా స్వల్పకాలిక పరపతి సౌకర్యాన్ని కలుగచేస్తున్నారు. ప్రభుత్వంవారు 43 లక్షల రూపాయలను, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 100 లక్షల రూపాయలను ఇస్తున్నారు. ఇది చాలకపోవ డంచేత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చే నగదు సౌకర్యాన్ని కొనసాగుతూ ఉండే గ్యారంటీ ప్రాతిపదికమీద 200 లక్షల రూపాయలకు పెంచే ప్రతిపాదన పరి శీలనలో వున్నది.

డిబెంచర్లకు ప్రభుత్వ గ్యారంటీ :— డిబెంచర్లు జారీచేయడం ద్వారా నిధులను సమకూర్చుకొన్న తరువాత ఈ స్వల్పకాలిక రుణాలు ప్రతీ వీటా తిరిగి చెల్లింప బడుతూ వున్నాయి. ఈ డిబెంచర్లు అనుమతి పొందిన ట్రస్టీ సెక్యూరిటీలు. వీటికి ప్రభుత్వ గ్యారంటీ వున్నది. ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర, భూమి తనఖా బ్యాంకు 1962-63 లో 218 లక్షల మేరకు డిబెంచర్లు జారీ చేసింది. ఇప్పుడు 1160 లక్షలకు పైబడిన విలువ డిబెంచర్లు జారీ అయిఉన్నాయి. డిబెంచర్ల విషయంలో ప్రభుత్వ గ్యారంటీ యిప్పుడు రూ. 1300 లక్షల మేరకు వున్నది. బ్యాంకు 1963-64 సం.లో ఋణాలిచ్చే కార్యక్రమాన్ని కొనసాగించడానికిగాను మరికొన్ని డిబెంచర్లను జారీ చేయడానికి వీలు కల్పించే సమిష్టి రూ. 2500 లక్షల మేరకు ఈ పరిమితిని పెంచే

ప్రతిపాదన వున్నది. బ్యాంకు చాటూ మూలధనానికి ఇదివరకే ఇచ్చిన 50 లక్షల రూపాయలకు అదనంగా మరో 15 లక్షల రూపాయలు యివ్వాలనే ప్రతిపాదన పరిశీలనలో వున్నది. ఆంధ్ర, హైదరాబాదు సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకులు గత సంవత్సరము విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది.

మూసీ ప్రాజెక్టు విషయంలో పూర్తి ఆర్థిక సహాయ పథకం :— నాగార్జున సాగరు, మూసీ, తదితర నీటి పారుదల ప్రాజెక్టులక్రింద ఆయకట్టు అభివృద్ధి వల్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నది. మూసీ మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుక్రింద వ్యవసాయదార్లకు అవసరమయ్యే స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలన్నిటిని ఆ ప్రాంతంలో ఉండే గ్రామ సహకార సంఘాలద్వారాను, భూమి తనఖా సంఘాలద్వారాను ఇవ్వడానికి ఉద్దేశించిన పూర్తి ఆర్థిక సహాయ పథకం 1961 జూలై లగాయతు అమలులో వుంది. 80 వేల ఎకరాల మాగాణి పారుదలకి తీసుకురావడానికి 8 సంవత్సరాలపాటు 75 లక్షల రూపాయలమేరకు దీర్ఘకాలిక ఋణ సౌకర్యాన్ని కలుగజేయడానికి స్వల్పకాలిక ఋణంక్రింద వరుసగా మొదటి మూడు సంవత్సరాలలోను రూ. 8 లక్షలు, 16 లక్షలు, 24 లక్షలు యివ్వడానికి ఈ పథకం వుద్దేశిస్తున్నది. దీర్ఘకాలిక ఋణ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్నిచ్చే టందుకు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రభుత్వ హామీ పై 25 లక్షల రూపాయల మేరకు నగదు పరపతి సౌకర్యాన్ని కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు మంజూరు చేసింది. 1968జనవరివరకు 21.17లక్షలమేరకు దీర్ఘకాలికరుణాల్ని ఇవ్వశంజరిగింది. నగదు పరపతి మొత్తనుంచి వినియోగించిన పైకాన్ని భర్తీచేయడానికి 18 లక్షల మేరకు ప్రత్యేకాభివృద్ధి డిబెంచర్లను కేంద్ర భూమి తనఖా బ్యాంకు జారీ చేసింది. ఇక నాగార్జునసాగరు ప్రాజెక్టు విషయంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారి ఒకరు ఆ ప్రాంతంలోని వ్యవసాయదార్లకు కావలసిన పరపతి సౌకర్యాలను నిర్ణయించటం కోసం ఆ ప్రదేశాన్ని సందర్శించారు. వారి నివేదిక ఇటీవలే అందింది. అది ప్రాజెక్టు శాఖవారిచే పరిశీలించబడుతున్నది. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచేటందుకు ఒక పథకాన్ని రూపొందించి అమలుపరచాలని ఉద్దేశించబడింది.

ఋణాలిచ్చే విషయంలో చంట పండే భూమిని అభివృద్ధి పరచేటందుకు చిన్న తరహా, మధ్యతరహా వ్యవసాయదారులకు ప్రాముఖ్యం యివ్వడం యీ పథకం ప్రత్యేకత. ఇప్పటికి ఇచ్చిన ఋణాల్లో సుమారు 80 నుంచి 85 శాతం వరకు 5,000 రూపాయలకంటే తక్కువ మొత్తాలే.

గత కొద్ది సంవత్సరాలుగా కొత్తగా అనేక బ్యాంకులను ప్రారంభించడం వల్ల పని అధికమైంది. ఈ పనికి తగ్గట్టుగా ఆంధ్ర ప్రాంతంలో ఒకటి, తెలంగాణా

ప్రాంతంలో ఒకటి మొత్తం రెండు అదనపు డెప్యూటీ రిజిస్ట్రార్ల సర్కిళ్ళు ఏర్పరచడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

మార్కెటింగు, ప్రాసెసింగు

సాధారణ ప్రగతి :—

సహకార సంఘాల సభ్యుల వ్యవసాయోత్పత్తిని విక్రయించేటందుకు తగినన్ని ఏర్పాట్లు చేస్తేనే తప్ప సహకార పరపతి విస్తరణ కార్యక్రమం విజయవంతం కాదు. ప్రస్తుతం రాష్ట్రంలో 228 ప్రాథమిక మార్కెటింగు సంఘాలు, 15 జిల్లా మార్కెటింగు సంఘాలు, 1 ఎపెక్సు మార్కెటింగు సంఘం వున్నాయి. ముఖ్యమైన మండీ కేంద్రాలన్ని ప్రాథమిక సంఘాలక్రిందకు వస్తాయి. సంఘాలన్నిటికి వాటా మూలధనం ఇతోధికంగా యివ్వడమే కాకుండా 650 ప్రధాన గిడ్డంగులను, ఆగ్జిలరీ గిడ్డంగులను నిర్మించడానికి ప్రత్తి తొక్కులు, వేరుసెనగ డెకార్టికేటర్లు, బియ్యం మిల్లులు వంటి 78 ప్రాసెసింగు యూనిట్లను స్థాపించడానికి ప్రభుత్వంచారు యింతవరకు ఆర్థిక సహాయం చేశారు. అదనపు గిడ్డంగులను, ప్రాసెసింగు యంత్రాలను కొనకొల్పేటందుకు మూడో ప్రణాళికలో కేటా యింపు జరిగింది. మంచి ధర వచ్చేవరకూ వుంచిన సభ్యుల వ్యవసాయోత్పత్తిమీద ఋణాలివ్వడం, వారి వుత్పత్తిని విక్రయించడం, తదితర వుత్పత్తి అవసరాలను, ఎరువులను పంపిణీ చేయడం యీ సంఘాల ముఖ్య కార్యకలాపాలు. ఎన్నో గిడ్డంగులు నిర్మాణంలో ఉన్నాయి. ప్రాసెసింగు యంత్రాలు కొలకొల్పబడుతున్నాయి. సరియైన స్థలాలు, భవన నిర్మాణానికి కావలసిన వస్తువులు మొదలైనవి దొరకకపోవడంవంటి అనేక చిక్కులవల్ల వాటిని పూర్తిచేయడంలో జాప్యం జరుగుతుంది. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం, యీ యూనిట్లను పూర్తి చేయడానికి కార్యక్రమం రూపొందించబడింది. ఇవి పూర్తి అయినప్పుడు పరపతి సౌకర్యాలకు, క్రయ విక్రయాలకు సంపూర్ణ సమన్వయం సాధించడం, మార్కెటింగు కార్యకలాపాల్ని అభివృద్ధి పరచడం సాధ్యం అవుతుంది. దానివల్ల గ్రామీణ ఉత్పత్తిదారుకు ఎంతగానో లాభం చేకూరుతుంది.

మార్కెటింగు కార్యకలాపాలు

మార్కెటింగు సహకార సంఘాల ద్వారా సభ్యుల వ్యవసాయోత్పత్తులను విక్రయించే విషయంలో మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరానికి 28 కోట్ల రూపాయల లక్ష్యాన్ని సాధించడానికి తలపెట్టబడింది. రూ. 2.58 కోట్ల రూపాయల విలువ చేసే వ్యవసాయోత్పత్తి 1961–62 సంవత్సరములో ప్రాసెసు చేసి విక్రయించడం

జరిగింది. ఈ సంవత్సరానికి రూ. 9.21 కోట్లు అత్యవసరంగా పెట్టుకోవాలని వుద్దేశించడమైంది ఈ విషయంలో అవసరమైన ఆదేశాలు యివ్వబడ్డాయి. కొన్ని పరిమితులతో లోబడి వ్యవసాయోత్పత్తిని నేరుగా కొనుక్కోవడానికి యిప్పుడు మార్కెటింగు సహకార సంఘాలు అనుమతించబడుతున్నాయి. ప్రారంభంలో పశ్చిమ గోదావరి జిల్లాలోని 4 సంఘాలు నేరుగా కొనుగోలు చేసేటందుకు పెట్టిన చాటా మూల ధనానికి మూడు రెట్లు ధాన్యాన్ని మార్కెటింగు చేసేటందుకు ఎంపిక చేయబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని క్రమక్రమంగా రాష్ట్రంలో మరి కొన్ని సంఘాలకు విస్తరింపజేయాలని తలపెట్టబడింది.

ఎరువుల పంపిణీ

ఎరువుల పంపిణీకి సంబంధించిన పథకం విషయంలో సహకార సంఘాల పాత్ర గమనార్హమైంది. అన్ని రకాల నత్రజని ఎరువులను పంపిణీ చేసే బాధ్యత గుత్తాధికారంతో సహకార సంఘాలకు అప్పగించటం జరిగింది. అన్ని కేంద్ర గ్రామాలలోను మార్కెటింగు గ్రామీణ సహకార సంఘాలు ప్రారంభించిన చిల్లర డిపోల ద్వారా ఈ పంపిణీ జరుగుతుంది. ఈ సంవత్సరం సుమారు రూ. 10 కోట్ల విలువచేసే 2.74 లక్షల టన్నుల ఎరువులను సహకార సంఘాలు పంపిణీ చేయాల్సి వుంటుంది. ఇంతకుముందే చెప్పినట్లుగా ఎపెక్స్ కో-ఆపరేటివ్ బ్యాంకులు ఎరువుల పంపిణీ పథకాన్ని నిర్వహించేటందుకు రూ. 8.80 కోట్ల మేరకు నగదు పరపతి సౌకర్యాన్ని ప్రభుత్వ గ్యారంటీపై స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మండి పొందుతున్నాయి. ఈ సౌకర్యం వున్నప్పటికీ నిధులు చాలకపోవడంవల్ల సరుకును విడుదల చేయడంలో సహకారసంఘాలు ఎన్నో చిక్కుల్ని ఎదుర్కొంటున్నాయి. కన్సైన్మెంటు క్రెడిటు పద్ధతిమీద జిల్లా మార్కెటింగు సంఘాలకు టోకు ఖాతాకా సహకార మార్కెటింగు సంఘాలకు ఎరువుల్ని సరఫరా చేయడానికి ప్రభుత్వంవారు ఇటీవల వుత్తరువులు జారీ చేశారు. వాగన్ల కొరతవల్ల రవాణా జరిగే కేంద్రాల్లో సరుకు పేరుకు పోకుండా చూసేటందుకు సరుకు త్వరితంగా రవాణా అయ్యేట్లు చూసేటందుకుకూడా ప్రభుత్వంవారు పుత్తరువు చేశారు. ఆ పుత్తరువు ప్రకారం రవాణా కేంద్రానికి 100 మైళ్ళ దూరంలో వుండే సంఘాలు రోడ్డుద్వారా వాటి నిల్వల్లో 50 శాతం రవాణా చేయవచ్చు. దీనికయ్యే ఖర్చును భారత ప్రభుత్వము, సంఘాలకు అనుమతించే లాభంలోనుంచి ఇందుకోసం యేర్పరచే నిధినుంచి తరించడం జరుగుతుంది. ఈ పదుపాయాలవల్ల పరిస్థితి మెరుగవుతుందని ఆశించబడుతున్నది.

సహకార పంచదార ఫ్యాక్టరీలు

సహకార ప్రాతిపదికపై క్రొత్త ఫ్యాక్టరీల స్థాపన :— సహకార రంగంలో సాధించిన విజయాలలో సహకార పంచదార ఫ్యాక్టరీల స్థాపన ముఖ్యమైనది.

చెరకు చెంపకంచార్లే తమ ప్రయోజనాలకోసం ఈ ఫ్యాక్టరీలను ఏర్పాటుచేసుకొని నిర్వహిస్తారు. గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వీటికొప్పాకలోని సహకార పంచదార ఫ్యాక్టరీగాక రెండవ ప్రణాళికలో ఆముదాలవలస, కోడవరం, చిత్తూరు, పాలకొల్లు, నిజామాబాదులలో స్థాపించేటందుకుగాను అయిదు సహకార పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు యివ్వడం, సహాయం చేయడం జరిగింది. ఎన్నో చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ నిజామాబాదులోని ఫ్యాక్టరీ తప్ప మిగత ఫ్యాక్టరీలన్నిటిని కొలకొల్పడం పూర్తి అయింది. ఇటీవలే యివి ఉత్పత్తిని కూడ ప్రారంభించాయి. వీటికి తోడు మరో రెండు చిన్నతరహా పంచదార ఫ్యాక్టరీ యూనిట్లు సహకార రంగంలో పని చేస్తున్నాయి. (వీటి క్రషింగు శక్తి 400 నుండి 500 టన్నుల వరకు ఉంది.) వీటిలో ఒకటి కుమ్మపాలలోను, రెండవది తునిలోను ఉన్నాయి. ప్రణాళికకు సంబంధం లేకుండా ఇవి కొలకొల్పబడినాయి. ప్రభుత్వంవారి ఆర్థిక సహాయంకూడ వీటికి లభించలేదు.

ప్రభుత్వ సహాయం :— ప్రణాళికక్రింద కొలకొల్పిన ఈ ఫ్యాక్టరీలలో (నిజామాబాదులోని ఫ్యాక్టరీ మినహా) మిగతావాటికి ఒక్కొక్కదానికి వాటా మూలధనం క్రింద ప్రభుత్వం రూ. 25 లక్షలవరకు ఇచ్చింది. నిజామాబాదు సహకార పంచదార ఫ్యాక్టరీకి రూ. 20 లక్షల మొత్తం ఇవ్వబడింది. ఈ సంవత్సరం మరో 5 లక్షలు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. ప్రభుత్వ గ్యారంటీపై ఈ సంస్థలు ప్రతి ఒక్కటీ ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషననుండే రూ. 90 లక్షల వరకున్నూ జీవిత భీమా సంస్థనుండి రూ. 20 లక్షలూ ఋణంగా తీసికొన్నాయి. చిత్తూరు ఫ్యాక్టరీ మాత్రం రూ. 75 లక్షలు చాలని భావించినందున అంత ఋణాన్ని మాత్రమే తీసుకొంది.

సహకార వ్యవసాయం

